

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 07-02-2025
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 సంచిక : 38
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
16 పేజీలు వెల : 6.50



పరీక్షా పే చర్చకు గ్లామర్

మోడీతో పాటు దీపికా పడుకొనే, మేరికోమ్

వివరాలు 3లో



వివరాలు 7లో


ప్రయివేటీకరణకు ఆజ్యం

విద్యపై రాష్ట్రాల నియంత్రణకు అడ్డుకట్ట

యూనివర్సిటీలపై 'షట్‌డౌన్' కత్తి

హెచ్‌ఈసీఐ బిల్లుపై పార్లమెంటరీ ప్యానెల్

ట్రంప్ మళ్లీ యూటర్న్



పాలస్తీనియన్ల తరలింపుపై

వెనక్కి తగ్గిన అమెరికా

పునర్నిర్మాణ పనులు జరిగే

వరకేనంటూ వివరణ

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు మరోసారి యూటర్న్ తీసుకున్నారు. టారిఫ్‌ల పెంపుదల విషయంలో కెనడా,మెక్సికో దేశాలకు హెచ్చరికలు చేసిన ట్రంప్ వెనకడుగువేశారు. తాజాగా గాజాను స్వాధీనం చేసుకుంటానని ప్రకటించాక..మధ్యప్రాచ్యదేశాలనుంచి వ్యతిరేకత రావటంతో అబ్బే అది తాత్కాలికమేనంటూ వైట్‌హౌస్ ప్రకటన చేయకతప్పలేదు.

ట్రంప్ వివాదస్పద వైఖరి..

గాజా నుంచి పాలస్తీనియన్లను శాశ్వతంగా ఖాళీ చేయిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన విదేశాల్లోనే కాక స్వదేశంలోనూ తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. చివరికి రిపబ్లికన్ పార్టీ శాసనకర్తలు సైతం ట్రంప్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలస్తీనాను కబళించి, దానిని అమెరికాలో కలిపేసుకోవాలని ట్రంప్ కోరుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఆలోచనతో రిపబ్లికన్లు పూర్తిగా విభేదిస్తున్నారు. ఇంటా బయటా విమర్శలు వెల్లువెత్తుతుండడంతో నాలిక కరుచుకున్న ట్రంప్ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రిబియో, శ్వేతసౌధం పత్రికా కార్యదర్శి ...15లో



మోడీ మౌనమేల?

భారతీయుల తరలింపులో అమెరికా చర్యలు అమానవీయం

- కేంద్రం తీరుపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన..దద్దరిల్లిన పార్లమెంట్
- చేతులకు బేడీలు వేసుకొని వినూత్న నిరసన
- స్తంభించిన లోక్‌సభ...రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారతీయుల తరలింపులో అమెరికా అమానవీయతపై ప్రధాని మోడీ మౌనమేలనంటూ ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. మౌనం వీడి స్పందించాలని, భారతీయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశాయి. భారతీయుల తరలింపులో అమెరికా అమానవీయంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ ఆందోళనకు దిగాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు మకర ద్వారం ఎదురుగా ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు చేతులకు బేడీలు వేసుకొని వినూత్న నిరసన తెలిపారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, ఎన్సీపీ, సీపీఐ(ఎం), సీపీఐ, ఆప్, ఆర్జేడీ, జెఎంఎం, నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్ఎస్పీ, ఐయూఎంఎల్, వీసీకే, ఎండీఎంకే తదితర పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారు. అమెరికా భారతీయులను స్వదేశానికి పంపిన తీరులో కేంద్ర వైఫల్యానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాది పార్టీ ఎంపీలు అఖిలేశ్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, కె.రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాతుడూ విశ్వ గురువుగా చెప్పుకునే ప్రధాని మోడీ ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. 'అమెరికా అధ్యక్షులు ట్రంప్, ప్రధాని మోడీ మంచి స్నేహితులంటారు. మరి ఇలాంటి సందర్భంలో ఎందుకు ట్రంప్‌తో మాట్లాడలేదు. మనవాళ్లను తీసుకురావడానికి ఒక విమానాన్ని కూడా పంపలేమా?. మనుషులతో ఇలాగే ప్రవర్తిస్తారా? ' అని ప్రశ్నించారు. దీనిపై విదేశాంగ శాఖ మంత్రి, ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశాన్ని విశ్వగురువుగా మార్చాలనే కలను చూపిస్తోన్న వారు ఇప్పుడెందుకు ...15లో

మనోళ్లపై అమానుషం

పిరికిపందలా కేంద్రం

మోడీ సర్కార్ వైఖరి

గర్హనీయం

ఆమోదయోగ్యం కాదు :

అమెరికా చర్యపై

సీపీఐ (ఎం) 15లో..

అది స్వర్గధామం కాదు..నరకం!

ఇండ్లు, పొలాలు అమ్మి...

అప్పు చేసి అమెరాకాకు పయనం

నిండా ముంచిన ఏజెంట్లు

దొడ్డిదారిన అగ్రరాజ్యంలో ప్రవేశం

తిప్పి పంపుతున్న అధికారులు

అప్పుల పాలై వీధిన పడిన కుటుంబాలు

వివరాలు 3లో

స్థానికమే టార్గెట్

మెజార్టీ పంచాయతీలను ఏకగ్రీవం చేయండి



ఎమ్మెల్యేలే బాధ్యత తీసుకోవాలి

ఎస్సీ వర్గీకరణపై ఉమ్మడి నల్లగొండలో భారీ బహిరంగ సభ

కులగణనపై ఉత్తర తెలంగాణలో మరో సభ

బేధాభిప్రాయాలను పక్కనపెడదాం

కొత్త, పాత నేతలు సమన్వయంతో వ్యవహరించాలి

సమస్యలుంటే చెప్పండి : కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్రంలోని మెజార్టీ పంచాయతీలను ఏకగ్రీవం చేయాలని ఆయన సూచించారు. ఆ బాధ్యతను ఎమ్మెల్యేలే తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. వాటికి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. సీసీ రోడ్లు, గుళ్లు, ఇతర నిర్మాణ అనుమతులు, నిధుల మంజూరు సంబంధిత విషయాల్లో మంత్రులను సంప్రదించాలని సూచించారు. నియోజక వర్గాల్లో బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలే తీసుకోవాలన్నారు. 90శాతానికి పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని నాయకులను కోరారు. విభేదాలను పక్కన పెట్టి లక్ష్య సాధన వైపు సాగాలని సూచించారు. కొత్త, పాత నేతలు సమన్వయంతో ముందుకు పోవాలని సూచించారు. గురువారం హైదరాబాద్ ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌కనుగుణంగా బీసీ కులగణన చేపట్టామనీ, దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ...6లో



వర్సిటీల్లో యూజీసీ జోక్యం తగదు

రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా కమిషన్ మద్దతు

విశ్వవిద్యాలయాల్లో స్వేచ్ఛ ఉండాలి

గ్రాంట్స్ ఇవ్వడానికే పరిమితం కావాలి : మేధావుల సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తినీ, రాష్ట్ర విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తినీ, తెలంగాణ రాష్ట్ర విద్య, సాంస్కృతిక హక్కులను పరిరక్షించేందుకు వీలుగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మార్గదర్శకాలు-2025ను వ్యతిరేకించాలని విద్యావేత్తలు, మేధావుల సదస్సు పిలుపునిచ్చింది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న వైఖరికి మద్దతునిస్తూ తీర్మానం చేసింది. " యూజీసీ నిబంధనలు-రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో జోక్యం" అనే అంశంపై తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మెన్ ఆకునూరి మురళీ అధ్యక్షతన గురువారం హైదరాబాద్‌లో ప్రముఖ విద్యావేత్తలతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యూజీసీ తన అధికారాల పరిధిని దాటి సిఫారసులు చేస్తున్నదని ఆక్షేపించారు. హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య తర్వాత దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయాల్లో పరిస్థితులపై పెద్ద ఎత్తున చర్చ జరిగిందని, ఆ తర్వాత ఢిల్లీ జెఎన్‌యూ విశ్వవిద్యాలయ విద్యార్థి కన్నయ్య కుమార్‌పై కేసు నమోదవ్వడం, జెఎన్‌యూ దేశద్రోహులను ఉత్పత్తి చేస్తున్నట్టుగా వారిపై ఆరోపణలు వచ్చాయని అన్నారు. దీనిపై దేశ ...6లో

సంచారజాతి కుటుంబంపై దాడి



వీడీసీ పేరుతో ట్రాక్టర్‌తో ఇల్లు నేలమట్టం

మహిళలు, చిన్న పిల్లలకు గాయాలు

నిజామాబాద్ జిల్లా నల్లవెల్లిలో ఘటన

సంచార ఓడ్ కుల జిల్లా కమిటీ పరామర్శ

వివరాలు 7లో

డ్రైవర్ నిర్లక్ష్యం..చిన్నారి మృతి

తలపై నుంచి వెళ్లిన స్కూల్ వ్యాన్


(ఫైల్)

నవతెలంగాణ-హయత్‌నగర్

ఆ చిన్నారి ప్రతి రోజూ వ్యాన్‌లో పాఠశాలకు వెళ్లి వస్తోంది. గురువారం కూడా వ్యాన్‌లో స్కూల్‌కు వెళ్లిన బాలిక తిరిగి సాయంత్రం వ్యాన్ దిగి ఇంట్లోకి వెళ్లే క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యానికి అదే వ్యాన్ కింద పడి నలిగిపోయింది. ఈ విషాద ఘటన రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ...15లో

పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ స్కీంకు

జాతీయ హోదా ఇవ్వలేం

ప్రస్తుత పరిస్థితిలో అసాధ్యం



న్యాయపర చిక్కులు

ఉన్నాయని దాటవేసిన కేంద్రం

లోక్‌సభలో ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నకు

కేంద్ర మంత్రి సమాధానం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో ఒక ఇరిగేషన్ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలనే ఏపీ విభజన చట్టం - 2014లోని హామీకి కేంద్ర ప్రభుత్వం మరోసారి తూట్లు పొడిచింది. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు జాతీయ హోదా విజ్ఞప్తిని పక్కన పెట్టింది. న్యాయపర చిక్కులు, సాంకేతిక అంశాలను చూపుతూ గురువారం లోక్‌సభ వేదికగా తెలంగాణకు జాతీయ హోదా ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఏపీ, తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించే అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ బలరాం నాయక్ లోక్‌సభలో లేవనెత్తారు. తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ స్కీంకు జాతీయ హోదా ఇచ్చే ఆలోచన ఉందా? లేకపోతే కారణాలు తెలపాలని ప్రశ్నించారు. ఇందుకు కేంద్ర జలశాఖ సహాయ మంత్రి అజయ్ భూషన్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో ఏ ఒక్క ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా లేదని స్పష్టం చేశారు. అయితే తెలంగాణ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి స్కీంకు నేషనల్ ప్రాజెక్ట్ స్టేటస్ ఇవ్వాలని కోరిందని చెప్పారు. అయితే జాతీయ హోదా ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్(సీడబ్ల్యూసీ), ఇతర కమిటీలు ఆమోదం తెలపాల్సి ఉంటుందని చెప్పింది.

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను సెప్టెంబర్ 2022లో సాంకేతిక, ఆర్థిక అంచనాల కోసం తెలంగాణ ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి పంపిందని కేంద్ర మంత్రి తన సమాధానంలో చెప్పారు. అయితే... జాతీయ హోదా ఇవ్వాలంటే ముందుగా సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సంబంధిత ప్రాజెక్టు సాంకేతిక, ఆర్థికపరమైన అంశాలను అంచనా వేయాల్సి ఉంటుందన్నారు. ఆ తరువాత జల మంత్రిత్వ శాఖకు చెందిన నీటిపారుదల, వరదల నిర్వహణ, బహులార్థక సాధక ప్రాజెక్టుల సలహా కమిటీ ఆమోదించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కృష్ణా నది జలాల వినియోగంపై ఆధారపడి నిర్మించనున్న ప్రాజెక్ట్ అని తెలిపారు. అలాగే కృష్ణా నది జలాల వివాద ట్రిబ్యునల్ -2 టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ఉన్న అంతర్రాష్ట్ర అంశాలతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ముడిపడి ఉందన్నారు. దీంతో కృష్ణానది వివాదాల క్రిమినల్ అంశం ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉందని వెల్లడించింది. అందువల్ల ప్రస్తుతానికి సాంకేతిక ఆర్థిక అంచనా సాధ్యం కాదని, ఈ ప్రక్రియ చేయకుండా జాతీయ హోదా సాధ్యం కాదని తేల్చి చెప్పింది. కాగా... విభజన చట్టం ప్రకారం ఇప్పటికే ఏపీలోని పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ప్రకటించింది. ఆ ప్రాజెక్ట్ ప్రస్తుతం నిర్మాణంలో ఉండగా... ఈ ప్రాజెక్టుకు 2023-24లో రూ. 5, 512.50 కోట్లు, తాజా బడ్జెట్ (2025-26)లో రూ.5, 936 కోట్లు కేంద్ర కేటాయించింది.

భారత్‌లో సాధారణంగా ప్రతి పదేండ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరగాలి. చివరగా జనగణన 2011లో జరిగింది. ఆ జనాభా లెక్కలనే ప్రభుత్వం ఇప్పటికీ వినియోగిస్తున్నది. దీనిని బట్టి 2021లో జనగణన జరగాల్సి ఉన్నది. అయితే, కరోనా పరిస్థితుల నేపథ్యంలో కేంద్రంలోని మోడీ సర్కారు జనాభా లెక్కలను అటకెక్కించింది. ఇప్పటికీ 2011 జనాభా లెక్కలతోనే ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సరిపుచ్చుతున్నది. అయితే, దీనిపై సామాజిక కార్యకర్తలు, నిపుణులు విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దకాల జనగణన జరగకపోవటంతో దేశంలోని ఎందరో పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ లెక్కల్లోకి రాలేకపోతున్నారనీ, దీంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారని అంటున్నారు.

జనగణనలో జాప్యం

శ్రద్ధ చూపని మోడీ సర్కారు



2021లో జరగాల్సి ఉన్నా..వాయిదాలతో ఆలస్యం చేస్తున్న కేంద్రం

ఇప్పటికీ 2011 లెక్కలపై ఆధారపడుతున్న వైనం

పలు ప్రభుత్వ పథకాలు, ప్రణాళికలు, కార్యక్రమాలపై ఎఫెక్ట్

2020 నుంచి జనన, మరణాలపై పెండింగ్‌లో కీలక నివేదికలు

ఇబ్బందులను ఎదుర్కొంటున్న దేశ ప్రజలు

నిపుణులు, విశ్లేషకులు, సామాజిక కార్యకర్తల ఆందోళన





న్యూఢిల్లీ : భారత్‌లో జనాభా లెక్కల ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంతో దాని ప్రభావం పలు అంశాలపై పడుతున్నది. జనన, మరణాలపై పలు కీలక నివేదికలు 2020 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. రెండు కీలక నివేదికలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గత ఐదు సంవత్సరాలుగా విడుదల చేయలేదు. ముఖ్యంగా, 'పౌర నమోదు వ్యవస్థ ఆధారంగా భారతదేశ కీలక గణాంకాలు', 'మరణ కారణ వైద్య ధృవీకరణ నివేదిక' లు చివరిగా 2020 సంవత్సరానికి విడుదలయ్యాయి. దేశంలో పౌర నమోదు వ్యవస్థ నివేదిక కీలక గణాంకాలు చాలా కీలకం. ఇది ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, కుటుంబ నియంత్రణ, తల్లి, శిశువు ఆరోగ్యం, విద్యకు సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రణాళిక చేయటంలో ముఖ్యపాత్రను వహిస్తుందని నిపుణులు చెప్తున్నారు. అయితే, ఆ రెండు కీలక నివేదికలు లేని కారణంగా దాని ప్రభావం దేశ ప్రజల మీద పడుతుందని అంటున్నారు.

విడుదల కాని ఎన్సీఆర్బీ నివేదిక

జనగణనలేమి దేశంలోని పలు కీలక విభాగాల పైనా పడింది. 2023 సంవత్సరానికి గానూ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్సీఆర్బీ).. భారత్‌లో వార్షిక నేర నివేదికను ఇంకా విడుదల చేయకపోవటం గమనార్హం. 2023లో కేంద్రం జననాలు, మరణాల నమోదు(సవరణ చట్టం)ను అమలు చేసింది. దీని ప్రకారం.. ఆ ఏడాది అక్టోబర్ 1 నుంచి దేశంలో జరిగే అన్ని జననాలు, మరణాలను ఒక సెంట్రల్ పోర్టల్ ద్వారా డిజిటల్‌గా నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే, జనగణన జరగని కారణంగా కేంద్రం వాస్తవ గణాంకాలను పొందలేదని విశ్లేషకులు అంటున్నారు. హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక, ఢిల్లీ, చండీగఢ్, మిజోరం, గోవా, ...15లో

యూజీసీ కొత్త రూల్స్

రూపొందించండి

రాష్ట్రాల హక్కులు హరించొద్దు

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు

కేటీఆర్ విజ్ఞప్తి 3లో..

మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్

బ్రిడ్జికి సహకరించండి :

కేంద్రమంత్రి గడ్కరీకి వినతి



మార్చి 2న యూపీఎస్‌పై హైదరాబాద్‌లో యుద్ధభేరి

టీఎస్‌సీపీఎస్ఈయూ అధ్యక్షులు స్థితప్రజ్ఞ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల రెండున ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్)ను వ్యతిరేకిస్తూ యుద్ధభేరి కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని టీఎస్‌సీపీఎస్ఈయూ అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు. అందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. సీపీఎస్, యూపీఎస్ వద్దనీ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. యూపీఎస్‌తో ఉద్యోగులకు సామాజిక భద్రత ఉండబోదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల్లో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం సీపీఎస్ యూనియన్ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి, ఖమ్మం-వరంగల్-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం సీపీఎస్ యూనియన్ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామికి తెలంగాణ ఉపాధి, శిక్షణ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లో సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్‌ను ఆ సంఘం అధ్యక్షులు ఎస్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి మహేందర్ కలిసి మద్దతు లేఖను అందజేశారు.

కేంద్రానికి బుద్ధిని ప్రసాదించు

డాక్టర్ పి.వి. రవి శేఖర రెడ్డి

నిధుల కేటాయింపుల్లో రాష్ట్రానికి అన్యాయంపై నిరసన

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, వినతి



నవతెలంగాణ-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికారిక యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి. వి. రవి శేఖర్ రెడ్డి బాబాసాహెబ్ అంబేద్కర్‌ను వేడుకున్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయంపై గురువారం నిరసన చేపట్టారు. కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాల వేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్రమంత్రులు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

పరీక్షా పే చర్చకు గ్లామర్

న్యూఢిల్లీ: విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని పోగొట్టేందుకు కేంద్రం ప్రధాని ద్వారా ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికోసం కోట్లాది రూపాయలను ఖర్చుపెడుతోంది. అయితే ఇప్పటి వరకు మోడీ వన్‌మ్యాన్ షో నిర్వహించేవారు. అయితే ప్రధానిని చూసి విద్యార్థులకు బోరుకొడుతుందా.?లేక మోడీ చరిష్మా తగ్గుతుందా..?ఏది ఏమైనా ఈసారి గ్లామర్ జోడించి మరీ పరీక్షా పే చర్చకు మోడీ సర్కార్ సిద్ధమవుతున్నది. ఫిబ్రవరి 10న ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో ఏర్పాటు చేయగా, ఎప్పటి మాదిరిగా కాకుండా ఈసారి 'పరీక్షా పే చర్చ 2025 ను కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహించనున్నట్టు లీకులిచ్చింది. ఈ ఏడాది ప్రధాని మోడీతో పాటు బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గొననున్నట్టు అధికారులు వెల్లడించారు. జగ్గీ వాసుదేవ్, నటీనటులు దీపికా పడుకొనే, విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌదరీ వంటి ప్రముఖుల పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను ప్రదర్శించనున్నారు. వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపనున్నట్టు ప్రకటించారు. బాలీవుడ్ నటి దీపికా పడుకొనే ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. జేఎన్‌యూలో జరిగిన దేశద్రోహంపై చర్చకు హాజరైన దీపిక పడుకొనేకు వ్యతిరేకంగా బీజేపీ శ్రేణులు పెద్ద క్యాంపెన్ నిర్వహించాయి. ఆమెను మానసికంగా క్షోభపెట్టిన బీజేపీ పాలకులు..ఇపుడు పరీక్షాపే చర్చకు పిలవటం విశేషం. ఇక పరీక్షా పే చర్చ కోసం గతేడాది డిసెంబర్ 14న రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా... జనవరి 24 ఉదయం 10గంటల వరకు వరకు దేశవ్యాప్తంగా 9.72 లక్షల మంది విద్యార్థులు, 1.01 లక్షల మంది టీచర్లు, 24,289 మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయినట్టు అధికారులు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనేందుకు 2500 మందిని ఎంపిక చేస్తారు. వారికి కేంద్ర విద్యాశాఖ నుంచి పీపీసీ కిట్‌లు అందిస్తారు. పరీక్షా పే చర్చలో పాల్గొనేవారిని ఎంపిక చేసేందుకు **https:// innovateindia1.mygov.in/**లో ఆన్‌లైన్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్న(ఎంసీక్యూ) లతో ఓ పోటీ నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులు ప్రధానితో నేరుగా జరిగే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోడీ సమాధానమిస్తారు. విద్యార్థులకు తగిన సూచనలు చేస్తారు.

యూజీసీ కొత్త రూల్స్ రూపొందించండి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో


రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, హక్కులను హరించకుండా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నూతన నిబంధనలను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి గురువారం నాడిక్కడ పార్లమెంట్‌లో కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, నితీన్ గడ్కరీలతో కేటీఆర్ సమావేశం అయ్యారు. తొలుత యూజీసీ నూతన నిబంధనలకు సంబంధించిన అంశంపై ధర్మేంద్ర ప్రధాన్‌తో కేటీఆర్ బృందం భేటీ అయింది. తరువాత నేషనల్ హైవే 365 - విస్తరణపై నితీన్ గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం కేటీఆర్ విజయ్ చౌక్‌లో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూజీసీ నిబంధనలో చేయదలచిన మార్పులపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ తరఫున ఆలోచనలను ఆరు పేజీల లేఖ రూపంలో తెలిపామన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర పరిధిలోని వర్సిటీల వైస్ చాన్సలర్స్ నియామకానికి వేసే సెర్చ్ కమిటీలకు బాధ్యతను పూర్తిగా రాష్ట్ర గవర్నర్‌కు అప్పగిస్తూ కేంద్రం తీసుకురానున్న యూజీసీ నిబంధనలు సరికాదన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవడమేనని ఆరోపించారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అలాగే నో సూటబుల్ క్యాండిడేట్ ఫౌండ్ అనే ఒక నిబంధనను తీసుకురావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలు రిజర్వేషన్లను కోల్పోతారని చెప్పారు. అభ్యర్థులు దొరకలేదనే సాకుతో ఆ ఉద్యోగాలు ఇతర కేటగిరీలకు భర్తీ చేసే ప్రమాదముందన్నారు. ఇది భారత రాజ్యాంగం ఆయా సామాజిక వర్గాలకు ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన హక్కును హరించడమే అవుతుందని ఫైర్ అయ్యారు. యూనివర్సిటీ ఉద్యోగాల భర్తీలో కేవలం విద్యార్హతలపైన మాత్రమే కాకుండా పరిశోధనలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర మంత్రికి సూచించినట్టు చెప్పారు. సిరిసిల్ల వరకు నిర్మాణం అవుతున్న నేషనల్ హైవే-365ని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని కేంద్ర మంత్రిని గడ్కరీని కోరినట్టు కేటీఆర్ తెలిపారు. ధవళేశ్వరం బ్రిడ్జ్ మాదిరిగా... మిడ్ మానేరుపై రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి, వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని కలిపేలా విస్తరించాలని విజ్ఞప్తి చేశామన్నారు.

మైనారిటీలకు మళ్లీ మొండిచేయే

సంక్షేమ పద్దులకు బడ్జెట్‌లో భారీ కోతలు

కనుమరుగైన అనేక పథకాలు, కార్యక్రమాలు | కేటాయింపులనూ ఖర్చు చేయని వైనం

న్యూఢిల్లీ : 'సబ్‌కా సాత్...సబ్‌కా వికాస్'... ప్రధాని నరేంద్ర మోడీ నినాదమన్న విషయం తెలిసిందే. మైనారిటీల అవసరాలన్నీ తీరుస్తానని, కేంద్ర బడ్జెట్ల ద్వారా వారిని జాతీయ ప్రధాన స్రవంతిలో చేరుస్తానని ఆయన గతంలో అనేక హామీలు ఇచ్చారు. కానీ ఆ నినాదం, హామీలు ఉత్తుత్తి కబుర్లేనని తేలిపోయింది. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్టే దీనికి ప్రత్యక్ష సాక్షి. హిందూత్వ సిద్ధాంతాన్ని ఒంటపట్టించుకున్న మోడీ ప్రభుత్వానికి దేశంలోని మైనారిటీ యువత విద్య, అభివృద్ధిపై ఆసక్తి లేదని అర్థమైపోయింది. ముఖ్యంగా రెండు కోట్ల మంది ముస్లింల సంక్షేమాన్ని మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోంది. ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులను ఈ ప్రభుత్వం దేశ ఆంతరంగిక శత్రువులుగా చూస్తోంది.



స్కాలర్‌షిప్పుల్లో కోతలు

తాజా బడ్జెట్‌లో తొలి 'కోత' పడింది మైనారిటీలకు అందజేస్తున్న ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల పైనే. మైనారిటీలకు చెందిన చిన్నారులు పాఠశాలల్లో ప్రవేశాలు పొందేందుకు ఈ పథకం ఎంతో కీలకమైనది. 2023-24 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.433 కోట్లు కేటాయించారు. 2024-25లో ఆ మొత్తాన్ని రూ.326.16 కోట్లకు తగ్గించారు. తాజా బడ్జెట్‌లో మరింత కోత పెట్టి రూ.195.70 కోట్లుగా చూపారు. కేటాయించిన నిధులను కూడా పూర్తి స్థాయిలో ఖర్చు చేయలేదు. 2023-24లో రూ.95.83 కోట్లు, 2024-25లో రూ.90 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మైనారిటీల పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్పుల విషయంలోనూ ఇదే ఉదాశీనత కన్పిస్తోంది. తాజా బడ్జెట్‌లో కేటాయింపులను గత సంవత్సరంతో పోలిస్తే 65 శాతం తగ్గించి రూ.413.99 కోట్లకు కుదించారు. వృత్తి విద్య, సాంకేతిక కోర్సులకు (అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్) సంబంధించిన మెరిట్-కమ్-మీన్స్ స్కాలర్‌షిప్పుల విషయంలోనూ ఇంతే. గత సంవత్సరం రూ.33.80 కోట్లు కేటాయించగా ఇప్పుడు రూ.7.34 కోట్లు ఇచ్చారు. విదేశీ విద్య అభ్యసించే వారికి అందించే రుణాలపై వడ్డీ సబ్సిడీని కూడా రూ.15.30 కోట్ల నుండి రూ.8.16 కోట్లకు తగ్గించారు. మదర్సాలపై మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న శతృత్వ వైఖరి ఇటీవలి బడ్జెట్లలో స్పష్టంగా కన్పిస్తోంది.


మాటలకే పరిమితమైన 'సబ్‌కా సాత్... సబ్‌కా వికాస్'

2023-24లో మదర్సాలు, మైనారిటీల విద్యా పథకాలకు నిధుల కేటాయింపును ఏకంగా 93 శాతం తగ్గించి కేవలం రూ.10 కోట్లు విదిల్చారు. 2024-25లో దానిలో మరింత కోత పెట్టి రూ.2 కోట్లకు కుదించారు. ఈ ఏడాది పథకానికి కేటాయించింది కేవలం 0.01 కోట్లు మాత్రమే. మైనారిటీలకు అందించే స్కాలర్‌షిప్పుల్లో కూడా కోతలు పడుతున్నాయి. 2024-25లో మైనారిటీ విద్యకు సంబంధించి ఆరు పథకాలకు ప్రభుత్వం రూ.1,575.72 కోట్లు కేటాయించింది. కానీ విడుదల చేసింది మాత్రం రూ.517.20 కోట్లే. ఖర్చుకు సంబంధించిన గణాంకాలు మరింత ఆందోళన కలిగించవచ్చు. ఉదాహరణకు 2023-24లో రూ.1,689 కోట్ల బడ్జెట్ ప్రకటించారు. విడుదల చేసింది రూ.1,500 కోట్లు. అందులోనూ ఖర్చు చేసింది రూ.428.74 కోట్లు మాత్రమే. పథకాల అమలు కోసం ఈ ఏడాది ప్రభుత్వం రూ.678.03 కోట్లు కేటాయించింది.

ఇందులో ఎంత విడుదల చేస్తారు, ఎంత ఖర్చు చేస్తారు అనేది చూడాల్సి ఉంది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీ మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్పుల రాజ్యాంగబద్ధతను ప్రశ్నించారు. గుజరాత్‌లో అనేక సంవత్సరాల పాటు మైనారిటీలకు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్పులను నిరాకరించారు.

పథకాలకు చెల్లుచీటీ

మైనారిటీల కోసం ఉద్దేశించిన అనేక ముఖ్యమైన పథకాలను మోడీ ప్రభుత్వం శాశ్వతంగా ఆపేసింది. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, నై మంజిల్, ఉస్తాద్, మైనారిటీ మహిళల్లో నాయకత్వ సామర్థ్యాన్ని పెంచే పథకం, హమారీ ధరోహర్ వంటి కార్యక్రమాలు ఇప్పటికే నిలిచిపోయాయి. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహించే ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థులకు మద్దతుగా అందిస్తున్న కీలక కార్యక్రమాలు కూడా ఆగిపో యాయి. మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, నేషనల్ మైనారిటీ డెవలప్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు గత సంవత్సరం బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయింపు జరగలేదు. ఈ ఏడాది కూడా అదే తంతు కొనసాగింది.



వక్ఫ్ పథకాలకు కూడా...

స్కాలర్‌షిప్పుల విషయం ఇలా ఉంటే వక్ఫ్ పథకాలకు కూడా బడ్జెట్‌లో కోతలు పెట్టారు. వీటిలో క్వామీ వక్ఫ్ బోర్డ్ తరఖియతి, షహ్రీ వక్ఫ్ సంపత్తి వికాస్ యోజన ఉన్నాయి. ప్రారంభంలో ఈ రెండు పథకాలకు వేర్వేరుగా నిధులు కేటాయించే వారు. 2020-21లో మోడీ ప్రభుత్వం బడ్జెట్‌ను తగ్గించి, ఈ రెండింటినీ కలిపేసింది. 2023-24లో ఈ పథకాలకు రూ.17 కోట్ల కేటాయించారు. అందులో రూ.8 కోట్లు విడుదల చేశారు. కానీ వాస్తవానికి ఖర్చు చేసింది రూ.0.10 కోట్లే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోరూ. 16 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించి, రూ.3.07 కోట్లు మాత్రమే విడుదల చేశారు. తాజా బడ్జెట్‌లో ఈ రెండు పథకాలకూ కేటాయింపును రూ.13 కోట్లకు కుదించారు.

కేటాయింపు ఘనం...విడుదల స్వల్పం

గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది మైనారిటీల బడ్జెట్ స్వల్పంగా పెరిగిన మాట వాస్తవమే. అయితే మైనారిటీల కోసం అమలు చేస్తున్న అనేక పథకాలకు గణనీయంగా కోత పెట్టారు.

పైగా కేటాయింపులకు, నిధుల విడుదలకు మధ్య బాగా వ్యత్యాసం ఉంటోంది. 2024-25లో మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు రూ.3,183.24 కోట్లు కేటాయించి సమీక్ష అనంతరం రూ.1,868.18 కోట్లు మాత్రమే విడుదల చేశారు. తాజా బడ్జెట్‌లో రూ.3,350 కోట్ల కేటాయింపులు జరిగాయి. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ పథకాలకు కేటాయింపుల్లో పెడుతున్న భారీ కోతలను గమనిస్తే అసలు ఆ శాఖనే పూర్తిగా రద్దు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నదేమో అనిపిస్తుంది.

అది స్వర్గధామం కాదు...నరకం !

ఇళ్లు, పొలాలు అమ్మి... అప్పు చేసి అమెరికాకు పయనం

నిండా ముంచిన ఏజెంట్లు

దొడ్డిదారిన అగ్రరాజ్యంలో ప్రవేశం

తిప్పి పంపుతున్న అధికారులు

అప్పుల పాలై వీధిన పడిన కుటుంబాలు



చండీఘర్ : నిరుద్యోగ యువతకు అమెరికా ఓ స్వర్గధామం. అక్కడికి వెళితే చాలు...కోట్లు కూడబెట్టి జీవితంలో హాయిగా స్థిరపడి పోవచ్చునని కలలు కంటారు. చట్టబద్ధంగా అమెరికా వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటూ సుఖవంతమైన జీవితం గడుపుతున్న వారు కొందరైతే అక్రమ మార్గాల్లో అక్కడికి చేరుకొని నానా ఇబ్బందులు పడుతూ క్షణక్షణం భయంభయంగా గడుపుతున్న వారు ఎందరో. వీరందరూ ట్రావెల్ ఏజెంట్ల తీపి కబుర్లు నమ్మి నిండా మునిగిపోతున్నారు. ఇళ్లు, పొలాలు అమ్ముకునో...వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసో ఆ డబ్బును ఏజెంట్ల చేతిలో పోసి దారుణంగా మోసపోతున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని ఏం ప్రయోజనం? అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ చూపు ఇప్పుడు ఈ అక్రమ వలసదారులపై పడింది. ఇంకేముంది? వారు ఎక్కడున్నా జల్లెడ పట్టి బంధించి స్వదేశానికి పంపుతున్నారు. ఓ వైపు అప్పుల భారం, మరోవైపు అగమ్యగోచరంగా కన్పిస్తున్న భవిష్యత్తు...ఆ కుటుంబాలను వీధిన పడేస్తున్నాయి. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయ వలసదారులను ట్రంప్ ప్రభుత్వం బుధవారం బలవంతంగా సైనిక విమానాల్లో స్వదేశానికి పంపిన విషయం తెలిసిందే. తమ పిల్లల్ని అమెరికా పంపడానికి అప్పులు చేశామని, భూములు, ఇళ్లు అమ్ముకున్నామని తల్లిదండ్రులు వాపోతున్నారు. కలలన్నీ కల్లలవడంతో ఇప్పుడు ఆ అప్పులు ఎలా తీర్చాలంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. పిల్లల్ని దొడ్డిదారిన అమెరికా పంపడానికి వారు రూ.40-60 లక్షలు అప్పు చేసి ఏజెంట్ల చేతిలో పోశారు. అదే ఇప్పుడు కొంప ముంచింది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల్ని గుర్తించి స్వదేశానికి పంపాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమ వలసదారుల్ని జల్లెడ పడుతున్న అమెరికా అధికారులు వారిని గుర్తించిన వెంటనే అమానుషంగా కాళ్లను తాళ్లతో కట్టేసి సైనిక వాహనాల్లో భారత్‌కు పంపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమను ఇక ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఎవరిని కదిలించినా కన్నీటి కథలు, వ్యథలే వినిపిస్తున్నాయి. గురుప్రీత్ సింగ్ అనే యువకుడు ఆరు నెలల క్రితమే అమెరికా వెళ్లాడు. అతనిని వెనక్కి పంపుతున్నారని కుటుంబానికి బుధవారమే తెలిసింది. 'ఇప్పుడు మాకు ఇల్లు లేదు. బంధువులు, స్నేహితుల నుండి రూ.45 లక్షలు అప్పు తీసుకొని అతనికి పంపాము. ఇప్పుడు ప్రభుత్వం ఆదుకుంటేనే బతకగలం. లేకుంటే అంతే' అని కుటుంబ సభ్యుడొకరు తెలిపారు.

అమెరికా వెళ్లిన ఆకాశ్‌దీప్ సింగ్ అనే యువకుడి ఆచూకీ తెలియడం లేదు. తన కుమారుడిని పంపడానికి రూ.60 లక్షలు ఖర్చు చేశామని అతని తండ్రి తెలిపారు. డబ్బు పోయినా ఫర్వాలేదు...వాడు తిరిగి వస్తే అదే పదివేలు అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. జస్విందర్ సింగ్ అనే యువకుడు రూ.50 లక్షలు అప్పు చేసి జనవరిలో అమెరికా వెళ్లాడు. అక్కడ బాగా సంపాదించి తమ కష్టాలు తీరుస్తాడని తల్లిదండ్రులు ఆశించారు. కానీ ఇలా జరుగుతుందని అనుకోలేదని వాపోయారు. తన భర్త హర్విందర్ సింగ్ 10 నెలల క్రితం అమెరికా వెళ్లాడని అతని భార్య చెప్పారు. 'నా భర్త ఎప్పుడు తిరిగి వస్తాడు? చట్టబద్ధంగానే తన భర్తను పంపానని ఏజెంట్ చెబుతున్నాడు. కానీ దొడ్డిదారిన పంపాడని ఇప్పుడు అర్థమవుతోంది. అమెరికాలో నా భర్త పరిస్థితి భయానకంగా ఉంది' అని ఆమె వివరించారు. భర్తను అమెరికా పంపడం కోసం అప్పు చేశానని, ఇప్పుడు ఇంటి వద్ద ఇద్దరు పిల్లలు, మామ, భర్త సోదరుడు ఉన్నారని, కొద్దిపాటి భూమి, పాడి గేదెలు మినహా తమకు మరేమీ లేవని తెలిపారు. ప్రదీప్ అనే యువకుడిని అమెరికా పంపడానికి అతని తల్లిదండ్రులు అర ఎకరం పొలం అమ్మేశారు. కొంత అప్పు కూడా చేశారు. 'ఇప్పుడు మా కుటుంబమంతా ఆందోళనలో ఉంది. మేము ఏం చేయాలి? ఆరు నెలల క్రితం అమెరికా వెళ్లాడు. ఏజెంట్‌ని అడిగితే అంతా బాగానే ఉందని చెప్పాడు' అని ప్రదీప్ తల్లి తెలిపారు. తిరిగి వచ్చిన వారితో మాట్లాడానని, దుబాయ్‌కి చెందిన ట్రావెల్ ఏజెంట్లు తమను అమెరికా పంపారని వారు చెప్పారని ఎన్ఆర్ఐ వ్యవహారాల పంజాబ్ మంత్రి కులదీప్ సింగ్ ధాలీవాల్ తెలిపారు. ఒప్పందాలన్నీ ఫోన్ ద్వారానే జరిగాయని అన్నారు. 'ఇక్కడి యువతను ముందుగా దుబాయ్ పంపారు. ఆ తర్వాత బ్రిటన్ సహా వేర్వేరు దేశాల మీదుగా అమెరికా పంపారు. వారిలో కొందరి వద్ద కెనడా వీసా కూడా ఉంది' అని చెప్పారు.

ఇక పనామా కాలువలో ప్రయాణానికి చార్జీల్లేవు

- ప్రకటించిన ట్రంప్ సర్కార్
- అలాంటిదేమీ లేదన్న పనామా అథారిటీ
- నేడు మరో విడత చర్చలు

వాషింగ్టన్ : అధ్యక్షుడు ట్రంప్ తీసుకువచ్చిన ఒత్తిడి నేపథ్యంలో పనామా కాలువ గుండా అమెరికా నౌకలు ఇక చార్జీలు లేకుండా ప్రయాణించవచ్చని ప్రభుత్వం బుధవారం తెలిపింది. ఇకపై ఎలాంటి ఛార్జీలు లేకుండా అమెరికా ఓడలు కాలవ గుండా ప్రయాణించవచ్చని, తద్వారా ఏడాదిలో లక్షలాది డాలర్లు ఆదా చేయవచ్చని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఆదివారం తాను జరిపిన చర్చల సందర్భంగా పనామా రాయితీలు ఇవ్వడానికి అంగీకరించిందని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. అయితే ఈ ప్రకటనను పనామా కాలవ అధికార యంత్రాంగం తిరస్కరించింది. ఎలాంటి ఒప్పందం కుదరలేదని స్పష్టం చేసింది. అట్లాంటిక్, పసిఫిక్ మహా సముద్రాలను కలిపే ఈ కీలకమైన కాలువను నిర్వహించే పనామా కెనాల్ అథారిటీ ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. కాలువ గుండా వెళ్ళే ఓడలకు టోల్స్, ఇతర ఫీజులు వసూలు చేసే అధికారం ఈ యంత్రాంగానికి వుంది. ట్రంప్ సర్కార్‌కు ఫీజుల విషయంలో తామెలాంటి సద్దుబాట్లు చేయలేదని స్పష్టం చేసింది. అమెరికా అధికారులతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నామని తెలిపింది. కీలకమైన ఈ జల మార్గాన్ని పరిరక్షించే స్థానంలో వున్న అమెరికా నుండి ఇలా ఫీజులు వసూలు చేయడం సరైన చర్య కాదని పనామా అథారిటీకి స్పష్టం చేసినట్లు రూబియో తెలిపారు. శుక్రవారం కాలవపై కొత్తగా చర్చలు జరపడానికి ఇరు పక్షాలు సిద్ధంగా వున్నాయి. గత నవంబరులో అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుండి బల ప్రయోగంతోనైనా కాలువను స్వాధీనం చేసుకునే అవకాశం వుందని ట్రంప్ చెబుతూ వస్తున్నారు. ఈ కాలువ గుండా 40శాతం అమెరికన్ కంటెయినర్లు ప్రయాణిస్తాయి.

గాజాలోకి 10వేలకు పైగా సహాయ ట్రక్కులు

జెనీవా : గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 10వేలకు పైగా సహాయ ట్రక్కులు గాజాకు చేరుకున్నాయని ఐక్యరాజ్య సమితి మానవతా సహాయ చీఫ్ టామ్ ఫ్లెచర్ గురువారం తెలిపారు. కేవలం రెండు వారాల్లోనే ఈ ట్రక్కులను పంపినట్లు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. సాయం తీసుకెళుతున్న కాన్వాయ్‌తో పాటు తాను కూడా ఉత్తర గాజాకు వెళ్ళినట్టు ఆయన తెలిపారు. కీలకమైన, ప్రాణాధార మందులు, ఆహారం, శిబిరాలను ఈ ట్రక్కుల్లో పంపడాన్ని సాధ్యం చేసిన అనేకమందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలని ఆయన పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం రెండో దశపై చర్చలు జరపడానికి ఇజ్రాయిల్, హమాస్ సన్నద్ధమవుతున్న వేళ ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గత 15మాసాలుగా సాగిన ఈ దాడుల్లో గాజాలో 47,518మంది మరణించారు. లక్షకు పైగా క్షతగాత్రులయ్యారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి ముందు చాలా స్వల్ప మొత్తంలోనే సాయం అందుతుండడంతో గాజాలో



ముఖ్యంగా ఉత్తర గాజాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని అంతర్జాతీయ సహాయ సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. తాజాగా ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఆహారం, ఇంధనం, వైద్య, ఇతర రకాల సాయం అందడంతో పాటూ ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళిన వారు పెద్ద సంఖ్యలో స్వస్థలాలకు తిరిగి రావడానికి సాధ్యమైంది.

పడవ ప్రయాణం...కాలి నడక

కొండలు, గుట్టలు దాటుకుంటూ పయనం

దారిలో మృత్యు ఒడికి చేరిన వారెందరో

అక్రమ వలసదారుల కన్నీటి వ్యథలు

అమృతసర్ : వివిధ రాష్ట్రాలకు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికాకు చెందిన సైనిక విమానం బుధవారం అమృతసర్ చేరుకుంది. వారిలో ఎవరిని కదిలించినా ఒళ్లు గగుర్పొడిచే విషయాలే చెబుతున్నారు. అక్రమ మార్గాల్లో అమెరికాకు ఎలా చేరామో వివరించారు. పంజాబ్‌కు చెందిన ఓ వ్యక్తి మాట్లాడుతూ తనను ముందుగా ఇటలీకి, ఆ తర్వాత లాటిన్ అమెరికాకు తీసికెళ్లారని చెప్పారు. మార్గమధ్యంలో రూ.30,000 విలువైన తన బట్టల్ని ఎవరో దొంగిలించారని తెలిపారు. పడవలో 15 గంటల పాటు ప్రయాణించామని, ఆ తర్వాత 40-45 కిలోమీటర్లు నడిచామని కొందరు చెప్పారు. '17-18 కొండలు దాటాం. పొరబాటున కాలు జారిందా అంతే సంగతులు. బతికే అవకాశమే లేదు. ఇలాంటివి ఎన్నో చూశాం. గాయపడితే చావాల్సిందే తప్ప మందూ మాకూ ఉండదు. ఎన్నో మృతదేహాలను చూడాల్సి వచ్చింది' అని ఓ యువ కుడు అన్నారు. అమృతసర్ చేరిన వలసదారుల్లో 33 మంది హర్యానాకు, మరో 33 మంది గుజరాత్‌కు, 30 మంది పంజాబ్‌కు, ముగ్గురు మహారాష్ట్రకు, ముగ్గురు ఉత్తరప్రదేశ్‌కు, ఇద్దరు చండీఘర్‌కు చెందినవారు. 'నన్ను సరైన వీసాతో అమెరికా పంపమని ఏజెంట్‌ని అడిగాను. కానీ అతను నన్ను మోసం చేశాడు. గత సంవత్సరం జూలైలో విమానంలో బ్రెజిల్ చేరాను. విమానంలోనే అమెరికా పంపుతానని ఏజెంట్ హామీ ఇచ్చాడు. కానీ వంచించాడు. అక్రమంగా సరిహద్దును దాటించాడు.

ఆరు నెలలు బ్రెజిల్‌లో ఉన్న తర్వాత సరిహద్దు దాటి అమెరికా చేరాను. కానీ అమెరికా సరిహద్దు గస్తీ దళం నన్ను అరెస్ట్ చేసింది' అని జస్పాల్ సింగ్ వివరించారు. కాగా స్వదేశానికి చేరుకున్న వారిని విమానాశ్రయం టెర్మినల్ భవనంలో వివిధ ప్రభుత్వ సంస్థల అధికారులు ప్రశ్నించారు. వారికి నేర చరిత్ర ఏమన్నా ఉన్నదేమో ఆరా తీశారు.

బేడీలతో భారతీయులు !

వీడియో షేర్ చేసిన అమెరికా అధికారి

వాషింగ్టన్ : అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న భారతీయుల్లో మొదటి బ్యాచ్‌ను తీసుకుని అమెరికా విమానం భారత్‌కు వచ్చిన వేళ వారిపట్ల అమెరికా ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. అలాంటిదేమీ లేదంటూ కేంద్రం దాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం కూడా చేసింది. ఈ నేపథ్యంలో అమెరికా అధికారి ఒకరు కాళ్ళకు, చేతుళ్ళకు బేడీలు వేసిన భారతీయుల వీడియోనొకదాన్ని షేర్ చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. అమెరికా సరిహద్దు గస్తీ బృందం (యూఎస్ బోర్డర్ పెట్రోల్) చీఫ్ మైఖేల్ డబ్ల్యు బాంక్స్ 24 సెకన్ల నిడివి గల వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. దానితో పాటు తన ప్రకటన కూడా జతపరిచారు. "చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసిస్తున్న వారిని విజయవంతంగా భారత్‌కు తిప్పి పంపించాం.

సంపాదకీయం

'కూలి'న బతుకులు



పొట్టచేతబట్టుకుని.. పట్టెడన్నానికి పట్నానికి వచ్చి.. ఉండటానికి నీడలేక.. అద్దె ఇంట్లో ఆపసోపాలు పడుతూ.. అడ్డా కూలీలుగా మారి.. దొరికిన పనులతో కాలం వెళ్లదీస్తున్న బడుగు జీవులు.. ఎండను లెక్క చేయకుండా.. చెమటతో తడుస్తూ... భార్యాపిల్లలను తలచుకుంటూ మట్టిలో మట్టిలా కలిసి పనిచేస్తున్న వారిని ఆ మట్టే కనికరంలేని మృత్యువుగా కబళించింది. అప్పటివరకు సందడిగా ఉన్న ఆ ప్రాంతంలో క్షణాల్లో విషాదం అలుముకుంది. తేరుకునేలోపే మట్టిపెల్లల కింద మూడు ప్రాణాలు సజీవ సమాధయ్యాయి.

నగరంలో భవన నిర్మాణాల్లో నాణ్యత, నిర్మాణ కూలీల భద్రత గాలిలో దీపంలా మారుతున్నాయి. అనుమతులు లేకుండా నిర్మించే భవనాలు, సెల్లార్ తవ్వకాలు ప్రమాదకరంగా మారి ప్రాణాలను కబళిస్తున్నాయి. ఎల్బీనగర్‌లో బుధవారం చోటుచేసుకున్న సెల్లారు ప్రమాదంలో అధికారుల, నిర్మాణదారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమైంది. నగరంలో అటు రోడ్డు అంచు వరకు, ఇటు పక్కనున్న ప్లాటు పునాదుల వరకు సెల్లారును తవ్వడం షరామామూలైంది. నెల కిందట గచ్చిబౌలి సిద్ధిఖీనగర్‌లో ఇలాగే చేయడంతో పక్కనున్న ఐదంతస్తుల భవనం నేలమట్టమైంది. ఇలాంటి సందర్భాల్లో అధికారులు తాఖీదుల పేరుతో తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకుంటున్నారు. ముందు తేదీలతో నోటీసులిస్తున్నారు. అనుమతులను ఆన్‌లైన్‌లో ఇచ్చి.. నోటీసులను భౌతికంగా ఇవ్వడమే అందుకు నిదర్శనం. అక్రమ నిర్మాణాల రిజిస్టరు నిర్వహణ, డిజిటల్ నోటీసులకు ప్రణాళిక విభాగం ప్రాముఖ్యత ఇవ్వట్లేదు. ఏదేనీ నిర్మాణాన్ని కూల్చివేసే ముందు.. పాత తేదీలతో నోటీసులిచ్చి.. ఒకేసారి కూల్చడం పరిపాటిగా మారిపోయింది. ఇది సర్వత్ర ఆందోళన కలిగిస్తోంది.


అసంఘటిత కార్మికులు నగరాలపై ఆధారపడ్డ తర్వాత భార్యా భర్తలిద్దరూ పని చేయాలి. చాలీచాలని జీతం.. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి. చాలామంది తమ పిల్లల్ని చదివించలేక మధ్యలోనే చదువు ఆపేసి పనుల్లో పెడుతున్నారు. దాంతో మంచి చదువులు చదువుకుని ఉద్యోగాలు చేయాల్సిన యువత కార్మికులుగా మిగిలిపోయి కష్టం చేసి బతుకుతున్నారు. అనారోగ్యం.. అనుకోని దుర్ఘటన జరిగినా ఇక వారి పరిస్థితి.. వారి కుటుంబ పరిస్థితి దయనీయమే. నిన్నటి ఎల్బీనగర్ ఘటనలో కూడా అదే జరిగింది. ఒకే కుటుంబం ముగ్గురిని కోల్పోయింది.

స్థలం మొత్తాన్ని వినియోగించుకోవాలనే దురాశతో సెల్లార్ కోసం మట్టిని ప్లాటు అంచుల వరకు తవ్వేస్తున్నారు. పిల్లరు బెడ్డుల కోసం.. 25అడుగుల లోతున, ఒకటిన్నర మీటరు పొడవున ఎలుకలు బొరియలు పెట్టినట్టుగా మట్టిని తొలగిస్తున్నారు. ఇవేవీ తవ్వకం ఇంజినీరు పర్యవేక్షణలో జరగటం లేదు. అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదు. భవన నిర్మాణాల్లో బిల్డర్ల ఉల్లంఘనలు, అధికారుల అమ్యామ్యాలు అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. ఏదైనా జరిగితే మొక్కుబడి నోటీసులివ్వడం, నాలుగు రోజులు హడావిడి చేయడం తరువాత చేతులు దులుపుకుంటున్నారే తప్ప కనీసం పశ్చాత్తాపం కూడా చెందడం లేదు. బిల్డర్లు, అధికారులకు మధ్యనున్న "ఆర్థిక సంబంధాలే" ఇందుకు కారణమనే ఆరోపణలు షరా"మామూలు"గా మారాయి.

అసంఘటిత కార్మికులు నగరాలపై ఆధారపడ్డ తర్వాత భార్యా భర్తలిద్దరూ పని చేయాలి. చాలీచాలని జీతం.. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి. చాలామంది తమ పిల్లల్ని చదివించలేక మధ్యలోనే చదువు ఆపేసి పనుల్లో పెడుతున్నారు. దాంతో మంచి చదువులు చదువుకుని ఉద్యోగాలు చేయాల్సిన యువత కార్మికులుగా మిగిలిపోయి కష్టం చేసి బతుకుతున్నారు. అనారోగ్యం.. అనుకోని దుర్ఘటన జరిగినా ఇక వారి పరిస్థితి.. వారి కుటుంబ పరిస్థితి దయనీయమే. నిన్నటి ఎల్బీనగర్ ఘటనలో కూడా అదే జరిగింది. ఒకే కుటుంబం ముగ్గురిని కోల్పోయింది. రెక్కల కష్టంపై ఆధారపడి జీవనం సాగించే కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం చూడాల్సిన కార్మికశాఖ వారికి కనీసమాత్రంగా కూడా భరోసా ఇవ్వలేకపోతోంది. కనీస వేతన చట్టం సవరణ చేయకుండా, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా, కనీస పనిగంటలు అమలు చేయకుండా, కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతను కాపాడకుండా ఉత్పత్తి, సేవా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను వంచిస్తూ కేంద్రంలోని బీజేపీ సర్కారు కార్పొరేట్, ప్రయివేట్ సంస్థలకే కొమ్ముకాస్తున్నది.

అసలు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి తమ పని కాదన్నట్టుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. పని ప్రదేశంలో, నిత్య జీవితంలో కార్మికులు ఎదుర్కొనే చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కరించలేని దీనావస్థకు చేరాయి. కార్మికుల న్యాయమైన కోర్కెలు, డిమాండ్లను కూడా పరిష్కరించలేనంతగా కార్మిక శాఖ నిర్వీర్యమైపోతోంది. గ్రామాల నుంచి బతుకు తెరువు కోసం వలసలు వచ్చిన కార్మికులకు నగరాల్లో కూడా బతుకు గగనమే అవుతుంది. కనీస గుర్తింపు కార్డులు కూడా లేని వారు ఎంతోమంది. ఇలాంటి వారందరిని ప్రభుత్వం గుర్తించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, రేషన్ కార్డులు, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించాలి. నగరాల్లో కూడా ఉపాధి హామీ పథకం అమలు చేస్తే ఇటువంటి అసంఘటిత కార్మికులకు కొంతపని దొరుకుతుందన్న మేధావులు సూచనలను కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోవాలి. అన్నిటికీ మించి ఇలాంటి ఘటనలు, మరణాలు సంభవించకుండా నిబంధనలను కఠినంగా అమలుచేయాలి. నిర్మాణాల్లో అక్రమాలనూ అవకతవకలను నివారించాలి. అప్పుడైనా ఇలాంటి బతుకులకు భరోసా దొరుకుతుందని ఆశిద్దాం.

లలైసింగ్ జీవన సంఘర్షణ మనకు ఆదర్శం!



డాక్టర్ దేవరాజు మహారాజు

భీడ్ హమేషా తమాషా దేఖ్‌తీ హై
క్రాంతి తో ఏక్ హీ వ్యక్తి లాతా హై


సమూహం ఎప్పుడైనా తమాషా చూస్తుంది. మార్పు, పరివర్తన, విప్లవం వంటివి తేవడం ఒకే ఒక్కవ్యక్తికి సాధ్యమవుతుంది! సత్యాన్వేషణలో ఎంతకైనా తెగించడం, దేశభక్తి కలిగి ఉండటం, తర్కబద్ధంగా ఆలోచిస్తూ అంధ విశ్వాసాల్ని అంతం చేయడం, మానవత్వానికి ఉదాహరణగా నిలవడం.. లలైసింగ్ బౌద్ధ జీవన సంఘర్షణ మనకు తెలియజేస్తుంది.

మనుషుల్ని ముట్టుకుంటే అపవిత్రులవుతున్నారంటే- దేవుడు లేడని అర్థం - అని అన్నాడు లలైసింగ్ బౌద్ధ (1 సెప్టెంబర్ 1911-7 ఫిబ్రవరి 1993). ఉత్తరభారత పెరియార్‌గా ప్రసిద్ధుడైన ఆయన గురించి దక్షిణ భారత ప్రజలకు పెద్దగా తెలియదు. పెరియార్ ఇ.వి. రామసామి ఉత్తర భారతదేశంలో పర్యటిస్తున్నప్పుడు లలైసింగ్ రెండు మూడు పర్యాయాలు అయన్ను కలిశాడు. ఆయన రచనలకు ప్రభావితుడై, ఆయనకు అనుయాయుడై పోయాడు. మరోవైపు మహాత్మాపూలే, సావిత్రీబాయిపూలే, డా.బి.ఆర్.అంబేద్కర్‌ల ఆలోచనా ధోరణిని, జీవన విధానాన్ని, సంఘర్షణల్ని ఆదర్శంగా తీసుకుని తను కూడా సామాజికరంగంలో స్వేచ్ఛ, సమానత్వం కోసం నిరంతరం సంఘ ర్షించాడు. వ్యక్తిగతంగా ఎన్ని కష్టాలెదురైనా తన ధ్యేయం నుండి దృష్టి మరల్చలేదు. పెరియార్ ఇ.వి. రామసామి రచన 'రామాయణ్ పార్ట్ థెరంగల్'(ద రామాయణ ఎ ట్రూ రీడింగ్)ను హిందీలోకి తొలిసారి అనువదించి ప్రచురిస్తే- ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పుస్తకాల ప్రతుల్ని జప్తుచేసింది. లలైసింగ్ హైకోర్టు, సుప్రీంకోర్టులలో రెండుచోట్లా రాష్ట్ర ప్రభుత్వంపై విజయం సాధించి, ఒక వైపు బహుజన నాయకుడిగా - మరోవైపు స్వాతంత్ర్యయోధుడిగా నిలిచాడు. సామాజికన్యాయం కోసం జీవితాంతం మొక్కవోని ధైర్య సాహసాలతో ఒంటరిగా పోరాడుతూ వచ్చాడు. ప్రచురణ కర్తలెవరూ ప్రచురించకపోవడంతో 'సచ్చీ రామాయణ్' ప్రచురణ కోసం తన పదిహేనెకరాల భూమిని అమ్మి, తనే ఒక ప్రెస్‌ను ఏర్పాటు చేసుకున్నాడు.

మారుమూల గ్రామమైన తన కఠారాలో కాకుండా అక్కడికి కొన్ని మైళ్ల దూరంలో ఉన్న ఒక రైల్వేస్టేషన్ ప్రాంతంలో వరుసగా మూడు గదులు కట్టించాడు. ఒక దాంట్లో ప్రెస్, మరోగదిలో పుస్తకాల షాపు, ఇంకో గది తను ఉండడానికి ఏర్పాటు చేసుకున్నాడు. ప్రెస్‌పేరు 'సస్తాప్రెస్'; పుస్తకాల షాపు అశోకచక్రవర్తి పేరుతో 'అశోకా పుస్తకాలయ్'- అని పెట్టాడు. ఈయన అచ్చేస్తున్న పుస్తకాలు, చెపుతున్న విషయాలు మనువాదులకు భరించలేనివిగా ఉండేవి. అనేకసార్లు దొంగచాటుగా దెబ్బతీయాలని, చంపాలని కుట్రలు పన్నారు. కుటుంబంలో తనకంటూ ఎవరూ లేకపోయినా, తనను, తన ఆలోచనలను బలపరిచేవారు సమాజంలో చాలామంది ఉన్నారన్న ఆత్మవిశ్వాసంతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఒంటరిగానే తిరిగేవాడు. ఎప్పుడూ భుజానికి ఒక సంచి ఉండేది. అందులో పుస్తకాలు, తెల్ల కాగితాలు పెన్ను ఉండేవి.

పెరియార్ ఆలోచనా విధానంలో పడిపోయి ఆధోరణిలోనే లలైసింగ్ తన స్వీయరచనలు కూడా వెలువరిస్తూ వచ్చాడు. శంభుక వధ, అంగులీమల, ఏకలవ్య, సిపాయీ క త బాహీ, ఆదివాసోంకి పహిచాన్; ఆర్యోంక నైతిక్ మల్ ప్రకాశ్; సోశితోం పర్ ధార్మిక్ డెకాయిటీ (అణగారిన వర్గాల మీద ధార్మిక దోపిడీ) సోశితం పర్ నైతిక్ డెకాయిటీ; సామాజిక విలంబిత్ క్రైసే సమాప్త్? సామాజిక న్యాయం కోసం జరిగే ఈ ఆలస్యం ఎలా సమాప్త మౌతుంది?); సచ్చీ రామాయణ్‌కి చాబి (వాస్తవ రామాయణాన్ని తెరవడానికి తాళం చెవి) ఇవన్నీ నాటకాల రూపంలో, సంభాషణల రూపంలో ఉన్నాయి గనక గ్రామీణ ప్రజలకు బాగా నచ్చేవి. నవలలు, వ్యాసాల కన్నా నాటికల రూపంలో అయితే గ్రామీణుల్ని చైతన్యపరచడానికి బావుంటాయని ఈ రచయిత భావన. క్షేత్రస్థాయిలో జనంతో ఉండి జీవితాంతం సంఘర్షించిన ఈ సామాజిక విప్లవకారుడి గురించి ప్రముఖ పత్రికలేవీ రాయలేదు. వికీపీడియాలో గాని, గుగూల్‌లో గానీ సమాచారం లేదు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడెమీలు ఈయన రచనల్ని పట్టించుకోలేదు. అయితే లలైసింగ్ జీవన సంఘర్షణను ప్రజాగాయకులు గానం చేశారు. ప్రజాకళాకారులు కొంత వరకు ఆయనను పరిచయం చేస్తూ వచ్చారు. మొత్తానికి మొత్తంగా బ్రాహ్మణవాదానికి భజన చేసే రచయితలు, పత్రికలు, రాజకీయ నాయకులు ప్రబలిపోయిన కారణంగా, అందుకు విరుద్ధంగా పనిచేసే లలైసింగ్ లాంటి వారి గూర్చి ఎవరైనా ఎందుకు పట్టించుకుంటారూ?

మాన్యవర్ కాన్షీరామ్ లలైసింగ్ గురించి తెలుసుకుని, అతని ఫొటోలు- తన పోస్టర్స్‌లో ముద్రించడం వల్ల, తన ప్రసంగాలలో తరచూ అతని ప్రసక్తి తెస్తూ ఉండడం వల్ల కొంత ప్రచారం జరిగింది. 'మిలే ములాయం కాన్షీరాం/ హవా మె ఉడ్ గయె జై శ్రీరామ్' అనే నినాదం ఉధృతమై బహు జనులకు రాజ్యాధికారం దక్కుతుందన్న ఆశాభావం బలపడింది. ఉత్తరప్రదేశ్‌లో యాదవులకు అధికారం కూడా దక్కింది. కానీ, వారు వారి స్వార్థ ప్రయోజ నాలు చూసుకున్నారే తప్ప, బహుజనుల ప్రయోజనాల్ని పట్టించుకోలేదు. బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పోరాడనూ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో లలైసింగ్ జీవన సంఘర్షణను మొత్తానికి మొత్తంగా



వెలుగులోకి తేవడానికి ఒక పరిశోధక విద్యార్థి పూనుకున్నాడు. అతని పేరు ధరమ్ వీర్ యాదవ్. పెరియార్ ఇ.వి.రామసామి, లలైసింగ్‌ల అడుగుజాడల్లో నడిచే ఈ పరిశోధకుడు కులం గుర్తింపు యాదవ్‌ను వదిలేసి తనకు తానే ధరమ్ వీర్ గగన్ అని పెట్టుకున్నాడు. ఢిల్లీలో పి.జి., హైద్రాబాద్ యూనివర్సిటీలో యం.ఫిల్ చేసిన ఈ యువ పరిశోధకుడు లలైసింగ్ పనిచేసిన సంస్థలన్నీ సందర్శించి, అతనితో కలిసి పనిచేసిన సహ ఉద్యోగుల్ని ఇంటర్వ్యూ చేసి, ఎందరో ప్రజా కళాకారుల ప్రదర్శనలు చూసి, సుదీర్ఘకాల శోధించి ఢిల్లీ జె.ఎన్.యూ నుండి పిహెచ్.డి సాధించాడు. ఆయన సేకరించిన సమాచారమంతా ఒక క్రమపద్ధతిలో పెట్టి ఐదు సంపుటాలుగా రెండు వేల పేజీల్లో నమోదు చేశాడు. ఆ సంపుటాలు పాఠకులకు అందుబాటులోకి వచ్చాయి. ఉత్తర భారత పెరియార్' గా గుర్తింపు పొందిన లలైసింగ్ జీవిత సంఘర్షణ కాలగర్భంలో కలిసిపోకుండా డాక్టర్ ధరమ్ వీర్ గగన్ అడ్డుకున్నాడు.

లలైసింగ్ మానవత్వం గురించి చెప్పుకోవడానికి ఒక సంఘటన చూద్దాం - ఒకసారి ఆయన స్వగ్రామం కఠోరాలో నీటి ఎద్దడి ఏర్పడింది. లలైసింగ్ మిత్రుడు మంగల్ సింగ్ అని ఉండేవాడు. అతను వాల్మికి, పైగా సఫాయి కర్మచారి. అతనంటే ఊరి పెద్దలకు చిన్నచూపు. అతణ్ణి ఒరేయ్ మంగలియా అని పిలిచేవారు. ఆ కరువు రోజుల్లో మంగలియా బావి ఎండిపోయింది. అతను నీటి కోసం యాదవ్‌ల బావి దగ్గరికి వెళ్లాడు. యాదవులు చూసి ఈసడించుకున్నారు. తక్కువ జాతివాడు అందులో సఫాయి కార్మికుడు. మంగలియా గనక తమ బావిని ముట్టుకుంటే అది అపవిత్రమౌతుందనే నానా మాటలని వెనక్కి పంపించారు. విషయం తెలుసుకుని లలైసింగ్ యాదవ్ తన వంతు నీరు తోడుకుని తెచ్చి, తన ఇంట్లో పెట్టేవాడు. మళ్లీ తన ఇంటి నుండి మంగలియాకు ఇచ్చేవాడు. అలా ఆ కరువు రోజుల్లో వాల్మికి జాతి కుటుంబాలను లలైసింగ్ ఆదుకున్నాడు. ఈ వివక్షను అంతం చేయాలని మనసులో దృఢంగా అనుకున్నాడు. ఓరోజు బ్లాక్ ఆఫీసుకు వెళ్లి, అధికారులతో మాట్లాడి వాల్మికి కుటుంబాలకు నీరులేదని వెంటనే అక్కడ ఒక బావి తవ్వించాలని అప్లికేషన్ పెట్టాడు. ప్రభుత్వం పూనుకుంటే తను కూడా వ్యక్తిగతంగా కొంత ఆర్థిక సహాయం చేస్తానని కూడా చెప్పాడు. అధికారులు అందుకు సమ్మతించి మంగల్‌సింగ్ వాల్మికి ఇంటి దగ్గరలో ఎక్కువ లోతు బావి తవ్వించారు. కొద్దికాలానికే పరిస్థితి తిరగబడింది. ఈసారి యాదవుల బావి ఎండిపోయింది. దగ్గరలో మంగలియా కొత్తబావి తప్ప మరో బావి లేదు. విధి లేక యాదవులు మంగలియా దగ్గరికి వెళతారని ముందే ఊహించి, లలైసింగ్ మంగలియాకు ఒక సూచన చేశాడు. యాదవులు అతని బావిని ముట్టుకుంటే అపవిత్ర మౌతుందనీ, వారిని బావి దగ్గరకు రానివ్వద్దనీ చెప్పాడు.

"అయ్యో! నేను చిన్న కులం వాణ్ణి! అలా అని నేనెలా చెప్పగలనూ?"- అని మంగలియా కంగారుపడ్డాడు. "ఏం ఫరవాలేదు. అలాగే చెప్పు - ఊళ్లో ఈ వివక్ష, అస్పృశ్యత సమసిపోవాలంటే మనం ఒక్కోసారి కఠినంగా ఉండాలి" అని - ధైర్యం చెప్పాడు. అనుకున్నట్టుగానే యాదవులు బిందెలు, కుండలు తీసుకుని మంగలియా బావి దగ్గరికి వెళ్లారు. మంగల్‌సింగ్ అడ్డగించాడు. "నేను ముట్టుకుంటే మీ బావి అపవిత్రమైపోతుందని అన్నారు కదా? మరి ఇప్పుడు మీరు ముట్టుకుంటే నా బావి అపవిత్రమైపోదా? - వెళ్లండి! వెళ్లండి!!" - అని ఈసడించుకున్నాడు. యాదవులు అసలు విషయం గ్రహించారు. వీడికి ఇలా మాట్లాడే ధైర్యం లేదు. లలైసింగ్ వెనక ఉండి వీడితో ఇలా చెప్పిస్తున్నాడని గ్రహించి - అందరూ కలిసి లలైసింగ్ దగ్గరకు వెళ్లారు.

"మంగల్ సింగ్ అన్న దాంట్లో న్యాయం ఉంది కదా?" అన్నాడు లలైసింగ్- అతడు గొంతు తడుపు కోవడానికి గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వకుండా మీరు అప్పుడు అతణ్ణి తన్ని తరిమేశారు కదా? మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని నీళ్లకోసం అతని దగ్గరికి వెళ్లారూ?- అని ప్రశ్నించాడు. ఆ రోజుల్లో నేను బావి నుండి నీళ్లు- నా ఇంటికి మోసుకెళితే, నా ఇంటికొచ్చి మంగల్ సింగ్ నీళ్లు తీసుకుపోయేవాడు తెలుసా? అయినా, అంటూ, ముట్టూ, అప్పృశతా ఎక్కడ ఉన్నాయి? మీ మెదళ్లలో ఉన్నాయి. మీ మూర్ఖత్వంలో ఉన్నాయి. అవన్నీ ఆర్షబ్రాహ్మణులు కల్పిం చినవి. వాటిని అనుసరించడం మనకు అవసరమా? అందరం మనుషులమన్నది గ్రహిస్తే పరిష్కారం దొరుకుతుంది" అని చెప్పాడు లలైసింగ్. " ఏదో ఒకటి చేసి మా అందరి ప్రాణాలు నిలుపు. మాకు నీరు కావాలి!"- అన్నారందరూ.

అందుకు ఒకటే షరతు - ఊళ్లో అస్పృశ్యత పాటించగూడదు. అన్ని కులాల, అన్ని మతాలవారు కలిసిపోయి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి. అందరి ఇళ్లకు అందరు వెళ్లాలి. మనమంతా మనుషులం- ఒకే జాతి వాళ్లమనేది అందరూ గ్రహించాలి!" - అన్నాడు లలైసింగ్. విషయం అర్థమై కొందరు, విధిలేక మరికొందరు "అలాగే. అలాగే చేద్దాం" అని అన్నారందరూ. లలైసింగ్ వెళ్లి మంగలియా బావిలోంచి యాదవులందరికీ మంచినీళ్లు ఇప్పిం చాడు. ఇలాంటి సంఘ సంస్కర్తలు ఎంతోమంది ఎన్నోరకాలుగా క్షేత్రస్థాయిలో ప్రయత్నిస్తూ ఉంటే కదా ఇప్పుడు మనం ఉంటున్న ఈ సమాజం ఏర్పడిందీ? దీన్ని మళ్లీ వెనక్కి నడిపించే వారిని పసిగట్టి, వారికి గట్టిగా బుద్ధి చెప్పాల్సిన తరుణం వచ్చేసింది!

'ఇతరులకు ఇవ్వడం వల్ల మనసులో ఒక రకమైన విశాలమైన భావన కలుగుతుంది. మనం జీవించే ప్రపంచాన్ని మన చర్యలే సృష్టిస్తాయి కాబట్టి, ఇవ్వడం అనే చర్య ద్వారా విశాలమైన ప్రపంచసృష్టి జరుగుతుంది!'- అని చెప్పింది బౌద్ధ ధ్ధమ్మం.

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త

మాన్యవర్ కాన్షీరామ్ లలైసింగ్ గురించి తెలుసుకుని, అతని ఫొటోలు- తన పోస్టర్స్‌లో ముద్రించడం వల్ల, తన ప్రసంగాలలో తరచూ అతని ప్రసక్తి తెస్తూ ఉండడం వల్ల కొంత ప్రచారం జరిగింది. 'మిలే ములాయం కాన్షీరాం/ హవా మె ఉడ్ గయె జై శ్రీరామ్' అనే నినాదం ఉధృతమై బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందన్న ఆశాభావం బలపడింది. ఉత్తరప్రదేశ్‌లో యాదవులకు అధికారం కూడా దక్కింది. కానీ, వారు వారి స్వార్థ ప్రయోజ నాలు చూసుకున్నారే తప్ప, బహుజనుల ప్రయోజనాల్ని పట్టించుకోలేదు. బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పోరాడనూ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో లలైసింగ్ జీవన సంఘర్షణను మొత్తానికి మొత్తంగా వెలుగులోకి తేవడానికి ఒక పరిశోధక విద్యార్థి పూనుకున్నాడు. అతని పేరు ధరమ్ వీర్ యాదవ్. పెరియార్ ఇ.వి.రామసామి, లలైసింగ్‌ల అడుగుజాడల్లో నడిచే ఈ పరిశోధకుడు కులం గుర్తింపు యాదవ్‌ను వదిలేసి తనకు తానే ధరమ్ వీర్ గగన్ అని పెట్టుకున్నాడు.

"మంగల్ సింగ్ అన్న దాంట్లో న్యాయం ఉంది కదా?" అన్నాడు లలైసింగ్- అతడు గొంతు తడుపు కోవడానికి గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వకుండా మీరు అప్పుడు అతణ్ణి తన్ని తరిమేశారు కదా? మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని నీళ్లకోసం అతని దగ్గరికి వెళ్లారూ?- అని ప్రశ్నించాడు. ఆ రోజుల్లో నేను బావి నుండి నీళ్లు- నా ఇంటికి మోసుకెళితే, నా ఇంటికొచ్చి మంగల్ సింగ్ నీళ్లు తీసుకుపోయేవాడు తెలుసా? అయినా, అంటూ, ముట్టూ, అప్పృశతా ఎక్కడ ఉన్నాయి? మీ మెదళ్లలో ఉన్నాయి. మీ మూర్ఖత్వంలో ఉన్నాయి. అవన్నీ ఆర్షబ్రాహ్మణులు కల్పిం చినవి. వాటిని అనుసరించడం మనకు అవసరమా? అందరం మనుషులమన్నది గ్రహిస్తే పరిష్కారం దొరుకుతుంది"

కేంద్ర బడ్జెట్ సామాన్యులకా, సంపన్నులకా?



కొండపల్లి శ్రీధర్
8639295777

77 సంవత్సరాల స్వాతంత్ర్యం, 75 వసంతాల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఇంకా భారతదేశం అసమానతలు, పేదరికం, నిరుద్యోగం, ఆహార భద్రత, విద్యావైద్యం అంశాల్లో అన్ని సూచికలు మన దేశ వెనుకబాటుతనాన్ని బయటపెడుతున్నవి ఈ నేపథ్యంలో సంక్షేమ పథకాల అమలు, ఆవశ్యకత, ఆర్థిక, సామాజిక అంశాల ప్రభావంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. 1991లో ప్రపంచీకరణ విధానాలు దేశంలో ప్రారంభమైనప్పటి నుంచి ప్రజల జీవనస్థితిగతులు పడిపోయాయన్నది వాస్తవం. మోడీ నాయకత్వంలోని బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పదకొండేండ్లలో ఈ విధానాలు మరింత వేగంగా అమలవుతున్నది కూడా అంతే నిజం. బుల్లెట్ ట్రెయిన్ ఇండియాలో ప్రవేశపెట్టకపోయినా కార్పొరేట్ అనుకూల విధానాలు మాత్రం బుల్లెట్ ట్రెయిన్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నవి. ఫలితంగా అసమానతలు విపరీతంగా పెరుగుతున్నవి. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకటించిన దాని ప్రకారం ప్రపంచ సంపన్నుల్లో ముకేశ్ అంబానీది 83.40 బిలియన్ డాలర్ల సంపదతో 9వ స్థానం. అదానీది 82.53 మిలియన్ డాలర్ల సంపద. అమెరికాలో అత్యంత శ్రీమంతుల్లో ఏడుగురు మనవారే. మన దేశ ఒక శాతం సంపన్నుల దగ్గర 40శాతం దేశ సంపద కలిగి ఉన్నది. మరోపక్క భారతదేశ అభివృద్ధి 5.4శాతం తగ్గింది. 2014లో నిరుద్యోగుల సంఖ్య సుమారు 4.7 కోట్లుగా ఉంటే 2025కు వచ్చేసరికి 5.8 కోట్లకు చేరింది. ఆకలి కేకల్లో 125 దేశాల్లో భారత దేశం 111 స్థానం.. యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా పేదరికం తగ్గించడం, సమానత్వం పెంపొందించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించటంలో చేసిన 175 దేశాల అధ్యయనంలో భారతదేశం దశా బ్దకాలంగా 130 నుండి 135 స్థానాల్లోనే కొనసాగుతున్నది. ఇంతకన్నా ఏంకావాలి? దేశం అసమానతల్లో ఉందని, అభివృద్ధిలో వెనుకబడిందని చెప్పడానికి.

మోడీ గెలిచింది దేశాన్ని పాలించడం కోసం కాదన్న విషయం తెలియనిది కాదు. ఎందుకంటే, ఆయన వంతపాడేది, అభివృద్ధికి పాటుపడేది కార్పొరేట్ల కోసమేనన్నది మరువకూడదు. ఈ రోజు ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, భూములు, గనులు, నదులు, సముద్ర జలాలతో పాటు సమస్త ప్రకృతి వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నది మోడీ సర్కార్. మరోవైపు సామాన్యులపై భారాలు వేస్తూ సంక్షేమ పథకాలకు కోతలు పెడుతున్నది. ఈ ఆర్థిక అసమానతల భారత్‌లో సంక్షేమ పథకాలు పేదప్రజలకు కొంత ఉపశమనం



కలిగిస్తున్నవి. అవి కూడా అందకుండా చేసే కుట్ర కేంద్ర పాలకుల్లో ఉండటం నిజంగా మన దౌర్భగ్యం. కేంద్ర ప్రభుత్వ పథకాలైన గ్రామీణ ఉపాధి చట్టం, ప్రధానమంత్రి కళ్యాణ్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆహార భద్రతకు నిధులు చాలా అవసరం. ఎందుకంటే, మనదేశంలో 143 కోట్ల జనాభాలో 42శాతం అంటే 29.39 కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఆహార భద్రత ఇంతటి ప్రమాదకరస్థాయికి దిగజారడం ఆందోళన విద్యావంతులు, మేధావి వర్గానికే ఆందోళన కలిగిస్తున్నది. ఆహార భద్రత చట్టం 2013 ప్రకారం ప్రతి వ్యక్తికి తగినంత సురక్షితమైన పౌష్టికాహారం అందించాల్సి ఉండగా వీటి అమల్లోనూ అనేక లోపాలు కొనసాగుతున్నాయి. పేరుకు మాత్రం బియ్యం ఇస్తున్నట్టుగా కనిపిస్తున్నా లబ్దిదారులకు నాణ్యమైన బియ్యం అందడం లేదన్నది వాస్తవం. 2024 -25 కేంద్ర బడ్జెట్‌లో ఆహారభద్రతకు రూ.2.05 లక్షల కోట్లు కేటా యించగా ప్రస్తుత బడ్జెట్‌లో 2.03 లక్షల కోట్లు మాత్రమే ప్రకటించారు. నిధుల్ని ఏడాదికేడాది తగ్గిస్తూ రావడం ప్రజల పట్ల బీజేపీ నిర్లక్ష్యం తెలుస్తున్నది. 25 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి చేశామని చెప్పుకుంటూనే ఎనభైకోట్ల మందికి ఉచిత రేషన్ అందించామని చెప్పడం వెనుకున్న వాస్తవాల్ని గ్రహించాలి.ఆహారభద్రత తీరుతెన్నుల్లో భారత్‌కు సంబంధించి పౌష్టికాహారం లభించని వారు 196.4 మిలియన్లు ఉన్నారని ప్రపంచ నివేదిక పేర్కొంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం. మానవాభివృద్ధిలో 170 దేశాల్లో ఇండియా 130 నుంచి 150 స్థానంలో ఉంది. దీనికి కారణం నిరక్షరాస్యత, విద్యలో వెనకబాటు తనమే.గ్రామీణ ఉపాధి చట్టం గ్రామాల్లోని పేదలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. వందరోజులు పని కల్పించడం వల్ల వలసలు తగ్గుతాయి. అయినా కూడా ఈ పథకానికి కేంద్రం నిధులు పెంచలేదు.

గతేడాది కేంద్ర బడ్జెట్ రూ.45.20 లక్షల కోట్లుంటే ఇందులో 70శాతం కార్పొరేట్లకు రాయితీల రూపంలో పోయింది. ఇక మిగిలింది దేశ అభివృద్ధికి ఏం సరిపోతుంది? 2019లో కార్పొరేట్ పన్నులు 30 శాతం నుంచి 21కి, మ్యానుఫ్యాక్చర్ రంగంలో 25 నుంచి 15శాతం తగ్గించింది. దీంతో 18.40 లక్షల కోట్ల రాబడి కేంద్రం కోల్పోయింది. కార్పొరేట్ సంస్థలకు 14.46 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను రద్దు చేసింది. స్విస్ బ్యాంకులో మూడు లక్షల కోట్ల రూపాయల నల్లధనం ఇప్పటికీ మూలుగుతూనే ఉంది. మొత్తం బడ్జెట్లో 70శాతంగా ఈ మొత్తాన్ని వీరి వద్ద నుంచి రాబడితే లోటు బడ్జెట్‌ను అధిగమించి భారత్ మిగుల్లో ఉంటుంది. ప్రభుత్వానికి వచ్చే అత్యంత పన్నుల ఆదాయంలో ప్రజలదే అధికం. కానీ, భారం వేసేది వీరిమీదైతే, రాయితీలు కల్పిస్తూ, వారి అప్పుల్ని రద్దుచేస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకరంగా మారుస్తున్నది మోడీ సర్కార్. ప్రస్తుత కాలంలో అత్యంత ప్రాధా న్యత కలిగిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపశమనం కల్పిస్తున్నాయి. దారిద్ర్యం నుంచి బయటపడేందుకు తోడ్పడుతున్నాయి. కానీ ఆ పథకాలకే బడ్జెట్‌లో కోతలు విధించడం చూస్తే మోడీ పాలన సాగిస్తున్నది ఎవరికోసం, ఎందుకోసమన్న విషయం ఇట్టే అర్థమవుతున్నది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంతా కూడా పేదల్ని దోచి పెద్దలకు పెట్టే విధంగానే ఉన్నది. ఇది పేదరికం నుంచి ప్రజల్ని విముక్తి చేయకపోగా మరింత అసమానతలకు దారి తీస్తుందనడంలో సందేహం లేదు. కేంద్రం ఉదారవాద విధానాలను తిప్పికొట్టా లన్నా, సంక్షేమ పథకాలు కోతలకి గురికాకుండా అమలు చేసుకోవాలన్నా ప్రజల ఐక్య పోరాటాలే మార్గం.

వ్యవసాయ చట్టాలతో కార్పొరేట్ల అక్రమ చొరబాటు



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన పత్రం (ఎన్.పి.ఎఫ్.ఎ.ఎమ్) పేరిట కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఆరెస్సెస్, బీజేపీ నాయకత్వంలోని ప్రభుత్వ కుత్సిత ఉద్దేశాలను బహిర్గతం చేస్తున్నది. రైతుల ప్రయోజనాలను బలిపెట్టి కార్పొరేట్ లాభాలను అత్యధిక స్థాయికి చేర్చడం కోసం పన్నిన పన్నాగమిది. రైతాంగ ఉద్యమం ముందుకు తెచ్చిన ఏ ఒక్క కోర్కెనూ కేంద్రం తీవ్రంగా తీసుకోలేదని ఈ ముసాయిదా స్పష్టం చేస్తుంది. గరిష్ట మద్దతు ధర (ఎం.ఎస్.పి)ను చట్టబద్ధం చేయడం, వ్యవసాయం పై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం, రైతాంగానికి అనుకూలమైన పరపతి సదు పాయాలు కలిగించడం వంటి కోర్కెలను అసలు పట్టించు కోలేదని తెలుస్తున్నది. రాజ్యాంగం 246వ అధికరణం ప్రకారం వ్యవసాయ మార్కెటింగ్ రాష్ట్ర ప్రభుత్వ జాబితా లోనిదని కంటితుడుపుగా ఒప్పుకుంటూనే ఆ ముసాయిదా ప్రధాన శైలి మాత్రం సమాఖ్య విధానంపై రాష్ట్రాల అధికారాలపై దాడి చేసేదిగా వుంది. రాష్ట్రాల ప్రాయోజితమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను నిర్మూలించడం, ఎ.పి.ఎం.సి ల పాత్రను రద్దు చేయడం, చిన్న మధ్యతరహా రైతాంగాన్ని ప్రయివేటు వ్యాపార కూటములకు విపరీతంగా లోబడిపోక తప్పని పరిస్థితి కల్పించడానికి దారితీసేదిగా వుంది.

ప్రధానంగా ప్రయివేటు కోసమే!

ప్రయివేటు హోల్‌సేల్ మార్కెట్ల ఏర్పాటు, ముఖద్వారంలోనే కార్పొరేట్ వ్యాపారులు, ఎగుమతిదారులు కొనుక్కునే అవకాశం కల్పించడం వంటి అంశాలు ఈ ముసాయిదా ప్రధానంగా సూచిస్తున్నది. సంప్రదాయక వ్యవసాయ మార్కెట్ యార్డుల స్థానంలో కార్పొరేట్ అధీనంలోని గోదాములు, సిలోలు తీసుకురావడం, రాష్ట్ర వ్యాపిత మార్కెట్ ఫీజును వాణిజ్య ఫీజును ప్రవేశ పెట్టడం వంటివి ఈ ముసాయిదాలో ప్రధానంగా సూచించిన సంస్కరణల్లో వున్నాయి. బడా కార్పొరేట్లు ఎ.పి.ఎం.సి మార్కెట్ యార్డులను తోసిపుచ్చి తామే నేరుగా రైతుల ఉంచి కొనుగోలు చేయాలని ఆ ముసాయిదా ప్రతిపాదిస్తున్నది. రిలయన్స్, అదానీలతో సహా బడా కార్పొరేట్ కంపెనీలకు విస్తారమైన గోదాము వ్యవస్థ వుంది. హర్యానాలోని సిర్సా, పంజాబ్‌లోని లుధియానాలలో ప్రయివేటు రైల్వే నెట్‌వర్క్ కూడా వుంది.

ఎం.ఎస్.పి ఎందుకు గిట్టదు?

ఎం.ఎస్.పి అనే దానికి కార్పొరేట్ లాబీ, అలాగే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిదారులు పచ్చి వ్యతిరేకతతో వున్నారు. ఎందుకంటే వ్యవసాయోత్పత్తులను కారుచౌకగా కొనేయడమే ఎప్పుడూ వారి వ్యూహంగా వుంటున్నది. దానికి కొంత నాణ్యత జోడించి బ్రాండు వేసి మార్కెట్‌లో అమ్ముకోవడమే వారి లక్ష్యం. ఈ క్రమంలో విపరీతమైన లాభాలు గుట్టలు పోగు పోసుకోవాలని చూస్తారు. ఈ విధంగా బడా వ్యాపార వర్గాలు రైతులనూ అలాగే వినియోగదారులను కూడా దోచుకుంటున్నాయి. మార్కెట్ సామర్థ్యం పేరుతో కేంద్రం వ్యవసాయోత్పత్తులను కార్పొరేట్ లూటీకి అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నది. కార్పొరేట్ పరిశ్రమలు, వాణిజ్యవేత్తలు ప్రాథమిక ఉత్పత్తిదారులైన రైతుల నుంచి తాము కబళించిన అదనపు లాభంలో కొంత శాతాన్నయినా వారు అందించిన ముడి సరుకుకు గిట్టుబాటు ధరగా కలపాలని ముసాయిదాలో ఎలాంటి నియంత్రణ నిబంధన పెట్టలేదు. ఈ విధంగా బీజేపీ నాయకత్వంలోని ఎన్.డి.ఎ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాలకు లొంగిపోతున్నది. రైతాంగ ఆత్మహత్యలు, రుణభారం కొనసాగడానికి కారణమవుతున్నది. రైతాంగం దివాళా తీసే పరిస్థితిని సృష్టిస్తున్నది.

ఎ.పి.ఎం.సి చట్టాన్ని రద్దు చేయడంతో బీహార్‌లో మండీలుపోయాక ఎలాంటి శోచనీయ పరిస్థితులు ఏర్పడ్డాయో ఈ నివేదిక డాక్యుమెంటుగా నివేదించడం చెప్పుకోదగిన అంశం. ఇదెంతో వైరుధ్యభరితం. పరాకాష్ఠ. ఎందుకంటే ఢిల్లీలో రైతాంగ పోరాటం తారా స్థాయిలో వుండగా ఆరెస్సెస్- బీజేపీ వర్గాలు, కేంద్ర ప్రభుత్వానికి సన్నిహితులైన కార్పొరేట్ వర్గాలు ఎ.పి.ఎం.సి చట్టం రద్దును వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ ఎత్తివేతకు గొప్ప ఉదాహరణ అన్నట్టు కథనాలు ప్రచారంలో పెడుతూ వచ్చాయి.

వ్యవసాయం కార్పొరేటీకరణ

వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయాలని ఈ ముసాయిదా సుస్పష్టంగా చెబుతోంది. వ్యవసాయాన్ని సంస్కరించడానికి అదొక్కటే మార్గమని చూపిస్తున్నది. ఉదాహరణకు ఈ ముసాయిదా ఎంతో గొప్పగా చెప్పబడిన మోడీ అత్యంత ప్రియ పథకమైన ఎఫ్.పి.వో పథకం కార్పొరేట్ చొరబాటుకు మార్గంగా ఊహిస్తున్నది. దీని ప్రకారం ఎఫ్.పి.వోలు క్లస్టర్ల ప్రాతిపదికగా బడా వ్యాపార సంస్థలతో కాంట్రాక్టు ఏర్పాట్లు చేసుకుని రంగంలోకి దిగడానికి సానుకూల వాతావరణం సృష్టించాల్సి వుంటుంది. ఎఫ్.పి.వో పథకాన్ని ముందుకు తీసుకుపోవడానికి వీలుగా సి.ఐ.ఐ, ఎఫ్.ఐ.సి.సి.ఐ వంటి కార్పొరేట్ గ్రూపులు చూపి స్తున్న మహా ఆరాటం ఇప్పుడు ఆవిష్కృతమ వుతున్నది.

ఫ్యూచర్స్ బహిరంగ మార్కెట్ ద్వారా పెట్టుబడుల ప్రవేశాన్ని మరింత లోతుకు తీసుకుపోవాలన్న సూచనను కూడా ఇదే బడా వ్యాపార సంస్థల ఉచ్చుగా మాత్రమే చూడవలసి వుంటుంది. దీనివల్ల బహుళజాతి కంపెనీలు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు దేశీయ ఆహార పరిశ్రమలోకి ప్రవేశించి ఆధిక్యత సంపాదించి నియంత్రించేందుకు అవకాశం లభిస్తుంది. తద్వారా భారతీయుల ఆహార భద్రత ప్రమాదంలో పడుతుంది.ఈ ముసాయిదాకు ఇప్పటికే గట్టి ప్రతిఘటన మొదలైంది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుపై ఈ ముసాయిదాను దగ్ధం చేస్తూ దేశ వ్యాపితంగా వేలాది మంది రైతులను డిసెంబరు 23న ప్రదర్శనలో సమీకరించింది. అదే విధంగా జనవరి 26న ట్రాక్టర్లు/వాహనాల ర్యాలీల్లోకి తీసుకొచ్చింది. హర్యానాలోని తొహనాలోనూ పంజాబ్‌లోని మోగాలోనూ జరిగిన రెండు మహా కిసాన్ పంచాయత్‌లలోనే 75 వేల మంది రైతులు సమీకృతులైనారు. ఇటీవలనే ఢిల్లీలో జరిగిన ఎస్.కె.ఎం జాతీయ సమావేశాలు ఈ పోరాటాన్ని మరింత తీవ్రం చేయాలని ప్రతినబూనాయి.భారత దేశ వ్యవసాయ రంగాన్ని దేశ విదేశీ కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించాలని చూస్తున్న బీజేపీ, ఆరెస్సెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అన్ని తరగతుల ప్రజలూ బలంగా ప్రతిఘటించడం అవసరం.

('పీపుల్స్ డెమోక్రసీ' జనవరి 29 సంపాదకీయం)

కేసీఆర్‌పై కక్షతో గోదారిని ఎండబెట్టిన కాంగ్రెస్ సర్కారు

- ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌పై కక్ష కట్టిన కాంగ్రెస్ సర్కారు వేసవి రాకముందే సజీవ జలధార గోదారిని ఏడారి చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆమె ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. మేడిగడ్డ నుంచి ధర్మపురి వరకు వంద కిలోమీటర్ల పొడవునా గోదావరిని బీఆర్ఎస్ ప్రభుత్వం సజీవ జలధారగా మార్చిందని గుర్తు చేశారు. మండే ఎండాకాలంలోనూ నిండు కుండలా కలకళలాడేలా చేసిందన్నారు. కానీ కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం బ్యారేజీలను కాంగ్రెస్ సర్కారు ఎండబెట్టిందని మండిపడ్డారు. 2014కు ముందులా ఫిబ్రవరిలోనే గోదావరి పట్టిపోయి ఎడారిని తలపిస్తోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఇంకెంత దారుణంగా మారుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. తలాపునే గోదావరి ఉన్నా, గుక్కెడు నీటి కోసం మళ్లీ అరిగోస పడే రోజులను కాంగ్రెస్ ప్రభుత్వం 'గ్యారెంటీ'గా తెచ్చిందని ఎద్దేవా చేశారు. సుందిళ్ల బ్యారేజీ బ్యాక్ వాటర్‌తో గతంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కోల్ బెల్ట్ బ్రిడ్జి వద్ద నిండుగా నీళ్లు ఉండేవని తెలిపారు. ప్రస్తుతం ఆ బ్యారేజీలో కాంగ్రెస్ సర్కార్ నీటిని నిల్వ చేయకపోవడంతో అక్కడి గోదావరిలో చిన్న ప్రవాహమే ఉందని చెప్పారు. దీనికి సంబంధించి ఓ స్క్రీన్ కూడా ఎమ్మెల్సీ కవిత తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు.

జీఆర్ఎంబీ చైర్మెన్ ఎకే ప్రధాన్

- బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) చైర్మెన్‌గా ఎకే ప్రధాన్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో ప్రధాన్ బాధ్యతలను చేపట్టిన అనంతరం ఉద్యోగులతో ముచ్చటించారు. నేషనల్ ఇంజినీరింగ్ వాటర్ సర్వీసస్‌లో సీఈ విధులు నిర్వహించిన ప్రధాన్, ఉద్యోగోన్నతిపై జీఆర్ఎంబీ చైర్మెన్‌గా వచ్చిన విషయం విదితమే.



ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు టీఎంఎస్టీఏ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) మద్దతు ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లో కొమరయ్యను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాకమల్లు కలిసి మద్దతు లేఖను అందజేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేస్తారనే నమ్మకంతో మద్దతు ఇచ్చామని తెలిపారు. 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలనీ, కారుణ్య నియామకాలను చేపట్టాలనీ, ఆరోగ్య కార్డులు వచ్చేలా కృషి చేయాలని కోరారు. వాటిపై కొమరయ్య స్పష్టమైన హామీనిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ్ యాదవ్, రాష్ట్ర కన్వీనర్ ఇర్షాద్ అలీ, నాయకులు వరప్రసాద్, భాస్కర్, రమేష్, కుల్దీప్, ఇన్నారెడ్డి, ఆసీఫ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

ఎస్బీఐ భళా..



- తగ్గిన మొండి బాకీలు
- క్యూ3 లాభాల్లో 84 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అత్యంత ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 84.32 శాతం వృద్ధితో రూ.16,891.44 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,164 కోట్ల లాభాలు ఆర్జించింది. అదే సమయంలో రూ.39,816 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ3లో 4.09 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది.

2024 డిసెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు35 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 2.07 శాతానికి పరిమితమయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు 11 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.64 శాతం నుంచి 0.53 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన త్రైమాసికంలో మొండి బాకీల కోసం రూ.911 కోట్లు కేటాయించింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలం నాటి రూ.688 కోట్లతో పోల్చితే కేటాయింపులు పెరిగాయి. బ్యాంక్ మొత్తం ఆదాయం 8.69 శాతం వృద్ధితో రూ.1,28,467 కోట్లకు చేరింది. 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.1,18,192.68 కోట్ల ఆదాయం ఆర్జించింది.

రుణాలు రూ.40 లక్షల కోట్లు

గడిచిన క్యూ3లో రుణాల జారీలో ఎస్బీఐ 13.49 శాతం వృద్ధిని సాధించింది. దీంతో స్థూల రుణాల విలువ రూ.40 లక్షల కోట్ల మార్క్‌ను అధిగమించాయి. ఎస్ఎంఈ రుణాల జారీ 18.71 శాతం, వ్యవసాయ రుణాలు 15.31 శాతం, కార్పొరేటల్ రుణాలు 14.86 శాతం, రిటైల్ రుణాల్లో 11.65 శాతం చొప్పున పెరుగుదల నమోదయ్యింది. బ్యాంక్ డిపాజిట్లు 9.81 శాతం పెరిగాయి. అన్‌సెక్యూర్డ్ వ్యక్తిగత రుణాల జారీలో రెండంకెల వృద్ధి చోటు చేసుకుందని ఎస్బీఐ చైర్మెన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. మ్యూచువల్ ఫండ్ వ్యాపారం పోర్టుపోలియో రూ.10,000 కోట్ల నుంచి రూ.11,000 కోట్లకు మాత్రమే చేరిందన్నారు. ఈ పరిశ్రమలో కొంత ఒత్తిడి నెలకొందన్నారు.

ఎయిర్‌టెల్‌కు 'టారిఫ్'ల ఫలాలు



- క్యూ3 లాభాల్లో ఐదు రెట్ల వృద్ధి

న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కోలు గతేడాది జులైలో భారీగా పెంచిన టారిఫ్ ఛార్జీలు వాటి ఖజానాను కళకళలాడేలా చేస్తున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ 21 శాతం వరకు పెంచిన టారిఫ్‌లతో కంపెనీ లాభాలు బహుళ రెట్లు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో సంస్థ నికర లాభాలు ఐదు రెట్లు పెరిగి రూ.16,134.6 కోట్లకు ఎగిశాయి. 2023-24 ఇదే క్యూ3లో రూ.2,876.4 కోట్ల లాభాలు నమోదు చేసింది. దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు టెల్కోగా ఉన్న ఎయిర్‌టెల్ క్రితం క్యూ3లో 19 శాతం వృద్ధితో రూ.45,129.3 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.37,899 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. టారిఫ్‌ల పెంపునతో సగటు వినియోగదారుడి నుంచి రాబడి (ఎఆర్‌పీయూ) 17.78 శాతం వృద్ధితో రూ.245కి పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.208 ఎఆర్‌పీయూ నమోదయ్యింది. గురువారం బీఎస్ఈలో భారతీ ఎయిర్‌టెల్ షేర్ 2.47 శాతం తగ్గి రూ.1,619.55 వద్ద ముగిసింది.

ఎన్ఎండీసీకి రూ.1897 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ముడి ఇనుప ఖనిజ రంగంలోని ఎన్ఎండీసీ 2024 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 29 శాతం వృద్ధితో రూ.1,896.66 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,469.73 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.5,409 కోట్ల రెవెన్యూ ప్రకటించగా.. గడిచిన త్రైమాసికంలో 21 శాతం పెరుగుదలతో రూ.6,567.83 కోట్ల రెవెన్యూ సాధించింది. ముడి ఇనుప ఖనిజం అమ్మకాలు 20 శాతం పెరిగి రూ.6,434 కోట్లుగా, పెల్లెట్ విక్రయాలు రూ.169.13 కోట్లుగా నమోదయినట్టు ఆ సంస్థ తెలిపింది.

మార్కెట్లకు 'వడ్డీ రేట్ల' గుబులు

- రెండో రోజూ నష్టాలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో వడ్డీ రేట్ల గుబులు నెలకొంది. మూడు రోజుల ఆర్బీఐ ద్రైమాసిక ద్రవ్య పరపతి సమీక్షా నిర్ణయాలు శుక్రవారం వెలుపడనున్నాయి. వడ్డీ రేట్ల తగ్గింపునపై నెలకొన్న సందిగ్ధత నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో గురువారం సెషన్‌లోనూ బీఎస్ఈ సెన్సెక్స్ 213 పాయింట్లు కోల్పోయి 78,058కి తగ్గింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 74 పాయింట్లు తగ్గి 23,623 వద్ద ముగిసింది. దీంతో వరుసగా రెండో రోజూ స్టాక్స్ నష్టాలను చవి చూసినట్లయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ, ఐటీసీ షేర్లు అధికంగా నష్టాలు చవి చూసిన వాటిలో ఉన్నాయి. మరోవైపు అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

పాలసీదారులకు ఎల్ఐసీ హెచ్చరిక

- మోసపూరిత యాప్స్‌పై అప్రమత్తం



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ తన ఖాతాదారులను మోసపూరిత యాప్స్ అంశమై అప్రమత్తం చేసింది. ఫేక్ యాప్స్ భారీన పడి మోసపోవద్దని హెచ్చరించింది. ఎల్ఐసీ పేరుతో మోసపూరిత మొబైల్ అప్లికేషన్లు చెలామణి అవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. ఫేక్ యాప్స్‌ను నమ్మితే మోసపోతారని హెచ్చరించింది. అదే విధంగా వ్యక్తిగత సమాచారం, ఆర్థిక లావాదేవీలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొంది. సేవల కోసం తమ అధికారిక వెబ్‌సైట్ లేదా డిజిటల్ యాప్‌ను, వెబ్‌సైట్‌లో తమ గుర్తింపు కలిగిన గేట్‌వే సంస్థలను మాత్రమే ఉపయోగించాలని సూచించింది.

ఈటీఓ మోటార్స్‌తో ఫ్లిక్స్‌బస్ ఒప్పందం

- విజయవాడకు తొలి ఇవి బస్



నవ తెలంగాణ - హైదరాబాద్

ట్రావెల్ టెక్ లీడర్ అయినా ఫ్లిక్స్‌బస్ ఇండియా తాజాగా ఈటీఓ మోటార్స్‌తో భాగస్వామ్యం కుదర్చుకుంది. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు తమ మొదటి ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభిస్తున్నట్టు తెలిపింది.ఈవీ బస్సు కార్యకలాపాలను గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జర్మన్ రాయబార కార్యాలయంలోని ప్రతినిధి అలెగ్జాండర్ రెక్, థండర్ ప్లస్ సీఈఓ రాజీవ్ వైఎస్ఆర్, ఫ్లిక్స్‌బస్ ఇండియా ఎండీ సూర్య ఖురానా హాజరయ్యారు. ఈ సేవలు ప్రజల సుదూర పర్యావరణ అనుకూల ప్రయాణ అవసరాలను తీర్చుతాయని మంత్రి ప్రశంసించారు.

స్థానికమే టార్గెట్

(మొదటిపేజీ తరువాయి)



విమర్శించారు. వాటిని తిప్పి కొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. బీసీ కులగణనను శాస్త్రీయంగా చేపట్టామనీ, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ప్రతీ ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందనీ, దాన్ని అమలు చేసి చూపామని అన్నారు.

బీసీ సంఘాలను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోంది: మహేష్ కుమార్ గౌడ్

బీసీ జనాభాపై బీఆర్ఎస్ వాస్తవాలు తెలియక తప్పుడు ప్రచారం చేస్తోందని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీసీ సంఘాలను ఆపార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనపై రాహుల్‌గాంధీతో సూర్యాపేటలో బహిరంగ సభ, ఎస్సీ వర్గీకరణపై మెదక్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో మరోసభను నిర్వహిస్తామన్నారు. బీజేపీతో మాజీ మంత్రి కేటీఆర్ లోపాయకారి ఒప్పందం చేసుకునేందుకు ఢిల్లీకి పోతున్నారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసినట్టు తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామన్నారు.తమ పార్టీకి సంబంధించి ప్రత్యేకంగా ఎమ్మెల్యేల సమావేశం జరగలేదనీ, వారు కలిసి డిన్నర్ చేస్తే తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇతర సామాజిక తరగతులపై అనుచితంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. సమాధానం వచ్చాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రెండు మూడు రోజుల్లో పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఢిల్లీకి బయలుదేరిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు

బీసీ కులగణన, ఎస్సీ, వర్గీకరణ తదితరాంశాలపై సీఎల్పీలో చర్చించిన విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుగా గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు తదితరులు ఢిల్లీకి బయలుదేరారు. కొంత మంది ఎమ్మెల్యేలు కూడా వారివెంట ఉన్నారు.

ఆ పది మంది దూరం...

సీఎల్పీ సమావేశానికి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, సంజయ్‌కుమార్, కృష్ణమోహన్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరు కాలేదు. వారికి అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటంతో టెక్నికల్‌గా ఏ సమస్యా రాకుండా, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారు ఈ సమావేశానికి గైర్హాజరైనట్టు తెలిసింది. కాగా 56 మంది ఎమ్మెల్యేలు, తొమ్మిది మంది ఎమ్మెల్సీలు భేటీకి హాజరయ్యారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఫైళ్లతో సమావేశానికి హాజరయ్యారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఆయన వివరణ ఇచ్చారు.



వర్సిటీల్లో యూజీసీ జోక్యం తగదు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవడం లాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాల ఆర్థిక అవసరాలు తీర్చేందుకే యూజీసీ ఏర్పడింది గానీ, యూనివర్సిటీలను ఆదేశించేందుకు వాటిపై నిర్ణయాలు చేసేందుకు కాదని వివరించారు. వైస్ ఛాన్సలర్లు యూనివర్సిటీలో భాగం కాదని, అలాంటప్పుడు యూనివర్సిటీల్లో సబార్డినేట్ల కోసం ఏర్పడిన యూజీసీ వీసీల నియామక ప్రక్రియపై ఏ విధంగా సిఫారసు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. సబార్డినేట్ లెజిస్లేషన్‌కు సంబంధించి రాజ్యాంగంలో పరిమితులు ఉన్నాయని వివరించారు. ఛాన్సలర్లు, వైస్ ఛాన్సలర్లు యూనివర్సిటీలో భాగం కాదని, వారు అధికారులు మాత్రమేనని తెలిపారు. దేశంలో 1,800 యూనివర్సిటీలు ఉండగా, వీటి నుంచి ప్రతి ఏటా 3.5 మిలియన్ల మంది గ్రాడ్యుయేట్లు బయటికి వస్తున్నారని తెలిపారు. దీన్ని పెట్టుకుని యూజీసీ మార్గదర్శకాలను తీవ్రమైన సమస్యగా గమనించాలన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో స్వేచ్ఛ ఉండాలనీ, యూజీసీ జోక్యం తగ్గాలని డిమాండ్ చేశారు. యూజీసీ కేవలం గ్రాంట్స్ ఇవ్వడానికి మాత్రమే పరిమితం కావాలనీ, కానీ ప్రస్తుతం అది యూనివర్సిటీల్లో జోక్యం చేసుకుంటుందని విమర్శించారు. అది ఎందుకు పాలసీలను మారుస్తోందని ప్రశ్నించారు. గవర్నర్లు కేంద్ర రాజకీయాలకు అనుగుణంగా పని చేస్తారనీ, అలాంటప్పుడు వీసీల నియామకాన్ని గవర్నర్లకు అప్పగించడమేంటని నిలదీశారు. ఏ దేశంలోనైనా, ఎవరైనా ఎప్పటికప్పుడు విద్యార్హతలను పెంచుతారనీ, వీసీల నియామక అర్హతను తగ్గించడమేంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విశ్వవిద్యాలయాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించారు. ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండ రామ్ మాట్లాడుతూ యూజీసీ మార్గదర్శకాలను విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తికి గొడ్డలిపెట్టుగా అభివర్ణించారు. దాన్ని కాపాడాల్సిన యూజీసీనే విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బకొట్టేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. ఒక రాజకీయ పార్టీ అభిప్రాయాల మేరకే కేంద్ర విశ్వవి ద్యాలయాల్లో నియామకాలు జరుగుతున్నాయనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమ వుతున్నాయని విమర్శించారు.ప్రొఫెసర్ శాంతా సిన్హా మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల నుంచి వస్తున్న మేధావి వర్గంతో ప్రభుత్వం ఇబ్బంది పడుతోందనీ, అందుకే ఆ వర్గం లేకుండా చేసేందుకు యూజీసీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. యూజీసీ చట్టాలు చేయదనీ, కానీ ఇలా మార్గదర్శకాలు విశ్వవిద్యాలయాలపై రుద్దడమేంటని ప్రశ్నించారు.

వీటిని అమలు చేస్తే..ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, అఘోరాలే వీసీలు : -ఆకునూరి మురళి హెచ్చరిక

తెలంగాణ విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ యూజీసీ మార్గదర్శకాలను అమలు చేస్తే భవిష్యత్‌లో రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, అఘోరాలు కూడా వీసీలుగా మారే ప్రమాదం ఉన్నదన్నారు. కేంద్రం యూజీసీ ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలపై దాడి చేస్తోందని మండిపడ్డారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సీబీఐ, ఈడీ ఎన్నికల కమిషన్ సంస్థల తరహాలోనే యూజీసీని కూడా కేంద్రం తన రాజకీయాలకు వాడుకుంటోందని ఆరోపించారు. త్వరలోనే నూతన జాతీయ విద్యా విధానంపై కూడా మేధావులతో సదస్సు నిర్వహిస్తామని సదస్సులో ఒకరు వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

యూజీసీ ముసాయిదా నిబంధనలకు నెల గడువు మాత్రమే ఉండటంతో ముందుగా ఆ సదస్సును నిర్వహించి నట్టు వివరణ ఇచ్చారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ పద్మజాషా, ప్రొఫెసర్ తిరుపతిరావు తదితరులు మాట్లాడారు.

18 వైద్య కళాశాలలకు షోకాజ్ నోటీసులు

జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి నాలుగు కాలేజీలు

ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించకపోవడంపై యూజీసీ సీరియస్



న్యూఢిల్లీ: ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించని వైద్య కళాశాలలపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సీరియస్ అయ్యింది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా 18 వైద్య కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ జాబితాలో ఏపీ, బీహార్ నుంచి మూడు చొప్పున కాలేజీలు ఉండగా.. ఢిల్లీ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి నుంచి రెండేసి, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ నుంచి ఒక్కో కాలేజీ చొప్పున ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ఏపీ నుంచి ఆంధ్రా మెడికల్ కాలేజ్ (విశాఖ) గుంటూరు మెడికల్ కాలేజ్, కర్నూలు మెడికల్ కాలేజ్ ఉండగా.. తెలంగాణ నుంచి ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఉండటం గమనార్హం.

కాలేజీల్లో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేసేందుకు యాంటీ ర్యాగింగ్ రెగ్యులేషన్స్- 2009 నిర్దేశించిన తప్పనిసరి అంశాలను ఈ కళాశాలలు పాటించలేదని యూజీసీ కార్యదర్శి మనీశ్ జోషి తెలిపారు. మరీ ముఖ్యంగా ఈ నిబంధనల ప్రకారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి యాంటీ ర్యాగింగ్ డిక్లరేషన్‌ను పొందడంలో విఫలమైనట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా సరైన కారణాలను, లోపాల్ని సరిదిద్దేందుకు తీసుకొనే చర్యల్ని వివరిస్తూ లిఖితపూర్వక వివరణ పంపాలని ఆదేశించినట్టు తెలిపారు. నిర్దేశిత గడువులోగా సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

రేపు హెచ్ఎంఏ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్

నవతెలంగాణ-హైదరాబాద్

ఫిబ్రవరి 8న డైమాండ్ జూబ్లీ 'లీడర్‌షిప్' కాన్‌క్లేవ్‌ను నిర్వహించనున్నట్లు హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) తెలిపింది. దీనికి అపోలో గ్రూప్, సైయంట్, ఐటీసీ, హనీవెల్, జాగ్గిల్, మారుత్ డ్రోన్స్, ఐఎస్‌బీ వంటి అగ్రశ్రేణి కార్పొరేట్‌ల నాయకులు పాల్గొంటారని హెచ్ఎంఏ అధ్యక్షులు చంద్ర శేఖర్ పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి హాజరవు తారన్నారు. హెచ్ఎంఏ 60 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ కాన్‌క్లేవ్‌లో పరిశ్రమ నిపుణులు, తయారీ దారుల అనుభవాలు సహా కొత్త ఆవిష్కరణలపై చర్చించనున్నామన్నారు.

ఎంఎస్ఎ గ్రూప్ తొలి టీవీఎస్ డీలర్‌షిప్ ఏర్పాటు

హైదరాబాద్ : ఆటోమోటివ్ రంగంలో 1915 నుంచి కార్యకలాపాలు కలిగిన ఎంఎస్ఎ గ్రూప్ హైదరాబాద్‌లో తమ తొలి టీవీఎస్ షోరూను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. లక్డీకాపూల్ సమీపంలోని ఈ షోరూంలో అమ్మకాలు, సర్వీసు, విడిభాగాల సేవలు అందుబాటులో ఉంటాయని ఎంఎస్ఎ గ్రూప్ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో టీవీఎస్ మోటార్ ఉన్నతాధికారులు కేంద్రాక్ జోషి, విశాల్ విక్రమ్ సింగ్, వరుణ్ గుప్తా పాల్గొన్నారు.

నేటి నుంచి 'కిసాన్ 2025' ఎక్స్‌పో

నవ తెలంగాణ - హైదరాబాద్

తెలంగాణలోనే అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన 'కిసాన్ అగ్రి షో 2025'ను శుక్రవారం నుంచి హైదరాబాద్‌లోని హైటెక్స్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ 3వ ఎడిషన్ కిసాన్ అగ్రి షోను వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించనున్నారని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 9 వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనకు రాష్ట్ర వ్యాప్తంగా 30వేల పైగా సందర్శకులు రావొచ్చని అంచనా వేశారు. ఇందులో భాగంగా వ్యవసాయ రంగానికి చెందిన నిపుణులు, మార్గదర్శకులు, రైతులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శన సిద్ధంగా ఉందన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

ప్రభుత్వానికి ఆర్టీసీ జేఏసీ హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) ప్రభుత్వాన్ని హెచ్చరించింది. గురువారం హైదరాబాద్‌లోని సెంట్రల్ బస్టాండ్ ఆవరణలో సమ్మె కరపత్రాన్ని జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మెన్ ఎం థామస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 27న ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చామనీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం ఆర్టీసి కార్మికుల విషయంలో తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమ్మె నోటీస్‌పై సర్కార్ స్పందించకుంటే లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమ్మె విజయవంతానికి జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని డిపోల వారీగా పర్యటించి కార్మిక వర్గాన్ని సమ్మెకు సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోశాధికారి యాదయ్య, నాయకులు శ్రీనివాస్, రాములు, భయ్యన్న, జీపీఆర్‌రెడ్డి, ఆర్ఎన్‌రెడ్డి ముత్యాలు, సునీత, మానస, రవీందర్, సాయిలు, కిరణ్ బిక్షపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ కొనుగోళ్లలో రూ.వెయ్యి కోట్లు ఆదా

గురువారం 17 వేల మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు

తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత ఏడాది కాలంలో విద్యుత్ కొనుగోళ్లలో రూ.982.66 కోట్లు ఆదా చేసినట్టు తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ట్రాన్స్‌కో) తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 2023 నుంచి జనవరి 2025 వరకు ఈ మొత్తాన్ని ఆదా చేసినట్టు వివరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే గురువారం విద్యుత్ వినియోగం 1,7000 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌కు చేరుకుందని తెలిపారు. గతేడాది మార్చి 3న 15,623 మెగావాట్ల డిమాండ్‌ను అధిగమించి రికార్డు సృష్టించినట్టు తెలిపారు. విద్యుత్ సరఫరా సంస్థలు డిమాండ్‌కు తగ్గట్టుగా గత పద్నాలుగు నెలలుగా వ్యవసాయం, పరిశ్రమలు, గృహలతో పాటు అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను కోతలు లేకుండా అందించినట్టు వివరించారు. రాబోయే వేసవిలో ఇంతకంటే కంటే ఎక్కువ డిమాండ్‌ను తీర్చేందుకు పంపిణీ సంస్థలు చర్యలు చేపట్టినట్టు వివరించారు.

పదవీ కాలమంతా

ఉపాధ్యాయ, అధ్యాపకుల కోసమే..

ప్రభుత్వ విద్యాలయాల అభివృద్ధికి ఒత్తిడి | ఖాళీల భర్తీకి వినతులు

అన్ని వర్గాల సమస్యలపై మండలిలో వినిపించిన గళం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నేడు నర్సిరెడ్డి నామినేషన్


(ఫైల్)

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠికి నామినేషన్ పత్రాలు అందించనున్నారు. అంతకుముందు క్లాక్ టవర్ నుండి కలెక్టరేట్ వరకు 2000 మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు అనంతరం సభ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. దీనికోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 2019లో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల మద్దతుతో ఎమ్మెల్సీగా ఎన్నికైన అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆనాటి నుండి ఉపాధ్యాయ అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పనిచేస్తూ వచ్చారు. తనకు వచ్చిన చిన్న అవకాశాన్ని కూడా జారవిడువకుండా ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసమే గళమెత్తి ఉద్యమించారు. తనకు వచ్చిన ఎమ్మెల్సీ పదవిని నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేసే ప్రజా ప్రతినిధులకే ఆదర్శంగా నిలిచారన్న పేరు ఉంది. తన పదవి కాలంలో వచ్చిన సిడిపి గ్రాంటు తొమ్మిది కోట్లు మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల అభివద్ధికి ఖర్చు పెట్టారు. విద్యారంగం తో పాటు వివిధ రంగాల సమస్యలపై మండలి లో తన గొంతును వినిపించారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం నల్గొండ నుండి ప్రజాభవన్ వరకు నాలుగు రోజులపాటు నడకయాత్ర చేసి ప్రభుత్వం పై ఒత్తిడి ఇచ్చారు. తనకొచ్చే వేతనము, అలవెన్సు ప్రయాణాలు ఇత్యాది ఖర్చులు పోను మిగులు మొత్తం పూర్తిగా ఉద్యమ అవసరాల నిమిత్తం రాష్ట్ర, జిల్లా సంఘాలకు కేటాయిస్తున్నారు. ప్రభుత్వ విద్యా రంగం కుంటుబడడానికి పాలకుల విధానాలే కారణమని నొక్కి చెప్పి, తల్లిదండ్రులను ఆలోచింపచేసే సూచనలు చేసేవారు. మండలి సమావేశాలకు ఏనాడూ గైర్హాజరు కాకుండా తన పదవి కాలం అంతా లభించిన సమయాన్ని ఉపయోగించుకుని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ఉపాధ్యా, అధ్యాపకులల్లో మంచి పేరు సంపాదించుకున్నారు.

సాధించిన విజయాలు....!

టీఎస్ యుటిఎఫ్, యుఎస్పిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యోగ తదితర ప్రజా సంఘాలు చేపట్టిన పోరాటాలకు మద్దతుగా నిలిచారు. కేజీబీవీ యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు వేసే సెలవులతో సహా 12 నెలలు జీతం వచ్చేలా చేయడంలో కృషి చేశారు తెలంగాణ మొదటి పిఆర్సిని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింప చేయించారు 180 రోజులు ప్రసూతి సెలవులను సాధించడంలోనూ ఎంతో కృషి చేశారు. బేసిక్ పే సాధన కోసం కృషి చేస్తూనే, గత పది సంవత్సరాలుగా మోడల్ స్కూల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారు. ఐదు యాజమాన్యాల గురుకుల పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు నూతన నియమాకాలకు ముందుగానే బదిలీలు, పదోన్నతులు జరిగేలా కృషి చేశారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయులకు శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని కేర్ టేకర్ల ను నియమించి ఉపాధ్యాయుల పై పని భారం తగ్గించాలని, ఇటీవల సవరించిన అసంబద్ధమైన టైం టేబుల్ సవరించాలని, అనేక పర్యాయలు ప్రాతినిధ్యం చేయడంతో పాటు వారి పోరాటానికి అండగా నిలిచారు. ఎయిడెడ్ టీచర్లకు సకాలంలో వేతనాలు మంజూరు కోసం నిరంతరం పాటుపడుతున్నారు గిరిజన సంక్షేమ శాఖలో కూడా బదిలీలు, ప్రమోషన్లు జరిపించడంతోపాటు పండిట్ పీఈటి, పోస్టుల అప్గ్రేడేషన్, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు నూతన ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయించారు. సిఆర్టి లకు 12 నెలల వేతనం సాధించడంలో విజయం సాధించారు వారికి మినిమం టైం స్కేల్ సాధించడానికి కషి చేస్తున్నారు. బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల విషయంలో రెండు సందర్భాల్లో ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ పాఠశాలల గమనం గమ్యం అని పేరుతో నియోజకవర్గంలోని అన్ని జిల్లా కేంద్రాలలో చర్చాగోష్టులు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచడానికి కృషి చేశారు.

ఐదు నామినేషన్లు దాఖలు

ఈనెల 3 నుంచి నామినేషన్ స్వీకరణ ప్రారంభించగా ఇప్పటివరకు ఐదు నామినేషన్ దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఈలా త్రిపాఠి తెలిపారు శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు అదేవిధంగా బిజెపి బలపరిచిన తపస్ (టిపియూఎస్) నుండి సర్వోత్తమ రెడ్డితో పాటు మరికొందరు నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాం

ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను ప్రచారాన్ని ముమ్మరం చేశాం. ఇప్పటికే ఓటర్లను వ్యక్తిగతంగా రెండుసార్లు కలిసి ఓట్లను అభ్యర్థించాం. ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులను అధ్యాపకులను వ్యక్తిగతంగా కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్నాం. ఓటర్ల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గుణ గుణాలను శక్తి సామర్థ్యాలను ఉపాధ్యాయ అధ్యాపకులు చర్చించుకుంటున్నారు. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన నర్సిరెడ్డికి ఉపాధ్యాయ, అధ్యాపకులు మద్దతు తెలుపుతున్నారు. ఈ నియోజకవర్గం లో యుటిఎఫ్ కు బలమైన నాయకత్వం ఉండడంతో పాటు అన్ని మండలాల్లో కమిటీలు ఉండడం మా అభ్యర్థి గెలుపుకు ఉపయోగపడుతుంది.

- బక్కా శ్రీనివాస్ చారి
(జిల్లా అధ్యక్షులు టీఎస్ యూటీఎఫ్)

తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీస్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీసీ కులగణనకు సంబంధించి కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బీసీల మనోభావాలు దెబ్బతినేలా కులగణన నివేదికను తగలబెట్టినందుకు, ఆయనపై అనేక ఫిర్యాదులు వచ్చాయని క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ జి చిన్నారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ కులగణన నివేదికను తగలబెట్టడం, ఏఐసీసీ అగ్రనేత, ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినాయకత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా మీడియాలో పరుష పదజాలం ఉపయోగించడం, పార్టీ ప్రయోజనాలను పక్కన పెట్టి వ్యక్తిగత ఎజెండా నెరవేర్చేందుకు నవీన్ ప్రయత్నిస్తున్నారని నోటీసులో పేర్కొన్నారు. ఈనెల 12లోగా షోకాజ్ నోటీసులకు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. పార్టీ నిబంధనల మేరకు వివరణ ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య

ఆ కుటుంబానికి న్యాయం చేస్తాం : జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి


(ఫైల్)

నవతెలంగాణ- బాలానగర్

బాలికల గురుకుల వసతి గృహంలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని బాలికల గురుకుల వసతి గృహంలో గురువారం జరిగింది. ఎస్ఐ లేనిన్ గౌడ్, రూరల్ సీఐ నాగార్జునగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని చుక్కనపల్లి గ్రామానికి చెందిన రమేష్ - రజిత కుమార్తె ఆరాధ్య(16). ఆమె గురుకుల బాలానగర్ బాలికల గురుకుల పాఠశాలలో నాలుగు సంవత్సరాలుగా చదువుతోంది. ప్రస్తుతం పదో తరగతి చదువుతోంది. ఈ క్రమంలో ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో పాఠశాలలో ఉరేసుకుని ఆత్మహత్య చేసు కుంది. తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఆమె మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలిక ఆత్మహత్యపై అన్ని రకాలుగా విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి అన్నారు. అనంతరం పాఠశాలను జిల్లా అధికారులు పరిశీలించారు. బాలిక కుటుంబానికి నాగర్‌ర్నూల్ జిల్లాలో ఉద్యోగం, ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా, బాలిక కుటుంబానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనంతరెడ్డి తక్షణమే తమ కార్యకర్తల ద్వారా రూ.50 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ చైర్మెన్ తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులున్నారు.

ప్రయివేటీకరణకు ఆజ్యం

- విద్యపై రాష్ట్రాల నియంత్రణకు అడ్డుకట్ట
- యూనివర్సిటీలపై 'షట్‌డౌన్' కత్తి
- హెచ్ఈసీఐ బిల్లుపై పార్లమెంటరీ ప్యానెల్

న్యూఢిల్లీ : మోడీ సర్కారు ప్రతిపాదించిన భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఈసీఐ-హెకీ) బిల్లుపై పార్లమెంటరీ ప్యానెల్ ఆందోళనను వ్యక్తం చేసింది. ఈ బిల్లు.. విద్యపై రాష్ట్రాల నియంత్రణను తొలగిస్తుందనీ, ప్రయివేటీకరణకు ఆజ్యం పోస్తుందని వివరించింది. ఈ మేరకు డీమ్డ్, ప్రయివేటు విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాల సమీక్ష, అక్రిడిటేషన్ ప్రక్రియ, పరిశోధన, పరీక్ష సంస్కరణలు, విద్యా వాతావరణంపై విద్యకు సంబంధించి రాజ్యసభలో తన నివేదికను పార్లమెంటరీ ప్యానెల్ సమర్పించింది. దేశంలో మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల కొరతను పేర్కొంటూ సంస్థలను మూసివేయటానికి అధికారం కలిగి ఉన్న 'హెచ్ఈసీఐ'ను ఏర్పాటు చేయాలని విద్యా మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన విషయం విదితమే.కాంగ్రెస్ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ నేతృత్వంలోని విద్యపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన నివేదికను సమర్పించింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ), ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏఐసీటీఈ), నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) స్థానంలో హెచ్ఈసీఐని ఒకే నియంత్రణ సంస్థగా సృష్టించే పురోగతిని నివేదిక పరిశీలించింది. "ప్రతిపాదిత హెచ్ఈసీఐ బిల్లు గణనీయమైన అధికారాలను కలిగి ఉంటుంది. ఇందులో డిగ్రీ ప్రదానం చేసే అధికారాన్ని మంజూరు చేయటం, ప్రమాణాలను పాటించటంలో విఫలమైన సంస్థలను మూసివేయటం వంటివి ఉంటాయి. ఇది రాష్ట్ర నియంత్రణను తొలగిస్తుంది. మౌలిక సదుపాయాలు లేదా అధ్యాపకుల కొరతతో బాధపడుతున్న గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థలను మూసివేయటానికి దారి తీస్తుంది. ఇది, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరోక్షంగా ప్రయివేటీకరణకు ఆజ్యం పోస్తుంది" అని వివరించింది. ఏకీకృత నియంత్రణ సంస్థకు సంబంధించి అన్ని రాష్ట్రాలకూ తగిన ప్రాతినిథ్యం ఉండేలా విద్యా మంత్రిత్వ శాఖ నిర్ధారించాలనీ, అదనపు కేంద్రీకరణ ఉండొద్దని ప్యానెల్ సూచించింది. 90 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులను విద్యావంతులను చేసే రాష్ట్ర విశ్వవిద్యాలయాలు జాతీయ, రాష్ట్ర స్థాయి నిబంధనల మధ్య ఎలా చిక్కుకున్నాయో కమిటీ నొక్కి చెప్పింది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయుల నియామకం అంశంలో యూజీసీ ముసాయిదా నిబంధనలపై ఆరు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల విద్యా మంత్రులు ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం విదితమే. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలలో వైస్-ఛాన్సలర్ల(వీసీ) నియామకంలో రాష్ట్రాలకు కీలక పాత్రను అప్పగించాలని వారు కేంద్రాన్ని, యూజీసీని కోరారు. ఈ మేరకు తెలంగాణ, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, జార్ఖండ్ మంత్రులు బెంగళూరులో సమావేశమై.. సహకార సమాఖ్యవాదం స్ఫూర్తితో రాష్ట్రాల సహకారంతో నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలనీ, నియమాలను రూపొందించాలని డిమాండ్ చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

సంచారజాతి కుటుంబంపై దాడి

- వీడీసీ పేరుతో ట్రాక్టర్‌తో ఇల్లు నేలమట్టం
- మహిళలు, చిన్న పిల్లలకు గాయాలు
- నిజామాబాద్ జిల్లా నల్లవెల్లిలో ఘటన
- సంచార ఓడ్ కుల జిల్లా కమిటీ పరామర్శ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో వీడీసీ పేరుతో కొందరు సంచార ఓడ్ సామాజిక తరగతికి చెందిన కుటుంబంపై దాడిచేసి ట్రాక్టర్‌తో ఇంటిని కూల్చేశారు. వారిని భయభ్రాంతులకు గురి చేశారు. గ్రామానికి చెందిన సాంబారి మురళి సొంత స్థలానికి దారి కావాలని వీడీసీ సభ్యులైన పూదరి మనోహర్, తాళ్ల సాయిలు, ఆగ్గు జలంధర్, బండారి దామోదర్ తదితరులతో కలిసి బ్లేడ్ ట్రాక్టర్‌తో సంచార జాతివారి రేకుల ఇంటిని కూల్చేశారు. తమ ఇంటిని ఎందుకు కూల్చుతున్నారని అడ్డు వచ్చిన చవాన్ లక్ష్మిపై గొంతు నులిమి దాడి చేయగా.. బట్టలు చినిగిపోయాయి. స్పృహ కోల్పోయింది. తాళిబొట్టు తెగిపోయింది. 'పూటకు దిక్కులేని బతకడానికి వచ్చిన వారితో మాటలేంది..?, గాడుదుల లం...లు, లం.. కొడుకులు.. చంపేసినా అడిగే దిక్కు ఉండదు..' అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధితురాలు చవాన్ లక్ష్మి వాపోయింది.

బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి

దాడి విషయం తెలుసుకున్న ఓడ్ కుల జిల్లా కమిటీ సభ్యులు గురువారం నల్లవెల్లి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఈ ఘటనపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకొని సంచార కుటుంబానికి రక్షణ కల్పించాలని ఓడ్ కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్ డిమాండ్ చేశారు. గ్రామంలో 35 సంవత్సరాల నుంచి కూలీ పనులు చేసుకుని జీవిస్తున్న సంచార కుటుంబంపై వీడీసీ పేరుతో కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం ఇంటిని కూల్చడం సరికాదన్నారు. అంతేకాక మహిళపై ఇష్టారాజ్యంగా దాడి చేసి అవమానించడమే కాక రెండేండ్ల బాలుడికి సైతం గాయాలయ్యేలా దౌర్జన్యం చేసిన వీడీసీ సభ్యులపై, సహకరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖ వెంటనే స్పందించి ఈ ఘటనకు పాల్పడిన వారిని అరెస్టు చేసి ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని, లేకుంటే ఓడ్ కుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్, కలెక్టర్, మానవ హక్కుల కమిషన్, జాతీయ సంచార జాతుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి జాదవ్ రాజు, ఉపాధ్యక్షులు జాదవ్ నారాయణ, కార్యదర్శి సాలూంకే సుధీర్, సంబాజీ, లక్ష్మణ్, మాదు, రామ్‌దాస్ తదితరులున్నారు.

2 గంటల్లోనే 16 మంది ఆప్ అభ్యర్థులకు ఫోన్లు..

- బీజేపీపై కేజ్రీవాల్ ఆరోపణలు

న్యూఢిల్లీ: మరో రెండు రోజుల్లో ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. చాలావరకు సర్వేలు బీజేపీకే అధికారం దక్కనున్నదని తేల్చాయి. అయితే సర్వేలు మారిన ఘటనలు లేకపోలేదు. తాజా పరిణామాల నడుమ ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కాషాయ పార్టీపై విరుచుకుపడ్డారు. ఆప్ అభ్యర్థులకు గాలం వేసేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. సర్వేలన్నీ ఆ పార్టీకే అనుకూలంగా ఉంటే.. ఆప్ నేతలను సంప్రదించాల్సిన అవసరం ఏముందని 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు.



"దూషణల పార్టీకి 55కు పైగా సీట్లు వస్తాయని కొన్ని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. అయితే.. గత రెండు గంటల్లోనే మా పార్టీకి చెందిన 16 మంది అభ్యర్థులకు ఫోన్లు వచ్చాయి. ఆప్‌ను వీడి బీజేపీలో చేరితే మంత్రి పదవి ఇస్తామని, రూ.15 కోట్ల చొప్పున ఇస్తామని ఆఫర్ చేశారు. ఆ పార్టీకే 55కుపైగా సీట్లు వస్తుంటే.. మా అభ్యర్థులకు ఫోన్లు చేయాల్సిన అవసరం ఏముంది? దీన్నిబట్టి చూస్తే.. నకిలీ సర్వేలు నిర్వహించారని స్పష్టమవుతోంది. కొంతమంది అభ్యర్థులను లాక్కునే ఉద్దేశంతోనే ఇటువంటి వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఏదేమైనా మావాళ్లు ఒక్కరూ అమ్ముడుపోరు" అని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు.

అంతకుముందు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఇదే విధమైన ఆరోపణలు చేశారు. తమ పార్టీని చీల్చేందుకు బీజేపీ యత్నిస్తోందన్నారు. అటువంటి ఫోన్ కాల్స్‌ను రికార్డు చేయాలని, ఒకవేళ నేరుగా భేటీ అయితే సీక్రెట్ కెమెరాలతో చిత్రీకరించాలని తమ నేతలకు సూచించామన్నారు. ఇదిలా ఉండగా.. ఢిల్లీలో 5న పోలింగ్ పూర్తికాగా.. 8న ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పెండింగ్ బిల్లుల ఆమోదానికి మూడేండ్లెందుకు?

- తమిళనాడు గవర్నర్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను నిలిపివేయడంపై అసహనం వ్యక్తంచేసింది. బిల్లుల ఆమోదానికి మూడేండ్లు ఎందుకు పట్టిందని ప్రశ్నించింది. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం మధ్య పెండింగ్ బిల్లులపై కొన్నేండ్లుగా వివాదం కొనసాగుతున్నది. అసెంబ్లీ ఆమోదించిన పలు బిల్లులను గవర్నర్ క్లియర్ చేయకపోవడంపై 2023లో తొలిసారి సుప్రీంకోర్టును రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రయించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం కోసం పది బిల్లులను పంపి వాటిని పెండింగ్‌లో ఉంచడంపై మండిపడింది.



కాగా, తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన తాజా పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించింది. బిల్లును తిరిగి పంపేందుకు గవర్నర్ కారణాలు చెప్పకూడదా? అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లును రాష్ట్రపతికి గవర్నర్ పంపవచ్చా? గవర్నర్ అన్ని రకాల బిల్లులను రాష్ట్రపతికి పంపవచ్చా? గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితిని నిర్ణయించవచ్చా? అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదం ఇవ్వాల్సిన అవసరం ఉందా? రాష్ట్రపతి నుంచి ఏమి ఆశించాలి? అని ప్రశ్నలు అడిగింది. శుక్రవారం నాటి విచారణలో ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని పేర్కొంది.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 18 నామినేషన్లు

నవతెలంగాణ - కరీంనగర్/నల్లగొండ ప్రతినిధులు

మెదక్- నిజామాబాద్- కరీంనగర్- ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం 15 నామినేషన్లు దాఖలయ్యాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 12మంది, టీచర్స్ ఎమ్మెల్సీకి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు. గురువారం నాటికి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు కలిపి మొత్తం 28 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో 21 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి, ఏడుగురు టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.

నల్లగొండలో మూడు నామినేషన్లు

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు గురువారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు నల్లగొండ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం నామినేషన్లు వేసిన వారిలో ప్రజావాణి పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా అర్వ స్వాతి, చాలిక చంద్రశేఖర్లు చెరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఉన్నారు.

ఖరీదుదారుల నిలువుదోపిడీ

నష్టపోతున్న మిర్చిరైతులు

- క్వింటా రూ.25వేలకు కొనుగోలు చేయాలి : రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్
- ఎనుమాముల మార్కెట్‌లో నాయకులను అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మార్కెట్ అధికారులు, ఖరీదుదారులు కుమ్మక్కై మిర్చి రైతులను నిలువునా దోచుకుంటున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు గురువారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చి యార్డును సందర్శించారు. రైతులతో మాట్లాడి ధరల వివరాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ.. మిర్చి సాగు చేస్తున్న రైతులకు సరైన ధర లేదని, భవిష్యత్‌లో మంచి ధర వస్తుందన్న ఆశ లేకపోవడంతో తక్కువ ధరకే అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా మిర్చిని రూ.25వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి సాగులో తామరపురుగు, తెగుళ్ల తీవ్ర నష్టం చేస్తుంటే మరోవైపు ధరలు పడిపోవడం రైతులను అప్పుల్లోకి నెడుతోందని అన్నారు. గతేడాది రూ.25వేల ధర పలికిన క్వింటా మిర్చి.. ప్రస్తుతం రూ.10 నుంచి రూ.13వేలే ఉండటంతో రైతులపై అప్పుల భారం పెరిగిందని తెలిపారు.



తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఇసంపల్లి బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మిర్చి సాగు 4 లక్షలా 50వేల ఎకరాల విస్తీర్ణం నుంచి 2లక్షలా 34వేల ఎకరాల విస్తీర్ణానికి పడిపోయిందన్నారు. అందులో 40శాతం పంట తెగులుతో దెబ్బతిన్నగా, 60శాతం పంట విస్తీర్ణంలో దిగుబడి వచ్చినా కనీసం మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరానికి 25 నుంచి 30 క్వింటాళ్ల రావాల్సిన దిగుబడి.. ప్రస్తుతం 15 నుంచి 20 క్వింటాళ్ల మాత్రమే వస్తోందని చెప్పారు. అంతర్జాతీయ ఎగుమతి లేదనే పేరుతో రెండు సంవత్సరాలుగా పండిన పంట కోల్డ్ స్టోరేజ్‌లలో మూలుగుతోందన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదేనన్నారు. అనంతరం రైతు సంఘం నాయకులు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మలను కలిసి మార్కెట్ సమస్యలపై, మిర్చి ధరలపై చర్చించారు.

అడ్డుకున్న పోలీసులు

ఎనుమాముల మార్కెట్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రైతు సంఘం నాయకులను పోలీసులు గేట్ వద్ద అడ్డుకున్నారు. అనుమతి తీసుకుని మార్కెట్‌లోకి వెళ్లాలనడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది. ఒకానొక దశలో పోలీసులకు, నాయకులకు మధ్య తోపులాట జరిగింది. చివరికి ఎనుమాముల సీఐ రాఘవేందర్ జోక్యం చేసుకొని మార్కెట్ సందర్శనకు రైతు సంఘం నాయకులను అనుమతించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, నాయకులు చల్లా నరసింహారెడ్డి, కొంగర నరసింహస్వామి, కడెం రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

మార్చి 12 నుంచి ఎడ్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ

- సమర్పణకు తుది గడువు మే 13
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సులో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్ నోటిఫికేషన్ వచ్చేనెల పదో తేదీన విడుదల కానుంది. గురువారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఎడ్‌సెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఈ పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, కేయూ వీసీ, ఎడ్‌సెట్ చైర్మెన్ కె ప్రతాప్‌రెడ్డి, ఎడ్‌సెట్ కన్వీనర్ బి వెంకట్రామ్‌రెడ్డితోపాటు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎడ్‌సెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.వచ్చేనెల 12వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో ఎడ్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని కన్వీనర్ బి వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు మే 13వ తేదీ వరకు అవకాశముందని పేర్కొన్నారు. జూన్ ఒకటిన ఎడ్‌సెట్ రాతపరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని తెలిపారు.

గ్రామీణాభివృద్ధి శాఖలో 6881 ఉద్యోగాల భర్తీ అసత్యం

- మోసపూరిత ప్రకటనలు నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దు : సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య దేవరాజన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రిక్రియేషన్ మిషన్ కింద ఉద్యోగాల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఓ దినపత్రికలో వచ్చిన ప్రకటన అసత్యమైనదనీ, మోసపూరితమైనదని గ్రామీణ పేదరికి నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య దేవరాజన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖలో 6881 పోస్టులు భర్తీ చేస్తున్నామనీ, ప్రతి దరఖాస్తుకు రూ.399 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్న ఆ ప్రకటన బూటకమని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారుల సమాచారం మేరకు అలాంటి సంస్థగానీ, విభాగంగానీ తమ శాఖ పరిధిలో లేదని స్పష్టం చేశారు. అది నిరుద్యోగులకు టోకరా వేసే సంస్థ అని పేర్కొన్నారు. అలాంటి మోసపూరితపు ప్రకటనలు చూసి నిరుద్యోగులెవ్వరూ మోసపోవద్దని సూచించారు.

దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పై ఆరా

- పనితీరుపై వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సంతృప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్ డివిజన్ చేపట్టిన అభివృద్ధి పనులపై వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. గురువారం హైదరాబాద్‌లో 71వ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ (డీఆర్ యూసీసీ) సమావేశం హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ అధ్యక్షతన నిర్వహించారు. హైదరాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.ఏ.రెహమాన్ 12 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఏడాది జనవరి వరకు వరకు హైదరాబాద్ డివిజన్ సాధించిన విజయాలను, అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద ఎంపిక చేయబడిన స్టేషన్లలో పురోగతిలో ఉన్న పనులను వివరించారు. నూతన రైళ్లను ప్రవేశపెట్టడం, వివిధ రైళ్లకు అదనపు స్టాప్‌ల ఏర్పాటు, ప్రత్యేక రైళ్ల నడపడం, ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ, వివిధ స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించి లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు తదితర వాటి గురించి కమిటీ సభ్యులు పలు విజ్ఞప్తులను సమర్పించారు.

మార్చి 15 నుంచి పీఈసెట్ దరఖాస్తుల స్వీకరణ

- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీఈసెట్) నోటిఫికేషన్ మార్చి 12న విడుదల కానుంది. గురువారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో పీఈసెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఈ పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, పీయూ వీసీ, పీఈసెట్ చైర్మెన్ జీఎన్ శ్రీనివాస్, పీఈసెట్ కన్వీనర్ ఎన్ఎస్ దిలీప్‌తోపాటు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.వచ్చేనెల 15వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో ఎడ్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని కన్వీనర్ ఎన్ఎస్ దిలీప్ తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు మే 24వ తేదీ వరకు అవకాశముందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.500తో అదేనెల 30 వరకు సమర్పించొచ్చని వివరించారు. జూన్ 11 నుంచి 14 వరకు పీఈసెట్ దేహదారుఢ్య పరీక్షలతోపాటు నైపుణ్య పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.



బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) డైరీ, క్యాలెండర్‌ను సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆ యూనియన్ సిటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, అధ్యక్షులు ఎస్. రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు, కోశాధికారి ఎల్క సోమన్న, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, గాలన్న, రాజు, జంగయ్య, కార్యదర్శులు సిహెచ్. లక్ష్మీనారాయణ, రవి, వెంకన్న, వివి. నరసింహ, స్వాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. ' బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్ భవన నిర్మాణ కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. అందులో వారికి వర్తించే చట్టాలు, జీవోలు, ముహూర్తాలున్నాయి. వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకోవటానికి, పథకాలను అమలు చేసుకోవడానికి కావలసిన సమాచారం డైరీలో ఉంది. భవన నిర్మాణ కార్మికులకు కావలసిన అన్నిరకాల సమాచారాలను ఈ డైరీలో పొందుపరిచారు. కార్మిక శాఖ అధికారులు, నాయకులు జిల్లాల వారీగా వారి పేర్లు, సెల్ నెంబర్లతో సహా పొందుపరచటం వల్ల కార్మికులకు ఈ డైరీ, క్యాలెండర్ ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నది' అని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగకరంగా ముద్రించిన సంఘ నాయకులను అభినందించారు.

జీఆర్ఎంబీ సభ్యకార్యదర్శిపై ఫిర్యాదు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జీఆర్ఎంబీ సభ్యకార్యదర్శి ఆర్. అజగేసన్‌పై ఆ సంస్థ ఉద్యోగులు కేంద్ర జలసంఘానికి ఫిర్యాదు చేశారు. ఉద్యోగులతో ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారనీ, ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నారని అందులో పేర్కొన్నారు. డీవోపీటీ నిబంధనలకు విరుద్ధంగా రవాణా సదుపాయాన్ని వినియోగించుకుంటు న్నారని చెప్పారు. సొంత అవసరాలకు కార్యాలయ వాహనాన్ని వినియోగించు కోవడం సరికాదని చెప్పారు. ముందస్తు అనుమతి లేకుండా రూ. 13 వేలను ఆటో చార్జీల కింద కార్యాలయం నుంచి తీసుకున్నారని వివరించారు. వైద్య ఖర్చుల కోసం కూడా మార్గదర్శకాలకు వ్యతిరేకంగా బిల్లులు తీసుకున్నారని చెప్పారు. కండ్లద్దాల కోసం రూ.21 వేలు తీసుకున్నారని చెప్పారు. జీఆర్ఎంబీ గణాంక విభాగం సీజీహెచ్ఎస్‌కు సిఫారసు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. శిక్షణ ఇచ్చే పేరిట రూ. 10 వేలు తీసుకున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జీఆర్ఎంబీకి వస్తువుల కొనుగోళ్లు చేస్తున్నారని సీడబ్ల్యూసీకి చేసిన ఫిర్యాదులో ఉద్యోగులు పేర్కొన్నారు. గతంలో మహిళా ఉద్యోగులను వేధించారనే ఆందోళన వ్యక్తమైంది. ఈ సమస్యపై కూడా గతంలో ఫిర్యాదు చేశారు. వ్యక్తిగత, కుటుంబ విషయాలను సైతం ఆరా తీసే దురలవాటు ఉందని వివరించారు. ఈ మేరకు సీడబ్ల్యూసీ చైర్మెన్, జీఆర్ఎంబీ చైర్మెన్‌కు ఫిర్యాదు చేశారు.

వైద్యారోగ్య శాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర దైనందిని (డైరీ), క్యాలెండర్‌లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో, వ్యాధుల, చికిత్సల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొప్పు ప్రసాద్, కిరణ్ రెడ్డి, కోశాధికారి తిరుపతిరెడ్డి, సహ అధ్యక్షులు జక్కుల రాములు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కటకం శంకర్, శ్రీనివాస్, రేష్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి సీతక్క సమక్షంలో బోథ్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ నేతృత్వంలో పలువురు నాయకులు చేరారు. వారికి కండువా కప్పి సీతక్క పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి బీఆర్ఎస్ పెద్ద సమస్యగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్‌పై ప్రజలను రెచ్చగొట్టిలా బీఆర్ఎస్ వ్యవహరిస్తున్నదని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలను టీఆర్ఎస్ మానుకోవాలని హెచ్చరించారు. పదేండ్లలో ఏ సమస్యను పరిష్కరించకుండా ఆ పార్టీ నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది చనిపోయారంటూ చెప్పిన బీఆర్ఎస్...అధికారంలోకి వచ్చాక కేవలం 400 మందికి మాత్రమే కుదించారని విమర్శించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి కులాల లెక్కలను తేల్చారని గుర్తు చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా ఆ పార్టీ కుట్ర చేస్తున్నదని ఆమె ఆరోపించారు.

నరేందర్‌రెడ్డికి బీఫామ్ అందజేసిన సీఎం

ఆదిలాబాద్,మెదక్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ బరిలోకి దిగుతున్నది. పార్టీ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డిని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ గురువారం ఆయనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

నిషేధిత లిస్ట్‌లో ఆస్తుల్ని చేర్చే అధికారం లేదు

ప్రభుత్వానికి స్పష్టం చేసిన హైకోర్టు

నవతెలంగాణ -హైదరాబాద్

ప్రయివేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. బ్యాన్డ్ లిస్ట్‌లో ప్రయివేట్ భూముల్ని చేర్చే అధికారం అధికారులకు లేదు. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎలోని నిబంధనలకు వ్యతిరేకంగా చేసేందుకు వీల్లేదు. ఆ నిబంధనలను ఉల్లంఘించి చేస్తే అవి చెల్లుబాటు కాబోవు. రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22ఎలో పేర్కొన్న పరిధిలోని అంశాల్లోకి వస్తే తప్ప ప్రభుత్వానికి ప్రయివేట్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చడానికి వీల్లేదని న్యాయస్థానం చెప్పింది.

ఇదే అంశంపై వింజమూరి రాజగోపాలాచారి వర్సెస్ రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి కేసులో హైకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు చెప్పిందని గుర్తు చేసింది. రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఎ(1)లోని ఎ నుంచి డి వరకు ఉన్న క్లాజుల ప్రకారం నిషేధిత జాబితాలోని ఆస్తులను మాత్రమే రిజిస్ట్రేషన్లు చేయడానికి వీల్లేదని చెప్పింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో సర్వే నెం 132/సి/ బి/1/2లోని 1.26 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేసేందుకు వెళ్తే రిజిస్ట్రార్ నిరాకరించారంటూ ఎస్. వెంకటసుబ్బయ్య వేసిన పిటిషన్ జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి గురువారం విచారించారు.. పిటిషనర్‌కు చెందిన పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చట్టం, స్టాంపుల చట్టం ప్రకారం ఆ పత్రాలు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను



ఆదేశించారు. తమ తీర్పు ఉత్తర్వులు అందుకున్న నాలుగు వారాల్లోగా ఆ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రాధాకిషన్‌రావును అరెస్టు చేయొద్దు : హైకోర్టు

ఫోన్ ట్యాపింగ్ చేశారని పేర్కొంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు పెట్టిన కేసులో రిటైర్డు పోలీస్ అధికారి రాధాకిషన్‌రావును అరెస్టు చేయొద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో రెండో నిందితుడైన రాధాకిషన్‌రావును అరెస్ట్ చేయొద్దని చెప్పింది. పోలీసులతోపాటు ఫిర్యాదుదారుడు చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు ఇచ్చింది. విచారణను ఈ నెల 12కి వాయిదా వేస్తూ జస్టిస్ కె లక్ష్మణ్ ఆదేశాలను జారీ చేశారు.

కేటీఆర్‌కు ఊరట

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్క సుమన్‌లకు గురువారం హైకోర్టులో ఊరట లభించింది. ఈ నెల 12 వరకు అరెస్టు చేయొద్దనీ, కింది కోర్టు విచారణ హాజరీ నుంచి మినహాయింపు ఇచ్చింది. ప్రతివాదులైన పోలీసులు, ఫిర్యాదుదారు అయిన నీటిపారుదల శాఖ సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వలి షేక్‌లను ఆదేశించింది. గతేడాది జూలై 26న మేడిగడ్డ బ్యారేజ్‌ను కేటీఆర్ ఇతర నాయకులు సందర్శించారు. అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరించారని మేడిగడ్డలోని వలిషేక్ ఫిర్యాదు చేశారు. దీనిపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్ ఇతరులు వేసిన వ్యాజ్యాలను జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ప్రతివాదులు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేశారు.

రేపటి నుంచి మత్స్య మహిళల జాతీయ సదస్సు

వారు వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ

- దేశ వ్యాప్తంగా ఒకే సంక్షేమ విధానం అమలుకు తీర్మానం
- ఏఐఎఫ్ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మత్స్య మహిళల జాతీయ సదస్సును శని, ఆది వారాల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు అఖిల భారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ఎస్‌వీకేలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సులో మత్స్య వృత్తిలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. దేశంలో మొదటి సారి నిర్వహిస్తున్న ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. చేపల మార్కెట్లలో సరైన వసతులు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, మంచినీటి తదితర కనీస సౌకర్యాలు కూడా లేవని గుర్తు చేశారు. గతేడాది కేంద్రం ఈ రంగానికి రూ.24 వేల కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.వెయ్యి కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం వారి సంక్షేమం పట్ల చిన్న చూపు చూస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా ఈ వృత్తిని నమ్ముకున్న వారికి సరైన న్యాయం జరగడం లేదని అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయిలో ఒకే విధమైన సంక్షేమ పథకాలను అమలు చేయాలని సదస్సులో తీర్మానిస్తామని తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత, అఖిల భారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు దేబ్‌శీష్ బర్మన్, పులివిలై స్టాన్లీ, కేరళ మత్స్య ఫెడరేషన్ అధ్యక్షులు టి.మనోహరన్, కోశాధికారి జి.మమత, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మెన్ మెట్టు సాయికుమార్ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. మీడియా సమావేశంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ, ఉపాధ్యక్షులు ముఠా విజయ కుమార్, నాయకులు బక్కి బాలమణి, చంద్రి పుష్ప, పుట్ట పుష్పలత. బి.లక్ష్మి, కె.నవనీత తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆలోచనల మేరకు పని చేయాలి

- తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం ఆశిస్తున్న మేరకు ఉద్యోగులుగా అందరూ పని చేయాలని తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి అబ్కారీ భవన్‌లో టీజీబీసీఎల్ అసోసియేషన్ డైరీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి.కమలాసన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయాన్ని సమకూర్చే శాఖలు అవసరమైనప్పుడు రెట్టింపు శ్రమ చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. టీజీబీసీఎల్‌లో ప్రస్తుతం ఉన్న 19 డిపోలకు, మద్యం దుకాణాలు, బార్లు సమానంగా ఉండేలా చర్యలు చేపడితే వాటిపై భారం తగ్గుతుందనీ, ఆ మేరకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు. తెలంగాణలో కొత్త డిపోల ఏర్పాటు, సిబ్బంది నియామకాలు, ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామని హరికిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీబీసీఎల్ ఉద్యోగులు అబ్రహం, శ్యామ్, సురేందర్, వినోద్, అంశ, విజయలక్ష్మీ జాన్సీ, వాసవి, రమణ, శ్రీనివాస్, గురువయ్య అర్జున్‌రావు, అరుణ్‌కుమార్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య చరిత్రలో దాశరథి శాశ్వతం

త్యాగరాయ గానసభలో దాశరథి శత జయంతి మహోత్సవంలో : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



నవతెలంగాణ-కల్చరల్


'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని తన కవితాధారలతో ప్రజల పక్షాన నిలిచి నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దాశరథి కృష్ణమాచార్య సాహిత్య చరిత్రలో శాశ్వతంగా ఉంటారని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్ శ్రీత్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో గురువారం విఖ్యాత కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఎల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస మూర్తిని జీవిత సాఫల్య పురస్కారంతో గవర్నర్ సత్కరించారు. ప్రముఖ గాయకులు స్వరకర్త కె.రామాచారికి బాల గాంధర్వ సారథి బిరుదును ప్రదానం చేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. కళలు, సాహిత్యం నాగరిక సమాజం ప్రతీకలు అన్నారు. అన్నీ శాస్త్రీయమేనన్నారు. సైన్స్‌కు హద్దులు లేనట్టు.. కళలకు, సాహిత్యానికి సరిహద్దులు లేవని, విజ్ఞానం విశ్వవ్యాపితమని చెప్పారు. నాడు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వందే మాతరం వంటి గీత సాహిత్యం, కళలు ప్రజలకి ప్రేరణ కలిగించాయన్నారు. దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తి కలిగించారని చెప్పారు. భారతీయ సాహిత్యం, కళలు ఆధ్యాత్మికత అంతర్గతంగా ఉన్నందున దేశ సమైక్యత భావనతో ఉందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు విజయబాబు మాట్లాడుతూ.. నిజాంకు వ్యతిరేకంగా పోరాడినా సినీ పాటలు రాసినా దాశరథి మానవీయ కోణం కనిపిస్తుందని వివరించారు. బీజేపీ నాయకులు మురళీధర్‌రావు మాట్లాడుతూ.. రాజాశ్రయం కోరకుండా నిజాంను ధిక్కరించి నిలిచిన దాశరథి ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటారన్నారు. తెలుగు భాష వైభవం పెరిగే విధంగా ప్రతి తెలుగు వాడూ కృషి చేయాలన్నారు. సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం.. దాశరథి పదాలలోని అర్థాన్ని వివరించి ఆకట్టుకున్నారు. సంస్థ నిర్వాహకులు ఎస్‌బీ సుధాకర్ స్వాగతం పలకగా.. కార్యదర్శి రాణిసుధాకర్ గవర్నర్‌ను సత్కరించారు. ప్రతిభావంత వైద్యులకు గవర్నర్ వైద్య శిరోమణి అవార్డ్సు బహుకరించారు.

వామపక్షాల ప్రత్యామ్నాయ బడ్జెట్ ప్రతిపాదనలకు సంపూర్ణ మద్దతు

- బడ్జెట్ కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం
- 14 నుంచి 20 వరకు జరిగే నిరసనల్లో వ్యవసాయ కార్మికులు :

ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు వామపక్షాలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు మాత్రమే ప్రజలకు ఉపయోగ పడతాయని ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. గురువారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. శతకోటీశ్వరులపై 4 శాతం పన్ను విధించడంతో వచ్చే ఆదాయాన్ని ఉత్పత్తి తరగతుల అభివృద్ధి కోసం ఖర్చు చేసే అవకాశం ఉందని అన్నారు. "మోడీ ప్రభుత్వం కంటే ముందు 30 వేల కోట్లు ఆస్తులు ఉన్న అదానీ ఇప్పుడు 12 లక్షల కోట్లకు ఎలా సంపాదించారు? ఈ లక్ష కోట్లు శ్రామికుల రక్తం ధారపోస్తే ఆ సంపద అదానీ వశం అవుతుంది. అలాగే అంబానీ, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్లకు లక్షల కోట్లు వచ్చాయి. అవి శ్రామికుల సంపద కాబట్టి వారిపై పన్ను వసూలు చేసే సంక్షేమ పథకాలకు వినియోగించాలి" అని అన్నారు. "అలాగే ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా కేంద్ర బడ్జెట్ లేదు. గ్రామాల్లో భూమిపై ఆధారపడే వారికి హక్కులు ఇవ్వకుండా కొనుగోలు ఎలా పెరుగుతుంది. కొనుగోలు ఉంటేనే ఉత్పత్తి పెరిగి కొత్త ఉద్యోగాలు వస్తాయి. అమెరికాలో ఉద్యోగాలు లేక బేడీలు వేసి దేశం నుంచి బానిసల్లా తరుముతున్నారు. భూ పంపిణీ, కౌలుదార్లకు హక్కులు ఇవ్వకపోతే కొనుగోలు ఉండదు, ఉద్యోగాలు రావు" అని అన్నారు.

మాటల్లో గురజాడను గుర్తు చేసి.. చేతల్లో కార్పొరేట్లకు కొమ్ము కాశారని విమర్శించారు. "కేంద్రనికి నిధులు ఇచ్చే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయి. కానీ కేంద్ర కక్ష కట్టి నిధులు తగ్గించింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు గత బడ్జెట్‌లో రూ.8 వేల కోట్లు ఇచ్చి ఇప్పడు రూ.5 వేల కోట్లకు కుదించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ. 50 వేల కోట్లు అంచనాలైతే, రూ. 30 వేల కోట్లకు బడ్జెట్ కుదించింది" అని విమర్శించారు. ఫిబ్రవరి 14 నుంచి 20 వరకు జరిగే నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.

కులగణన తప్పుల తడక : ప్రొఫెసర్ మురళీమనోహర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కులగణనంతా తప్పుల తడకగా ఉందనీ దీనిపై నిపుణుల కమిటీ వేయాలని ప్రొఫెసర్ మురళీమనోహర్ డిమాండ్ చేశారు. పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అండ్ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదలోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'కులగణన సర్వే-స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రభుత్వ ప్రకటనలో అస్పష్టత' అంశంపై విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమనోహర్ మాట్లాడుతూ అధికార, ప్రతిపక్షాలు ఈ అంశంపై దోబూచులాడుతున్నాయని విమర్శించారు.

కుల గణనలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఫెయిలైందని చెప్పారు. అందులో వాస్తవాలు లేవనీ, అన్నీ అబద్ధాలే అని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిం చారని చెప్పారు. ఇప్పటికైనా నిపుణుల కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రిజర్వేషన్లకు, బీసీలకు బీజేపీ వ్యతిరేకమైందని తెలిపారు. మొదటి నుంచి ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను పరిశీలిస్తే కులగణన విషయం లో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ చేసిన ప్రచారంలో అన్ని స్థాయిల్లో కూడా సివిల్ సొసైటీ సంస్థల సలహా, సూచనలను తీసుకోవాలని సూచించినా పట్టించుకోలేదని తెలిపారు. ప్రొఫెసర్ తిరుమలి మాట్లాడుతూ కులగణనకు ఎలాంటి విశ్వసనీయతా లేదని చెప్పారు. ఇదంతా తప్పుల తడకగా ఉందన్నారు. విలేకర్ల సమావేశంలో ప్రొఫెసర్ ఎస్ సింహాద్రి, దేవళ్ల సమ్మయ్య, డాక్టర్ పృధ్వీరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లేవ్..ఎంపికలే...

బీజేపీలో ప్రజాస్వామ్య పద్ధతి ఒట్టిమాటే

- 33 శాతం పదవులు మహిళలకిస్తామన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాటకు విలువేది
- ఇప్పటిదాకా ప్రకటించిన 19 జిల్లాల్లో మహిళలకు నో ఛాన్స్
- ఒక్క ఎస్టీకీ దక్కని అధ్యక్ష పదవి
- ఒక్క చోట మాత్రమే ఎస్సీకి అవకాశం
- ఎంపీలు, ఎమ్మెల్యేలు సూచించిన వారికే పదవులు
- పెదవి విరుస్తున్న బీజేపీ సీనియర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'మా పార్టీలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షుని నియామకం వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. మెజార్టీ సభ్యులు సూచన మేరకే మండల, జిల్లా అధ్యక్షులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ల నియామకం ఉంటుంది. ఈసారి అన్ని కమిటీల్లోనూ మహిళలకు 33 శాతం పదవులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఆ స్థాయి అర్హత లేకున్నా దాదాపు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తాం' ఇటీవల జరిగిన చిట్‌చాట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పిన మాటలివి. కానీ, జిల్లా అధ్యక్షుల ఎన్నికలు జరగట్లేదు.. కేవలం ఎంపికలే జరుగుతున్నాయ్.. కిషన్‌రెడ్డి చెప్పిన ప్రజాస్వామ్య పద్ధతి ఒట్టిమాటే అని స్పష్టంగా అర్థమవుతున్నది. మహిళలకు 33 శాతం పదవులు తాము ఇచ్చి తీరుతామన్న హామీ ఆ పార్టీలో నీటిమీది రాతలాగే మిగిలిందనే చర్చ నడుస్తున్నది. బీజేపీకి రాష్ట్రంలో 38 జిల్లా కమిటీలున్నాయి. అందులో తాజాగా 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించింది. కానీ ఒక్క మహిళకు కూడా చోటు కల్పించలేదు. 52 నియోజకవర్గాల నుంచి ఒక్కో స్టేట్ కౌన్సిల్ మెంబర్లను కూడా ఆ పార్టీ ఎంపిక చేసింది. అందులో కేవలం ఇద్దరే మహిళలున్నారు. ఎస్టీలకు ఒక్క జిల్లా అధ్యక్ష పదవి కూడా ఇవ్వలేదు. ఎస్సీలకు ఒక్క అధ్యక్ష పదవే దక్కింది. ఆరుగురు రెడ్లు, ముగ్గురు మున్నూరు కాపులున్నారు. సంఖ్యారీత్యా చూస్తే ఇప్పటిదాకా ప్రకటించిన దాంట్లో బీసీలే అధికంగా ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు, గిరిజనులు గణనీయ సంఖ్యలో ఉన్నారు. అక్కడి నుంచే బీజేపీకి నలుగురు ఎమ్మెల్యేలు గెలిచారు.

ఈ నేపథ్యంలోనే నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ కొమ్రంభీమ్ జిల్లాల్లో అధ్యక్ష పదవి ఎస్టీలకు ఇస్తారనే చర్చ నడిచింది. కానీ, ఒక్క స్థానం కూడా ఎస్టీకి కేటాయించలేదు. స్టేట్ కౌన్సిల్‌కు కూడా ఒకే ఒక్క ఎస్టీని మాత్రమే ఎంపిక చేసింది. ఇక్కడ సామాజిక సమీకరణాలు దెబ్బతిన్నాయి. అధ్యక్ష, స్టేట్ కౌన్సిల్ మెంబర్ల ఎన్నికలు పారదర్శకంగా జరగలేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర సీనియర్ నేతలు తమ అనుయాయులకు ఇప్పించుకున్నట్టు ఆ పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్ష పదవి ఈటల రాజేందర్ సూచించిన వ్యక్తికే కేటాయించినట్టు తెలిసింది. నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవి నాగం వర్షిత్‌రెడ్డికి కేటాయించడంపై ఆ జిల్లా నేతల నుంచి బాహాటంగానే విమర్శలు వస్తున్నాయి. కనీసం క్రియాశీల సభ్యత్వం లేని వ్యక్తిని రాత్రికి రాత్రే ఎలా నియమిస్తారంటూ సీనియర్లంతా పార్టీపై ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. బండారు ప్రసాద్ లాంటి సీనియర్ నేతలు అధ్యక్షుని మార్పుపై స్పందించకుంటే తీవ్ర పరిణామాలుంటాయనీ, ఆఫీసు మెట్లు కూడా ఎక్కబోమని రాష్ట్ర నాయకత్వానికి హెచ్చరికలు పంపారు. హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా కొలను సంతోశ్‌రెడ్డి నియామకం ఆ పార్టీ సీనియర్లలో ఆగ్రహజ్వాలలకు కారణమైంది. రంగారెడ్డి జిల్లాలోనూ ఆధిపత్యపోరు నడుస్తున్నది. ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో తోచక రాష్ట్ర నాయకత్వం కూడా మల్లగుల్లాలు పడుతున్నది.

గిరిజనుల అభివృద్ధికి వినూత్న పథకాలు

ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ట్రైకార్ ద్వారా గిరిజనుల అభివృద్ధికి వివిధ రకాలుగా వినూత్నంగా పథకాలను చేపట్టనున్నట్టు తెలంగాణ షెడ్యూల్ తెగల ఆర్థిక సహకార సంస్థ(ట్రైకార్) చైర్మెన్ తేజావత్ బెల్లయ్యనాయక్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ట్రైకార్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన తొమ్మిదవ బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.369కోట్లతో ట్రైకార్ వార్షిక ప్రణాళిక ఆమోదించినట్టు తెలిపారు. దీంతో 28,350 మంది గిరిజన లబ్దిదారులకు వివిధ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక సహకారాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గిరిజనుల అభివృద్ధికి సీఎంఎస్‌టీఈఐ, ఇందిర గిరిజల వికాసం, నైపుణ్య అభివృద్ధి శిక్షణలు, ఇతర పథకాలను పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ డాక్టర్ ఎ శరత్, ట్రైకార్ జీఎం కె శంకర్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ దుర్గా భవానినగర్ కాలనీ ఐఎస్‌సదన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా డ్రైనేజీ గుంత తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో ఆ కాలనీకి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

నవతెలంగాణ - చంపాపేట్

కొమ్మలు కొట్టారు..రోడ్డుపై వదిలేశారు..



నవతెలంగాణ-చంపాపేట్

యాకుత్‌పురా నియోజక వర్గం సైదాబాద్ మండలం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నగర్ కాలనీ పార్క్ వద్ద విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అడ్డంగా ఉన్నాయని వాటిని కొట్టారు. కానీ ఆ కొమ్మలను అక్కడి నుండి తరలించకుండా రోడ్డు పక్కనే వదిలేశారు. దీంతో చాలా రోజులు కావడంతో అవన్నీ ఎండిపోయి కాలనీ రోడ్డుపై వెదజల్లినట్టు పడి ఉన్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎల్బీనగర్ ప్రమాదం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్ ప్రమాదం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి గురువారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటీల్‌ని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న ఎల్బీనగర్‌లోని సితార హొటల్ వెనుక భాగంలో సెల్లార్ నిర్మాణ సమయంలో ప్రహరీ కూలిపోవడంతో ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోగా, మరొక కూలీ గాయపడిన ఘటనపై సీపీఐ తీవ్రంగా స్పందించినట్టు తెలిపారు. ఈ విషాదకర ఘటనకు టౌన్ ప్లానింగ్ సర్కిల్-3 అధికారుల నిర్లక్ష్యం, బిల్డర్ అభినవ్ అండ్ కాంట్రాక్టర్ సిద్ధం సాయినాథ్ దర్శన్ అశ్రద్ధ కారణమని ఆరోపించారు. సాధారణ ప్రజల ఇంటి నిర్మాణాలకు అనుమతులు లేకపోతే వెంటనే అధికారులు వేధించి చర్యలు తీసుకుంటారు.. కానీ నేషనల్ హైవే పక్కన అక్రమంగా భారీ సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యంతోపాటు మైనింగ్ శాఖ వైఫల్యం కూడా దీనికి కారణమని విమర్శించారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టి, ప్రాణాపాయ పరిస్థితులు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకనైనా ఎల్బీనగర్ జోన్‌లో జరుగుతున్న అక్రమ తవ్వకాలు, కట్టడాలపై జీహెచ్ఎంసీ అప్రమత్తంగా ఉండాలని కోరారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వారిని శిక్షించడంతో పాటు, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, ఏఐటీయూసీ సరూర్నగర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పూజారి శ్రీను, బోయపల్లి రాములు గౌడ్, ఎం. మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

సహకార స్ఫూర్తితో ముందుకెళ్లాలి



ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ సంజయ్ కుమార్ పాండే

నవతెలంగాణ- నాగోల్

ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు, వ్యాపారస్తులకు, గృహ నిర్మాణాలకు సులభంగా సురక్షితంగా సేవలందిస్తూ అందరి సహకారంతో ముందుకెళ్లాలని నాగోల్ బ్రాంచ్ మేనేజర్ సంజయ్ కుమార్ పాండే కోరారు. గురువారం విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు స్థాపించి నేటికీ 110 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగోల్ బ్రాంచ్‌లో ఖాతాదారులు, సిబ్బంది, పాలకవర్గం, సంప్రదింపుల కమిటీ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ మన బ్యాంకు ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు, వ్యాపారాలకు, గృహనిర్మాణాలకు, సులభంగా సురక్షితంగా, సేవలందించాలని అందుకు సహకార స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు. ప్రజలకు సౌలభ్యకరమైన అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ముందు సాగుతున్న ఈ యొక్క బ్యాంకు 110 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం ఐన సీనియర్ సిటిజన్లు నారాయణ రెడ్డి, సంప్రదింపులు కమిటీ సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ, నాగజ్యోతి సుధాకర్ రెడ్డి, సిబ్బంది, ఖాతాదారులు, సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి కుంట

పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలి

కార్పొరేటర్ కళ్లెం



నవతెలంగాణ-హయత్ నగర్

కుమ్మరి కుంట పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ కుమ్మరి కుంట గుర్రపు డెక్క, చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వెదజల్లుతోందన్నారు. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి కుంట పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. కుమ్మరి కుంట పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి..

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. డివిజన్‌లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో చేపట్టిన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. త్వరగా రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ పరిశీలనలో ఏ ఈ హేము నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



మురుగు సమస్యను పరిష్కరించాలి

సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్

నవతెలంగాణ-చంపాపేట్

సంతోష్‌నగర్‌లో నెలకొన్న మురుగు సమస్యను పరిష్కరించాలని సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం



ఆయన మాట్లాడుతూ రెండు నెలల నుండి సంతోష్‌నగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టల్ బార్ రోడ్ హైదరాబాద్ మహా నగర వద్ద డ్రైనేజీ పైపులైన్ పొంగిపొర్లుతుందన్నారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంతోష్‌నగర్ పార్కు ఎదురుగా రోడ్డు నుండి క్రిస్టల్ బార్ వరకు డ్రైనేజీ పైపులైన్ పాతది కావడం వల్ల మురుగు వెనుకకు రావడంతో రోడ్డుపై పొంగిపొర్లుతుందని, కాలనీలలో వరద ఏరులై పారుతుందన్నారు. వరద తగ్గిన తరువాత వీధులన్నీ మురుగుతో బురదగా మారుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం రావాలి



కటికం నర్సింగ్ రావు

నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని మన ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ బీసీ ఉద్యమ నేత, అవేర్ ఫౌండేషన్ చైర్మెన్ కటికం నర్సింగ్ రావు అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 9 వరకు జరిగే వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా గురువారం నాగోల్ మన ఆలోచన ప్రధానకార్యాలయంలో మన ఆలోచన వ్యవస్థాపకులు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 50 శాతానికి పైగా ఓట్లు, సీట్లు బీసీలు తెలంగాణ రాష్ట్రంలో అయినప్పటికీ పెత్తనం ఉన్నత వర్గాలు చేస్తున్నారని అన్నారు. బలమైన నాయకత్వం ఏర్పడే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ తడక యాదగిరి మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ ఏలే నరేంద్ర స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ క్రియాశీల పాత్ర పోషించాలని కోరారు. పద్మశాలీలు నమ్మకస్తులు నిజాయితీపరులని, బీసీ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు చిలువేరు కాశీనాథ్, ఆల్ ఇండియా వివర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశం, పద్మశాలి అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు భూర శంకర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు బాస శ్రీధర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వివిధ కులవృత్తులలో ఉన్న బీసీలు ఐకమత్యం ద్వారానే చట్టసభల్లో తగిన ప్రాధాన్య తను పొందుతారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు తమ సత్తాను చాటాలన్నారు. కేవలం రెండు మూడు శాతం ఉన్న అగ్రవర్ణాలు పెత్తనం చేస్తూ బీసీలను అన్ని రంగాలలో అణచివేస్తున్నారని అన్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలు ఐక్యంగా ఉద్యమించి స్థానిక సంస్థల్లో విజయం సాధించడం తోపాటు రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. తడక యాదగిరి, నక్క కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన నాయకులు ఏలే పురేందర్ నేత, డాక్టర్ గుర్రం నరసింహారావు, చెన్నా శ్రీకాంత్, దొంత ఆనందం, గుండెటి శ్రీధర్, పశాల కృష్ణ, గాజుల శ్రీహరి, బాసబత్తిని రాజేశం, పెండం లక్ష్మణ్, తీరాందాస్ యాదగిరి, మాకా సత్యనారాయణ, వడ్డేపల్లి శ్రీధర్, వడ్డేపల్లి రామకృష్ణ, చెరుకు స్వామి, కోమటి సత్యనారాయణ, పుట్ట పాండు రంగయ్య, చిక్క చందు, కటకం సుభాష్, రచ్చ శేఖర్, బాలెన్ నరసింహ, ప్రేమ్ సాగర్, బిక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొత్త టీచర్లకు

వేతనాలు చెల్లించండి : ఎస్టీయూ

నవతెలంగాణ-సిటీబ్యూరో

డీఎస్సీ-2024 ద్వారా విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు సంబంధించిన అక్టోబర్, నవంబర్ నెల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) ప్రభుత్వాన్ని, ఫైనాన్స్ డిపార్టుమెంట్ అధికారులను విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం ఎస్టీయూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇఫ్తాకారుద్దీన్, ప్రధాన కార్యదర్శి పి.రామ సుబ్బారావు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని అన్ని మండల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో కలిసి రాష్ట్ర సంఘం ద్వారా ప్రభుత్వానికి ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కు విజ్ఞప్తి చేస్తూ.. పీఏవో ద్వారా ఈ కొత్త ఉపాధ్యాయులకు పెండింగ్‌లోని అక్టోబర్, నవంబర్ జీతాలను వెంటనే చెల్లించాల్సిందిగా వారు కోరారు. గతేడాది అక్టోబర్ నెలలో కొత్తగా అపాయింట్ అయిన ఈ టీచర్లకు అదే నెల 10వ తేదీ నుంచి జీతాలు చెల్లించాలని ప్రభుత్వ జీవో స్పష్టంగా ఉన్నప్పటికీ.. కేవలం డ్రాయింగ్ ఆఫీసర్ల అనవసరమైన ప్రశ్నలతో జీతాలు తీసుకోలేదని వారు తెలిపారు. చాలా మంది నవంబర్ 20వ తేదీలోగా ఆ జీతాలను డ్రా చేయకుండా, బిల్లులు, ఐడి క్రియేట్, పాన్ నెంబర్స్ తెప్పించుకోకుండా ఆయా ఆఫీస్ క్లర్క్‌లు, అధికారులు ఆలసత్వంతో టీచర్ల జీతాలు రాలేదని చెప్పారు. కొత్త టీచర్లు ఉద్యోగంలో చేరి మొదటి నెల జీతం అందుకోలేని పరిస్థితి కల్పించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్, నవంబర్ నెల జీతాలు ఇంకా ట్రెజరీలోనే ఉన్నాయనీ, బిల్స్ పీఏవోలో పాస్ అయినప్పటికీ ఇంకా టీచర్లు అకౌంట్స్‌లో జమ కావడం లేదనీ వివరించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకొని కొత్త టీచర్లకు జీతాలు ఇప్పించాలని వారు కోరారు.

సేవాలాల్ జయంతిని

సెలవు దినంగా ప్రకటించాలి

భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్



నవతెలంగాణ-చంపాపేట్

ఈ నెల 15న సంత్ సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా సెలవు దినంగా ప్రకటించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ డిమాండ్ చేశారు. గురువారం యాకుత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం నియోజకవర్గ ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో ఉన్న వినయ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుగాలి ప్రజల జీవన అభివృద్ధి కోసం సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని, వైద్యం లేని రోజుల్లో నాటు వైద్యం ద్వారా ప్రజలను రక్షించిన ఘనత ఆయనకు దక్కుతుందని కొనియాడారు. అందుకే ఆయన జయంతి నాడు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో యాకుత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం మహిళా అధ్యక్షురాలు రామావత్ దేవి బాయి, సునీతా భాయి, స్వప్న భాయి, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన దళిత నేతలు



నవతెలంగాణ-హయత్ నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ చెర్మెన్ నగరిగారి ప్రీతం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఎస్సీ సెల్ వర్కింగ్ చైర్మెన్ గంట శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రత అవగాహనలో

మొదటి స్థానంలో తెలంగాణ



రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



నవతెలంగాణ-హయత్‌నగర్

రోడ్డు భద్రత అవగాహనలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందని రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు వెల్లడించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసం 2025 సందర్భంగా.. రాచకొండ పోలీస్ కమిషనర్, రోడ్డు భద్రతా విభాగం డీసీపీ సూచనల మేరకు ట్రాఫిక్ విభాగం, లా అండ్ ఆర్డర్ రాచకొండ కమిషనరేట్ పరిసరాల్లో 1494 అవగాహన కార్యక్రమాలను నిర్వహిం చినట్టు కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా నెల 2025 సందర్భంగా ఎల్ అండ్ ఓ విభాగం 708, ట్రాఫిక్ విభాగం 378, టిటిఐ 408 అవగాహన సమావేశాలను నిర్వహించాయన్నారు. ఈ అవగాహన సమావేశాల ద్వారా రాచకొండ అంతటా మొత్తం 2,24,100 మందికి రోడ్డు భద్రత అవగాహన సందేశాన్ని వ్యాప్తి చేశామన్నారు. ఈ సమావేశాలు, ప్రయత్నాల ద్వారా రాచకొండ తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రత గురించి పౌరులలో అవగాహన తీసుకురావడానికి మొదటి స్థానంలో నిలిచిందని సుధీర్ బాబు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదాలను అదుపులో ఉంచే లక్ష్యంతో, రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రాచకొండ పోలీసులు ఆధునిక కార్యక్రమాలను చేపట్టారన్నారు. డ్రైవర్లు, పాదచారులు, విద్యార్థులు, ఆర్టీసీ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, బస్ స్టాండ్‌లు మొదలైన వారిని అవగాహన కార్యక్రమాలలో భాగం చేశారని వివరించారు. విద్యార్థులు, విలేకరులు వారి వారి రీతుల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా వ్యాప్తి చేయడంలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. రోడ్డు భద్రతా నిబంధనల గురించి విద్యార్థులలో అవగాహన తీసుకు రావడానికి వివిధ విద్యా సంస్థలలో అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయి తెలిపారు. రాచకొండ అంతటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో రాచకొండలోని టీటీఐ, ఈ-చలాన్ విభాగం ముఖ్యమైన పాత్ర/భాగస్వామ్యాన్ని పోషించాయని చెప్పారు. 2025 జాతీయ రహదారి భద్రతా మాసాన్ని పురస్కరించుకుని రాచకొండ భద్రతా మండలి (RKSC) సహకారంతో రాచకొండ కమిషనరేట్ ఎల్బీనగర్‌లో చైర్మెన్ సుధీర్ బాబు నేతృత్వంలో ఒక మెగా ఈవెంట్‌ను కూడా నిర్వహించిందన్నారు. దీనిలో రోడ్డు భద్రతా నిబంధనల యొక్క ప్రాముఖ్యతను, రోడ్డు భద్రతా నిబంధనలను పాటించడం వల్ల ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వివరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలు, విద్యార్థులు, డ్రైవర్లు, మీడియా వ్యక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు, గైడ్ టీచర్లకు

సర్టిఫికెట్స్, మెమొంటోస్ ప్రదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీపీఆర్ పర్యావరణ విద్యా కేంద్రం(సీపీఆర్ఈఈసీ), పాఠశాల విద్యాశాఖ, విప్రో ఎర్తియన్ సంయుక్తంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రతియేటా పాఠశాలలకు స్థిరమైన విద్య కార్యక్రమం అనే అంశంపై హైదరాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థుల ప్రాజెక్టులను సమర్పించారు. గురువారం ప్రాంతీయ గుర్తింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారిని ఆర్.రోహిణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మలక్‌పేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పికేట్, భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్, సెయింట్ పాల్స్ హై స్కూల్, నియో రోజరీ హై స్కూల్, ఆక్స్‌ఫోర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులకు, గైడ్ టీచర్లకు సర్టిఫికెట్స్, మెమొంటోస్ అందజేశారు. ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వెంకట్ రత్నం, జిల్లా సైన్స్ అధికారి, ఎన్‌జీసీ కో-ఆర్డినేటర్ సి.ధర్మేందర్ రావ్‌కు మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేశారు.

అప్పు తీర్చడం కోసం చైన్ స్నాచింగ్..





నవతెలంగాణ-హయత్ నగర్

ఓ యువకుడు హొటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసి పార్ట్ టైం ఉద్యోగిగా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడి అప్పుల్లో కూరుకుపోయాడు. ఆ అప్పులను తీర్చేందుకు గాను ఆ యువకుడు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. ఆ యువకుడిని ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ సూర్యోదయనగర్ కాలనీలో అద్దెకు ఉంటున్న శశి కుమార్.. ఇతని స్వస్థలం మంచిర్యాల జిల్లా. ఈ నెల 3న మన్సూరాబాద్‌లోని చంద్రపురికాలనీ రోడ్ నెంబర్ 5లో నివాసం ఉంటున్న బాధితురాలు అయిన బుర్రి రుక్కమ్మ.. తన ఇంటి ప్రహరీ కాంపౌండ్‌లో నడుస్తున్న సమయంలో వెనుక నుండి ప్రహరీ దూకి ఆమెను కొట్టి మెడలో ఉన్న 15గ్రాముల బంగారు గొలుసును అపహరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడికి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 15గ్రాముల బంగారు గోలుసును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్ వాడాలని ర్యాలీ



నవతెలంగాణ-చంపాపేట్

బీఎస్ఎన్ఎల్ 4 జీ నెట్వర్క్ అండ్ ఎఫ్‌టిటిహెచ్ ప్లాన్స్ అండ్ ప్రమోషన్ వాడాలని చార్మినార్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.వి. శాస్త్రి కోరారు. సంతోష్‌నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ బ్రాంచ్, సబ్ డివిజనల్ ఇంజనీర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్ సిబ్బందితో ప్లే కార్డ్స్‌తో గురువారం సంతోష్ నగర్ డివిజన్ చౌరస్తా వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ బీఎస్ఎన్ఎల్ 4జి నెట్వర్క్ వాడాలని కోరారు. బీఎస్ఎన్ఎల్ పాపులర్ భారత్ ఫైబర్ ఎఫ్‌టీటీ హెచ్ ప్లాన్స్ అండ్ హై స్పీడ్ లాంచింగ్ చేశామన్నారు. ప్లాన్స్ ప్రమోషన్స్ ఫోన్ వినియోగదారులకు నెట్వర్కింగ్ చెప్పారు. నెట్‌వర్క్ ప్రజలందరూ ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ ర్యాలీలో సబ్ డివిజనల్ ఇంజనీర్ నినావత్ భీమ్లాల్ నాయక్, చాంద్రాయన్‌గుట సబ్ డివిజనల్ ఇంజనీర్ ముత్తయ్య, జూనియర్ టెలికాం ఆఫీసర్ సూర్యనారాయణ, రాజేంద్రనగర్ సబ్ డివిజనల్ ఇంజనీర్ నరసింహ, ఎస్. శ్రీనివాస్, బీఎస్ఎన్ఎల్ సిబ్బంది శివకుమార్, గోవింద్, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



- బాలాజీ నగర్ ఏ ఈ సాంబశివ రావు

నవతెలంగాణ - జవహర్ నగర్

33/11 కేవీ బాలాజీ నగర్ సబ్ స్టేషన్ నుంచి వెలువడే 11 కేవీ మహంకాళి ఫీడర్ ఫోర్ సేఫ్టీ పర్పస్ డబుల్ ఫీడింగ్ శివాజీ నగర్ ఫీడర్ వేసవి కార్యాచరణ ప్రణాళికలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు బాలాజీ ఏఈ సాంబశివ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మహంకాళి టెంపుల్ మెయిన్ రోడ్, జ్యోతి కాలనీ, బజరంగ్ నగర్, సీపీఐ కాలనీ, రవి నారాయణ్ రెడ్డి కాలనీ, వి. కె. ఎన్మేవ్, కళ్యాణ్ సులోచనా, శ్రీ రామ్ కాలనీ, విగ్నేశ్వరా కాలనీ, శివాజీ నగర్, సుభద్ర కాలనీ, భద్రయ్య వెంచర్, కేసీఆర్ మార్కెట్ రోడ్, సంతోష్ నగర్, సుక్కమ్మ కాలనీ, లలో అంతరాయం కలుగుతుంది వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతన భవనంలో కుళ్లిన స్థితిలో మృతదేహం..



నవ తెలంగాణ- మేడ్చల్

నూతన భవనంలో కుళ్లిన స్థితిలో యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది.మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలోని ఓ నూతన భవనంలో కుళ్ళిపోయి స్థితిలో ఉన్న యువకుడి మృతదేహం కనిపించింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కాగా ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. మృతుడిని గ్రామానికి చెందిన షేక్ దావత్ (22)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సెల్లార్‌తో పొంచి ఉన్న ముప్పు



- టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు

నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఓ నిర్మాణదారుడు చేపట్టిన సెల్లార్ వల్ల ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్ పక్కనే ఆర్ అండ్ బీ రోడ్డుకు ఆనుకుని సదరు నిర్మాణం చేపట్టడం గమనార్హం. సెల్లార్ మట్టి దిబ్బలు కూలి ఎల్బీనగర్ ప్రాంతంలో ముగ్గురు కార్మికులు మతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.గుండ్లపోచంపల్లిలో సైతం అక్రమ సెల్లార్ తవ్వకాలు జరుపుతూ అక్కడ పనిచేసే కార్మికులకు ఎలాంటి భద్రత సౌకర్యాలు కల్పించకుండా యధేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి సెట్ బ్యాక్‌లు లేకుండా సదరు సెల్లార్ నిర్మాణం వల్ల పక్కనే ఉన్న మూడంతస్తుల భవనం,మరో ఇంటికి ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు సంబంధిత అధికారులే వత్తాసు పలుకుతున్నట్టు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

పేదల బస్తీ.. పేరుకే ఆదర్శం..

- ఆదర్శనగర్ కాలనీలో చెత్త చెదారంతో పార్కులు
- సీసీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన దిగిన కాలనీవాసులు



నవతెలంగాణ - చర్లపల్లి

పేరుకే ఆదర్శనగర్ ఎటు చూసినా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి. పేదల నివసించే బస్తీలో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని సీసీఎస్ సభ్యులు, ఆదర్శనగర్ కాలనీవాసులు ఆరోపించారు. గురువారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన బాట పట్టారు. ఆదర్శనగర్ కాలనీలోని పార్కులు చెత్త చెదారంతో బిక్కుబిక్కు మంటూ బతకాల్సి వస్తుందని, వెంటనే అధికారులు స్పందించి పార్కులో చెత్తాచెదారం శుభ్రం చేసి, కబ్జాల నుంచి కాపాడాలని బస్తీవాసులు, చిన్నారులు, మహిళలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, సీసీఎస్ సభ్యులు మాట్లా డుతూ.. అభివృద్ధికి అందనంత దూరంలో చర్లపల్లి డివిజన్‌లో కాలనీలో ప్రథమ స్థానంలో ఉన్నాయని, అక్కడి సమస్యల చూస్తే కనిపిస్తోందన్నారు. ఆహ్లాదం పంచే మార్గాలు చూపించండి మహాప్రభో అని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, ఆదర్శ కాలనీ ప్రతినిధులు నరసింహ వంశరాజ్, ముత్తు వంశరాజ్, సిసి ఎస్ ఉపాధ్యక్షులు గంపకృష్ణ, యాపపురంరవి, బివి నరసింహారెడ్డి, ఉపేందర్ వంశరాజ్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, కంచుగట్ల రాము, చిట్టిబాబు, గిరి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్యాంక్ కాలనీలో రహదారిని మూసేయొద్దు

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

నేరేడ్ మెట్ డివిజన్ ఆర్‌కే పురం బ్యాంక్ కాలనీలో చెరువు పక్కన రహదారిని ఇరిగేషన్ శాఖ అధికారులు మూసివేసేందుకు ప్లాన్ చేస్తున్న విషయం తెలుసుకున్న స్థానికులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడుతూ చెరువు పక్కన స్థలాన్ని అధికారులతో పరిశీలించి రహదారి పై చర్యలు తీసుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేకే సాయి గౌడ్, పాపిరెడ్డి, రామారావు, మురళి కృష్ణ, చక్రవర్తి, రాజేష్ గౌడ్, గణేష్, రాజన్, అమరేందర్, యాదవ్, శ్యామ్ ప్రసాద్, రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కాలనీలో ఉద్యానాలు ఏర్పాటు చేస్తాం

- కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోనీ ప్రతి కాలనీలో ఉద్యానాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన, వాతావరణం ఏర్పాటు చేస్తామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. గురువారం హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణతో కలిసి కార్పొరేటర్ డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీ, బాలాజీ ఎన్‌క్లేవ్, విశాతత్ ఎన్‌క్లేవ్, అజ్మత్ నగర్ పార్కులను సందర్శించారు. పార్కుల అభివృద్ధి, సుందరీకరణకు కొత్త ప్రతిపాదనను చేయాలని కోరుతూ పలు కాలనీలలో బెంచీలు, గజబోలు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట పరికరాలు, వయో వద్దులకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి కాలనీలో పార్కులకు కేటాయించిన స్థలాలలో పార్కుల అభివద్ధి, మెయింటెనెన్స్ తప్పనిసరిగా చేసే విధంగా చూడాలని హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్‌ను కార్పొరేటర్ కోరారు.కార్పొరేటర్ కోరిన విధంగా పార్కులకు నూతన ప్రతిపాదనలు తయారు చేసి వెంటనే సాంక్షన్‌కు పెట్టాల్సిందిగా డిప్యూటీ డైరెక్టర్ తన వెంట ఉన్న అర్బికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది నరసింహారావు, నర్సింగ్ రావులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి శ్యామ్, బాలాజీ ఎన్‌క్లేవ్ సలహాదారులు వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, అతిశేశి రాథోడ్, యాకూబ్ రెడ్డి, సభ్యులు ఓంకార్ సింగ్, కెనడే, నారాయణరావు, శ్రీనివాస చారి, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



ఆలయ చైర్మెన్, ఈఓపై ప్రజా భవన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-మేడ్చల్

శ్రీ క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ బాకరాజు దివాకర్ రావు, ఈఓ అధికారి వెంకన్నలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఘనపూర్ గ్రామస్తులు నగరంలోని ప్రజాభవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయ చైర్మెన్, ఈఓ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ ఇటీవల జరిగిన జాతరలో ఆలయ హుండీలకు ఎలాంటి సీల్ వేయకుండా, హుండీ లెక్కింపు సమయంలో ఏ ఒక్కరికి సమాచారం ఇవ్వకుండా డబ్బులను లెక్కించడంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్టు తెలిపారు.మూడు నెలలకు ఒక్కసారి హుండీ డబ్బులు లెక్కించాల్సి ఉండగా ఆలయ చైర్మెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.గ్రామంలోని సర్వే నంబర్ 49లో 35గుంటల ఆలయ భూమి అన్యాకాంతం కాకుండా ఫెన్సింగ్ వేసి పరిరక్షించాలని కోరారు.గతంలో ఆలయ చైర్మెన్ గా ఉన్న రాపోలు శివరాంరెడ్డి ఆలయాన్ని అభివద్ధి చేశారని,ప్రస్తుత చైర్మెన్ దివాకర్ రావు ఆధ్వర్యంలో ఆలయం ఎలాంటి అభివద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఈ విషయంలో ఎండోమెంట్ అధికారులు జోక్యం చేసుకొని హుండీ అవకతవకలపై విచారణ జరిపి ఆలయాన్ని అభివద్ధి చేయాలని కోరారు.

పీహెచ్‌సీ, ఆశా వర్కర్ల సమస్యలపై పోరాడతా



- కార్పొరేటర్ శ్రవణ్
- ఆశా వర్కర్స్ సమస్యలను ఎంపీ ఈటల దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరిలో ప్రజలకు సేవలందించే విధంగా స్థానికంగా పీహెచ్‌సీని కట్టించాలని, ఆశా వర్కర్స్ సమస్యలపై పోరాటం చేస్తానని కార్పొరేటర్ శ్రవణ్ ఆశా వర్కర్స్‌కు హామీ ఇచ్చారు. గురువారం మల్కాజిగిరి ఆశా వర్కర్స్ సమస్య లపై పోరాడాలని కార్పొరేటర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్స్‌కు ఫిక్స్ డ్ వేతనాన్ని అందించాలని, ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్ కార్డ్స్ ఏర్పాటు చెయ్యాలని కోరగా వెంటనే కార్పొరేటర్ ఫోన్ ద్వారా ఎంపీ ఈటల రాజేందర్‌తో మాట్లాడించారు. శ్రవణ్ లేఖ ద్వారా రాజేందర్‌కు పంపగా తప్పక ఆశ వర్కర్లకు న్యాయం చేస్తామని వారు హామీనిచ్చినట్టు తెలిపారు. హేమలత, వసంత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి

కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గౌతమ్ నగర్ డివిజన్ అభివద్ధికి శాయ శక్తుల కషి చేస్తున్నట్టు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో జరుగుతున్న ఆర్‌సీసీ పైపులైన్ నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, నాయకులు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

అనన్య యాడ్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

వార్డు మాజీ సభ్యుడు శివ యాదవ్



నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా అనన్య యాడ్స్ ఏజెన్సీ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను తొలగించాలని మాజీ వార్డు సభ్యుడు శివ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లా డుతూ మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ వెంటనే స్పందించి సదరు బోర్డ్‌లను తొలంగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అనుమతుల కాలం గడువు తీరినప్పటికీ పలు యాడ్ ఏజెన్సీలు ఇష్టానుసారంగా మున్సిపాలి టీ పరిధిలో కొన్ని సంస్థలను ప్రమోట్ చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు. యాడ్ ఏజెన్సీలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఇదే విషయమై కమిషనర్ స్వామి నాయక్‌ను వివరణ కోరగా మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను తొలగిస్తామని చెప్పారు.

గుంజ వీర బ్రహ్మయ్యకు ఘన నివాళులు

నివాళ్లర్పించిన హెలెన్ కెల్లర్స్ వ్యవస్థాపకులు లయన్ పఠాన్ ఉమర్ఖాన్...





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

హెలెన్ కెల్లర్స్ స్కూల్ విద్యార్థులకు ఆప్తుడు, శ్రేయోభిలాషి గుంజ వీర బ్రహ్మయ్య చిత్రపటానికి హెలెన్ కెల్లర్స్ విద్యార్థులు, లయన్స్ క్లబ్ హైదరాబాద్ హైటెక్ సిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గురువారం వీరబ్రహ్మయ్య ని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆ భగవంతుడు బ్రహ్మయ్య కుటుంబానికి మనోస్థైర్యాన్ని ఇవ్వాలనే కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెలెన్ కెల్లర్స్ స్థాపకులు లయన్ పటాన్ ఉమర్ఖాన్ పాల్గొని మాట్లాడుతూ గుంజ వీర బ్రహ్మయ్యని గుర్తు చేసుకుంటూ ఒక తండ్రిగా ఒక తాతగా తన కర్తవ్యాన్నిగా నిర్వర్తించుకుంటూ, ఒక సివిల్ కాంట్రాక్టర్‌గా, తెలుగుదేశం పార్టీ నాయకుడిగా ఇతరులకు ఎన్నో విధాలుగా తన వంతు సహాయాన్ని అందిస్తూ, ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. అలాంటి మంచి మనసున్న మనిషి, మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని, ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో నాచారం నాలాపై వంతెనలు పూర్తి



- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ - చర్లపల్లి

ప్రజలకు ఇబ్బంది కలగకుండా పది మీటర్ల విశాలమైన వంతెన నిర్మించనున్నట్టు నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. గురువారం వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వంతెన అలైన్మెంట్ ను ఇంజినీరింగ్ అధికారులు ఈఈ నాగేందర్, డీఈ బాలకష్ణలతో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారం పెద్దనాలాపై మొత్తం 8 వంతెనలు, అన్ని వంతెనలు దాదాపు 30 సంవత్సరాల కంటే ముందు నిర్మించినవే.. నాలా ప్రవాహం కు అనుగుణంగా ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా లేకపోవడంతో, చిన్న వర్షం వచ్చినా లోతట్టు ప్రాంతాలలో నీళ్లు వచ్చి చేరే పరిస్థితి ఉండేదని తెలిపారు. అలాంటిది 6 వంతెనలు ఇదివరకే పూర్తిగా కొత్తవినిర్మించడం, మిగిలిన రెండు వంతెనలు ఒకటి పోచమ్మ టెంపుల్ అంబేద్కర్ నగర్, కార్తికేయ నగర్ మధ్యలో ఉన్నదని అది దాదాపుగా పూర్తి కావస్తుందని చెప్పారు. రెండో వంతెన భవాని నగర్ నుంచి నాచారంకు వెళ్లే దారిలో అంబేద్కర్ విగ్రహం వద్ద వంతెన నిర్మాణానికి రూ. 94 లక్షల నిధులను కార్పొరేటర్ మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్నగౌడ్, భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, దాసరి కర్ణ, నర్సింగ్ రావు, భాను, అశోక్, హరి ప్రసాద్, రెబల్ రాజు, షేక్ రఫీక్, ఈశ్వర్, సావిత్రి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కమర్షియల్ టాక్స్ చెల్లించకపోవడంతో ఇల్లు సీజ్

నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడా మున్సిపాలిటీలో కమర్షియల్ టాక్స్ చెల్లించకపోవడంతో ఓ ఇంటిని సీజ్ చేసినట్టు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని చంద్ర బాబు రావు, చంద్రశిరీష కమర్షియల్ ఇంటిపన్ను బకాయిలు చెల్లించని కారణం చేత ఉన్నందున వారి ఇంటికి సీల్ వేసినట్టు చెప్పారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు అందరూ త్వరగా మున్సిపల్ కార్యాలయంలో చెల్లించాలని, బకాయులు చెల్లించని యెడల ఇంటికి సీల్ వేస్తామని హెచ్చరించారు. మేనేజర్ ,వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేయడానికి కనీస బాధ్యత ఉండక్కర్లేదా..?

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ రోడ్డు వాగు వద్ద యథేచ్ఛగా కొంతమంది వ్యక్తులు చెత్తాచెదారం వేయడం వల్ల ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు దుర్గంధం వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది వ్యక్తులు రాత్రి సమయాల్లో చెత్తా చెదారాన్ని వాగులోనే కాకుండా పక్కన సైతం పోయడంతో ఆ ప్రాంతం చెత్తా చెదారంతో నిండిపోతుంది. అప్పుడప్పుడు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ఆ పరిసరాలను శుభ్రం చేస్తున్నప్పటికీ ఇక్కడ చెత్త వేసే వ్యక్తులకు కనీస బాధ్యత ఉండక్కర్లేదా అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో సమాజంలోని పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు. కాగా ఇక్కడ చిత్త వేయకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

హైదరాబాద్ మెట్రోకు ఎనిమిది గోల్డ్ గార్డెన్ అవార్డులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గార్డెన్ ఫెస్టివల్-2024లో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్‌కు(హెచ్ఎంఆర్ఎల్) ఎనిమిది గోల్డ్ గార్డెన్ అవార్డులు వరించాయి. తెలంగాణ ఉద్యానవన శాఖ నిర్వహించిన గార్డెన్ ఫెస్టివల్-2024లో హైదరా బాద్ మెట్రో రైల్ లిమిటెడ్ 8 గోల్డ్ గార్డెన్ అవార్డులతో పాటు ల్యాండ్‌స్కేప్ గార్డెన్ విభాగంలో ఒక రోలింగ్ ట్రోఫీని అందుకుంది. గడిచిన ఆరేండ్లుగా వరుసగా ఇంత పెద్ద సంఖ్యలో అవార్డులను గెలుచుకున్న ఘనతను హెచ్ఎంఆర్ఎల్ సాధించింది. ఈనెల 4న పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మీన్ భాషా హెచ్ఎంఆర్ఎల్ తరపున సీనియర్ హార్టికల్చర్ ఆఫీసర్ సాయినాథ్ సుంకర ఈ అవార్డులతో పాటు రోలింగ్ ట్రోఫీని అందజేశారు. మెట్రో స్టేషన్లు, దాని రూఫ్‌టాప్ గార్డెన్‌లలో ల్యాండ్ స్కేప్ అభివృద్ధితో ఈ అవార్డులను సాధించిందని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఆరేండ్లుగా గార్డెన్ ఫెస్టివల్‌లో హైదరాబాద్ మెట్రో రైలు అవార్డులను అందుకుంటుందనీ, అన్ని మెట్రో కారిడార్‌లలో అవెన్యూ ప్లాంటేషన్‌తో పాటు వయాడక్ట్‌ల కింద పచ్చదనాన్ని పెంచడానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ బృం దాన్ని అభినందిస్తూ.. థీమ్ ఆధారిత ఉద్యానవనాల అభివృ ద్ధికి పరిమితమైన ప్రాంతాలతో హెచ్ఎంఆర్ ఇన్ని అవార్డు లను గెలుచుకోవడం అభినందనీయమని వివరించారు.



నాగారం పాలక మండలి మాజీ సభ్యులకు ఘన సన్మానం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పాలక మండలి 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక 9వవార్డ్‌లోనీ ఎస్వీ నగర్ రోడ్ నెంబర్ - 7 శ్రీ సాయి అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానికులు మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి , వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్ , స్థానిక మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, వివిధ వార్డుల మాజీ కౌన్సిలర్లు మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, కౌకుట్ల మమత కష్ణా రెడ్డి, గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్, అన్నంరాజు సుమిత్ర సురేష్,బిజ్జా శ్రీనివాస్‌లను కాలనీ వాసులు ఘనంగా సత్కారించి వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ పదవులకే విరమణ కానీ ప్రజా సేవకు తామెప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజాల నర్సింహా గౌడ్,కొత్త గోపాల్ రెడ్డి, సత్యంరాజు, చెండి శ్రీనివాస్, కె రెడ్డి, మోడల నర్సింహా, యాకయ్య, చంద్రయ్య, నర్సింహా, రామ్ సుధాకర్, లక్ష్మణ్, శ్రీరాములు,జ్ఞానేశరీ, రాజ్య లక్ష్మి, సతీష్ రెడ్డి,వీరయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

9న రామాచారికి వంశీ కేవీఆర్ మ్యూజిక్ అవార్డ్

నవతెలంగాణ-కీసర



లిటిల్ మ్యూజిక్ అకాడమీ స్థాపించి ఎందరినో గాయకులుగా తీర్చిదిద్దిన ప్రఖ్యాత గాయకుడు స్వర కర్త కె రామాచారి కి వంశీ కేవీ రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్‌తో సత్కరించనున్నట్టు వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు పత్రికా విలేకరులకు తెలిపారు. ఈ నెల 9న రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై జరిగే ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ జన్మదిన వేడుకలలో మహారాష్ట్ర పూర్వ గవర్నర్ కె విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరై సంస్థ పక్షాన అవార్డ్ ను రామాచారికి బహుకరిస్తారని తెలిపారు ప్రముఖ కవి డాక్టర్ ఎన్ గోపి అధ్యక్షత వహించే కార్యక్రమంలో పూర్వ శాసన సభ్యుడు బొల్లినేని కృష్ణయ్య, దర్శకుడు రేలంగి నరసింహారావు, సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ పాల్గొంటారున్నారు. ఈ సందర్భంగా రామాచారి శిష్య బృందం తో సంగీత విభావరి సాయి అర్చన చే శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఉంటాయన్నారు.

హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పార్టీ విప్‌గా నియమితులైన సందర్భంగా.. హరీష్ రావుని గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. చట్టసభలలో పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. ప్రజాసేవకు ఈ పదవి మరింత మార్గదర్శకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం హరీష్ రావు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కి తన శుభాకాంక్షలు తెలియజేశారు. తనకి ఈ అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేయస్సు కోసం బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.

డ్రయినేజీ సమస్య తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో డ్రయినేజీ సమస్య తలెత్తకుండా అధికారులు చూడాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధి మెట్ కానిగూడ, అయ్యప్ప కాలనీలో డ్రయినేజీ సమస్యపై స్థానికులు, అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులను పిలిపించి త్వరితగతిన పనులు పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేంద్రనాథ్ సర్కార్, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రీడలలో సత్తా చాటిన వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థులు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

క్రీడలలో వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మండల గుర్తింపు పొందిన ప్రయివేటు బడ్జెట్ పాఠశాలల యాజ మాన్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో "లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ " నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 పాఠశాలలు పాల్గొన్నారు. వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థులు ఖోఖో ఆటలో విజయ దంకా మోగించారు. పోటా - పోటీగా ఆడి ప్రథ మ స్థానం బహుమతిని పొందారు. అంతేకాకుండా 200 రన్స్‌లో సంజన మొదటి స్థానాన్ని , 400 రిలేలో రెండవ స్థానాన్ని, వ్యాసరచన వకృత్వ చిత్రలేఖనం పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల బహుమతులు సాధించి జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ... విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు క్రీడ లు మానసికోల్లాసాని కలిగిస్తాయని అన్నారు. విద్యార్థు లు క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించా లని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ యం.సునీత, వైస్ ప్రిన్సిపల్ లత, పిఇటి తిరుపతి రాథోడ్, ఉపాధ్యాయులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

చెత్తకు నిప్పు.. విద్యుత్ స్తంభానికి మంటలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యుత్ స్తంభం వద్ద చెత్తకు నిప్పు పెట్టడంతో.. స్తంభానికి మంటలు అంటుకుని వైర్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన ఆల్విన్ కాలని ఫేస్ వన్ హనుమాన్ టెంపుల్ సమీపంలో సాయి కళ్యాణ మండపం వెనక చోటు చేసుకుంది. ఖాళీగా ఉన్న ప్రాంతంలో చెత్త వేస్తుంటారు. అక్కడే విద్యుత్ స్తంభం ఉండటం, అక్కడి చెత్త తగల బెట్టడంతో మంటలు అంటుకుని ఒక్కసారిగా స్తంభానికి ఉండే కేబుల్‌లు, పూర్తిగా తగలబడి విద్యుత్ వైర్లకి పాకడంతో వైర్లు దగ్ధమయ్యాయి. ఈ సమాచారం సబ్ స్టేషన్ అధికారులకు తెలియజేయడంతో.. సబ్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాన-సిటీబ్యూరో

తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ అండ్ క్యాలెండర్ ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం వారి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ డైరీ ఆరోగ్య సిబ్బందికి చాలా ఉపయుక్తంగా ఉందన్నారు. ఈ డైరీలో ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారని, ఈ డైరీని ప్రతి ఒక్కరూ ఉపయోగించాలని కోరారు. ఈ డైరీలో వైద్య ఆరోగ్యశాఖ సంబంధించి గవర్నమెంట్ ఆర్డర్స్, క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్ గురించి, పిసి అండ్ పిఎన్ డిటి యాక్టు గురించి సమాచారాన్ని పొందుపరిచమని తెలిపారు. రాష్ట్రంలోని హెల్త్ ఎడుకేటర్స్ అండ్ మీడియా ఆఫీసర్స్ ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతమైన ప్రచారాన్ని, అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కొప్పు ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రాములు, జనరల్ సెక్రెటరీ కిరణ్ రెడ్డి, కోశాధికారి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, రేష్మ పూర్ణిమ, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

డీఈఓను సత్కరించిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ ఆర్‌యూపీపీ- టీజీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లి వరుసగా మూడవసారి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు గెలుచుకుంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిణిని ఉపాధ్యాయులు సత్కరించారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ప్రకటించే పీజీఐ(పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్) సూచికలో, మేడ్చల్ జిల్లా ఉత్తమ కేటగిరిలో వరుసగా మూడో సంవత్సరం కూడా నిలుస్తూ, జాతీయస్థాయిలో మేడ్చల్ జిల్లా ఉన్నతమైన స్థాయిలో ఉంది. జిల్లా డీఈఓ కృషి, పట్టుదల, ధృఢ సంకల్పం ఫలితంగా, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు అందు కోవటం సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రీయ ఉపాధ్యా య పండిత పరిషత్ తెలంగాణ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారిని విజయ కుమారిని శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రవీందర్ రాజు, కూకట్‌పల్లి, బాలానగర్ ఎంఈఓలు, స్థానిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లి ప్రధానో పాధ్యాయులు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు తుల్జారాం, మాణి క్యం, రాంమోహన రావు, సక్కుబాయి, భాగ్యలక్ష్మి సుజాత, శ్వేత జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కట్కామ్ శ్రీనివాస్‌కు రూ.60,000, కేతావత్ మంగమ్మకు రూ.22,500, ఎండీ.బషీర్ కు రూ.60,000ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గం ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతగానో సహాయపడుతుందని కొనియాడారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన ముందుకు వెళుతుందన్నారు. అనంతరం రోజువారి కార్యచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. జేమ్స్, అమర్ బాబు, ధరణి, మధు యాదవ్, భరత్, మోతే శీను, సంజీవ్, పాల్గొన్నారు.

పలు ఆహ్వానాలను స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ని సూరారం గ్రామ శ్రీ కట్టమైసమ్మ తల్లి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర, నిజాంపేట గ్రామ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి 124వ వార్షికోత్సవ జాతరకు ఆయా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.అనంతరం దళిత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సూరారంలో నిర్వహించే భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ .. వారి ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, ఏనుగుల కృష్ణారెడ్డి, వారాల వినోద్, నేమూరి రమేష్, జేమ్స్, అమర్ బాబు, బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని బుధవారం కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘం సభ్యులు, మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలోగురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా.. మోతీనగర్‌కు చెందిన టి.సుదర్శన్ బాబు (తండ్రి టి.కృష్ణ మూర్తి) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మూడు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.



దుండిగల్ మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో నీటి ఎద్దడి కారణంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రైమరీ హెల్త్ సెంటర్‌కి కూడా నీటి ఇబ్బంది కలగకుండా చర్య తీసుకోవాలని మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ సిరాజుద్దీన్ మాజీ వార్డు సభ్యుడు మసూద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

వార్డు కార్యాలయాన్ని పరిశీలించిన ఎర్రబెల్లి సతీష్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ వార్డు కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రజలను, అలాగే వార్డు కార్యాలయ అధికా రులను ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాములు గౌడ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి





నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో ఈ రోజు జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో, బస్తీకి చెందిన ఇంటి యజమానులందరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలి పారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి)ఏదైనా ఒకటి వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని చంద్రారెడ్డి సూచించారు.

ఆలయ వార్షికోత్సవ పూజలో కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన, షిరిడి సాయిబాబా ఆలయం వార్షికోత్సవం సందర్భంగా.. కార్పొరేటర్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హోమము, హారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు

దేవాదాయ శాఖ ఆధీనంలోకి కట్ట మైసమ్మ ఆలయం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, సూరారం శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయాన్ని బుధవారం ఎండోమెంట్ అధికారులు స్వాధీనపరచుకున్నారు. దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారులు సహాయ కమిషనర్ శేఖర్, ప్రవీణ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఇతర సిబ్బంది డిపుటేషన్ స్టాపు ద్వారా కట్ట మైసమ్మ దేవాలయంలోని హుండీలకు సీల్ వేసినట్టు ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి కట్ట మైసమ్మ తల్లి ఆలయం ఇకాపై , దేవదాయ , ధర్మదాయ శాఖ ఆధీనంలో ఉంటుందని పేర్కొన్నారు. సూరారం కట్ట మైసమ్మ తల్లి ఆలయ ఈవోగా జై కృష్ణమాచార్యులు నియమితులైనట్టు తెలిపారు. కట్టమై సమ్మ తల్లి జాతర నేపథ్యంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో అమ్మవారి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈవో కృష్ణమాచార్యులు తెలిపారు. టట

ఆక్రమణలపై రెవిన్యూ అధికారుల కొరడా..





నవతెలంగాణ-చర్లపల్లి

ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఫ్రీ కాస్టు గోడలను గురువారం కాప్రా మండల రెవెన్యూ అధికారులు సిబ్బం ది కూల్చి నేల మట్టం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్న చెర్లపల్లి నుంచి ఐజి కాలనీ వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో ఉన్న నాలా కల్వర్టు ఆనుకొని, అక్రమ నిర్మాణాలపై గాంధీ భవన్‌లో మంత్రి సీతక్కకు రాష్ట్ర యంగ్ లీడర్స్ ఉపాధ్యక్షుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నిమ్మల భాను తేజ గౌడ్ వినతి పత్రం అందజేశారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ తరపున కలెక్టర్‌కి, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా గురువారం కాప్రా మండల తహసిల్దార్ సుచరి త ఆదేశాల మేరకు.. ఇరిగేషన్ ఏఈ సుధీర్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్, మండల సర్వేయర్ మహేందర్, సంబంధిత అధికారులు కబ్జాకు గురైన స్థలానికి చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలు, నిర్మా ణాదారులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

మార్కెట్ వ్యాపారస్తులకు అవగాహన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు..వీక్లీ మార్కెట్ల వద్ద మార్కెట్ వ్యాపారుస్తుల సౌకర్యార్థం, పట్టణ పారిశుద్ధ్య చర్యలలో భాగంగా మున్సిపల్ వాహనాలను ఏర్పాటు చేసి, మార్కెట్ వ్యాపారస్తులకు డిప్యూటీ కమిషనర్ జగన్ అవగాహన కల్పించారు. మార్కెట్ వ్యాపారస్తుల వ్యాపార నిర్వహణలో భాగంగా వెలువడే చెత్తాచెదారము మిగిలిన కూరగాయల లాంటి వ్యర్థాలను స్వచ్ఛందంగా వ్యాపారస్తులే వచ్చి వారి వ్యర్థాలను ఈ మున్సిపల్ వాహనాలకు అందించవలసిందిగా కోరారు. మహేష్ నగర్ రాధిక రోడ్డు ప్రాంతంలో ప్రతి గురువారం జరిగే వానాత్తపు సంతలో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కాప్రా సర్కిల్లో 26 వారాంతపు మార్కెట్లో ఉన్నాయని ప్రతి మార్కెట్లో ఈ యొక్క వాహనాల ఏర్పాటు ద్వారా చెత్తాచెదారాన్ని పాఠశాలలకు వాహనదారులకు మరుసటి రోజు ఇబ్బంది కలగకుండా ఈ ఏర్పాట్లు చేసినట్టు డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ శానిటేషన్ విభాగంకు సంబంధించిన సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్లు, కృష్ణ రాజన్, రామకృష్ణ, ఎస్ఎఫ్ఏ శిరీష కే.లక్ష్మి, అరవింద్ , గౌస్ పరమేష్, పారిశుద్ధ సిబ్బంది పాల్గొని మధ్యాహ్నం నుంచి మైకుల ద్వారా మార్కెట్ వ్యాపారస్తులకు సమాచారాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులందరూ ఆ ప్రాంత పారిశుద్ధ్యానికి సహకరించాలన్నారు.

ప్రభుత్వానికి ధన్యవాదాలు

- మేడి పాపయ్య



నవతెలంగాణ-బంజారాహిల్స్

సుదీర్ఘ పోరాటనికి న్యాయ బద్ధత కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మేడి పాపయ్య ధన్యవాదాలు తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది ఆగస్టులో తీర్పు అమలు చేయడం, ఈ నెల రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, ఏక సభ్య కమిషన్ సభ్యులు మాజీ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు యావత్ మాదిగలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. 30 ఏండ్ల నిరీక్షణకు తెరదింపినా వారికి 59 ఉపకులాలు రుణపడి ఉంటాయని తెలియజేస్తూ, ఈ విషయంపై మంద కృష్ణమాదిగ రాజకీయాలు చేయడం సరికాదని తెలిపారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- చర్లపల్లి సీఐ రవికుమార్



నవతెలంగాణ-చర్లపల్లి

సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుందని చర్లపల్లి పోలీస్ స్టేషన్ సీఐ రవి కుమార్ అన్నారు. గురువారం ఆయనను అశోక్ నగర్ కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు లేకుంటే నేరాల నియంత్రణ కష్టమవుతుందని, అలాగే విచారణలో తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. ఒక్కో సీసీ కెమెరా, వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, సంపత్ గౌడ్, రవికుమార్ పాల్గొన్నారు

బోరబండలో ఇందిరమ్మ ఇండ్ల అర్జీల స్వీకరణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రజ పాలనలో భాగంగా మూడోవ రోజు బొరబండ బస్ స్టాప్ వద్ద వార్డు కార్యాలయంలో అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్జీలను బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సర్కిల్ 19 అధికారులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఇద్దరు అరెస్ట్

నవతెలంగాన-సిటీబ్యూరో

నగరంలో గుట్టుచప్పుడు కాకుండా నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తూ తక్కువ ధరకు విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. గురువారం అదనపు డీసీపీ టీ.స్వామి తెలిపిన వివారాల మేరకు నగరానికి చెందిన అబ్దుల్ కుర్దేశీ, ఫతేనగర్‌కు చెందిన ఎండీ షకీల్ సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా అన్నమాలయా, కాకతీయ, ఓయూ, ఉత్తర్‌ప్రదేశ్‌తోపాటు తదితర రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీలకు చెందిన సర్టిఫికెట్లను నకిలీగా తయారు చేస్తున్నారు. అధిక ధరలకు సర్టిఫికెట్లను పెద్దగా చదువుకోలేని వారికి, విదేశాలకు వెళ్లేవారితో పాటు సర్టిఫికెట్ల కావాల్సినవారికి అధిక ధరలకు



విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. పరారీలోవున్న నిందితుడు సంయ్‌శర్మా కోసం గాలిస్తున్నామని అదనపు డీసీపీ తెలిపారు.

డ్రగ్స్ పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి చెడుదారుల బాట పట్టొద్దని డీఎస్పీ నర్సింగ్‌రావు అన్నారు. గురువారం సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో కోఠి ప్రగతి మహా విద్యాలయంలో యాంటీ డ్రగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. మాదకద్రవ్యాల సంబంధిత సమస్యలపై 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ హెచ్‌ఎన్‌పీఎస్ షేక్ మధార్, డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత, అధ్యాపకులు, ఫ్యాకల్టీ సిబ్బంది 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారుల పట్ల అధికారులు వారి వైఖరిని మార్చుకోవాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ఫుట్‌పాత్ వ్యాపారుల విషయంలో అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని, వ్యాపారును ఇబ్బందులు పెట్టవద్దని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం పద్మారావునగర్‌లోని పార్క్ వద్ద రూ.12.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, వెంకటాపురం కాలనీలో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు, రూ.3 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలోని పార్క్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఫుట్‌పాత్, వీధి వ్యాపారులంతా నిరుపేదలని వారి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అధికారులను కోరిన విషయాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ కొందరు అధికారులు కొన్ని చోట్ల వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నా రు. చిన్న చిన్న వ్యాపారాలే వారి కుటుంబాలకు జీవనాధారం అని చెప్పారు. వ్యాపారుల పట్ల అధికారులు ఇదే విధానాన్ని కొనసాగిస్తే వారికి మద్దతుగా పోరాటం చేసే విషయాన్ని పరిశీలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. గడిచిన పదేండ నుండి నియోజకవర్గ పరిధిలో ఎంత అభివృద్ధి జరిగిందో కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ అభివృద్ధి వంటి అనేక పనులు చేపట్టినట్టు వివరించారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతోనే వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, డీసీ సమ్మయ్య, జీహెచ్ఎంసీ ఆంజనేయులు, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, స్ట్రీట్ లైట్ ఏఈ అనూష, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం



పవన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: డా.కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోపద్మారావు నగర్‌లోని పార్క్ వద్ద 12.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, వెంకటాపురం కాలనీలో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు, రూ.3 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలోని పార్క్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులనుసనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ సారథ్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. కోట నీలిమ మాట్లాడుతూ.. పాలకులు మారినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం కంటితుడుపు చర్యలు మాత్రమే జరిగాయి. అయితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. రోడ్లు, మురికినీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు, ఉదయపు నడక, ఆహ్లాదం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. డా. కోట నీలిమ చొరవతో పనులు వేగంగా జరుగుతున్నందుకు బన్సీలాల్ పేట్ డివిజన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోనున్న ముఖ్యమంత్రి

- మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా సరే వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకోనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని.. ఆయనకు మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం కృతజ్ఞతలు తెలిపింది. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్, ప్రొఫెసర్ కాసిం, వెంకటేష్ మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని ఆశించారన్నారు. దళితుల్లోని అన్ని ఉపకులాలకు సమన్యాయం జరగాలన్న లక్ష్యంతోనే మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటం జరిపారని తెలిపారు. ఏండ్ల తరబడి సాగిన పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటిన ఇచ్చిన తీర్పుతో అడ్డంకి తొలగిందని పేర్కొన్నారు. ఆగస్టు ఒకటిన తీర్పు వెలువడిన మొదటి రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అవుతుందని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన ప్రకటనకు కట్టుబడి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియలను కొనసాగింపుగా జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృతంలో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. రిజర్వేషన్ వ్యతిరేక



శక్తులు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిన వాటన్నిటిని అధిగమించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా అసెంబ్లీ ఆమోదం పొంది బిల్లు చట్ట రూపం దాల్చే ప్రక్రియ మిగిలే ఉందని చెప్పారు. వారం రోజుల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి కార్యరూపం తీసుకురావాలని కోరారు. తక్షణమే జీవోను తీసుకొచ్చి ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్‌లకి గ్రూప్ 1, గ్రూప్ 2 వర్గీకరణ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు పురుషోత్తం, మల్లేశం, నతానియేల్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేను తిరిగి నిర్వహించాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

కులగణన సర్వేను తిరిగి నిర్వహించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావునగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పుష్యంత్ రెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఏడాదిలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేకు గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే లెక్కలలో భారీ వ్యాత్యాసాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 3,54,77,544 మంది పాల్గొనగా, 16 లక్షల మంది తమ వివరాలు ఇచ్చేందుకు నిరాకరించి సర్వేలో పాల్గొనలేదని అధికారిక లెక్కలలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం గత ఏడాదిలో రాష్ట్ర జనాభా 3,70,77,554 ఉన్నట్టు ప్రకటించారని వివరించారు. ఏండ్లు గడిస్తే జనాభా సంఖ్య పెరగాల్సి ఉండగా, 62,84,268 మంది తగ్గరని, వారంతా ఎటు పోయారో స్పష్టం చేయాల్సిన



బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సర్వే సక్రమంగా జరగకపోవడం, లెక్కలు తప్పుల తడకగా, గందరగోళంగా ఉన్నదని, తిరిగి సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ తన మద్దతును గతంలోనే ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో అ వర్గాలలో ఉన్న అయోమయాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్నారు.

సౌదీ నైట్స్ షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శన

నవతెలంగాణ-బంజారాహిల్స్



విలక్షణ కథనాంశంతో సౌదీ అరేబియా ఫిలిం కమిషన్ నిర్మించిన షార్ట్ ఫిలిమ్స్ బుధవారం రాత్రి బంజారాహిల్స్‌లోని ఆర్కే పివిఆర్‌లో ప్రదర్శించారు. సౌదీ అరేబియా, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు డోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ మహమ్మద్ మురారి తెలిపారు. నగరంతో పాటు బెంగళూరు, ముంబై పట్టణాలలో ప్రదర్శిస్తున్నట్టు చెప్పారు. ఇరుదేశాల మధ్య చలనచిత్ర బంధాలను సైతం ఇది బలోపేతం చేస్తుందని ఆశ భవం వ్యక్తం చేశారు. ఇండో సౌదీ మేలవింపు, మీరు దేశాలకు చెందిన కళాకారులతో రూపుదిద్దుకున్న మష్నియాస్ లైఫ్, స్లేవ్ సినిమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లక్కీ మురాని, మజ్హర్ నడియాద్ వాలా, అలీ మురాని తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

- డాక్టర్ వల్లం నవీన్



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి ఎంఎంఆర్ గార్డెన్ వద్ద జీబ్రా క్రాసింగ్ లైన్‌ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని గురువారం విఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డా.వల్లం నవీన్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లను కోరారు. ప్రతి రోజు, వందలాది మంది పిల్లలు గార్డెన్ నుండి అవతలి వైపుకు రోడ్డు దాటుతున్నారు. వేగంగా వెళ్లే వాహనాల కారణంగా గణనీయమైన ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితి ప్రమాదకరంగా ఉంది ఈ విద్యార్థులు ఉద్యోగస్తుల భద్రతను నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జీబ్రా క్రాసింగ్ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాన్ని తగు ముఖం పడతాయని పాదచారులకు సురక్షితమైన వాతావరణం లభిస్తుంది ఉంటుందని అన్నారు. ఈ విషయంలో బోయిన్ పల్లి ట్రాఫిక్ పోలీసులు కూడా తగిన చర్యలు తీసుకోవాలని నవీన్ కోరారు.

నా ఇంటి ముందు స్థలం ఆక్రమించి, నా గేటుకు తాళం వేశాడు

- మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కొలను వెంకటేష్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసుఫ్‌గూడ బస్తీ నుంచి, శ్రీనగర్ కాలనీ వెళ్లే ప్రధాన రోడ్డు ప్రక్కన 26 ఏండ్లుగా కాంపౌండ్ వాల్ నిర్మించుకొని, గేట్లు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న ఓ ఇంటి యజమాని వద్ద కొలను వెంకటేష్ అనే వ్యక్తి చట్ట ప్రకారం 190 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి రూ.11 లక్షల 50వేల స్టాంప్ డ్యూటీ, రూ.9 లక్షల 50 వేల జీఎస్టీ చెల్లించి, స్థల యజమాని నుండి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించాడు. అదే స్థలాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూడా పరిశీలించి గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులకు నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. అయితే వెంకటేష్ స్థలము ముందు అక్రమంగా అదే బస్తీలో నివసించే ప్రభాకర్ అనే వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చికెన్ సెంటర్ నడుపుకుంటున్నాడు. వెంకటేష్ ఇంటి నుంచి బయటకు వెళ్లే గేటు ముందు స్థలం ఆక్రమించి గేటు నుండి బయటకు రానీయకుండా గేటుకు తాళం వేసి తనపైనే దౌర్జన్యం చేస్తున్నాడని వెంకటేష్ ఆరోపించాడు. ఈ విధంగా దౌర్జన్యం చేయవద్దని ప్రభాకర్ కుటుంబ సభ్యులతో అతను మాట్లాడటం జరిగింది. అయినా కూడా ప్రభాకర్ ఎవరి మాట వినను, ఏం చేస్తావో చేసుకో అని చెప్పి ఇంటి



కాంపౌండ్ వాల్ గేట్‌కు తాళం వేస్తున్నడని ఆవేదన వ్యక్తం చేశాడు. నన్ను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని మధుర నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్టు వెంకటేష్ గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాలు తెలిపాడు. ఖైరతాబాద్ ఎమ్మార్వో, సర్కిల్ 19 జీహెచ్ఎంసీ అధికారులు, హైడ్రా అధికారులను వెంటనే నా ఇంటి స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ స్థలంలో దౌర్జన్యంగా చికెన్ సెంటర్ నడుపుతున్న ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలని వేడుకున్నాడు.

వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- మంత్రి సీతక్క

నవతెలంగాణ-బంజారాహిల్స్

దివ్యంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు, గురువారం ప్రజభవన్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ దివ్యంగ ఉద్యోగుల సంగం నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న దివ్యంగుల సమస్యలను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు, యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు శ్రవణ్ కుమార్, ఇందూర్ రోషన్‌లు దివ్యంగ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల విషయంలో తమకు ప్రాధాన్యత దక్కేలా చూడాలని, దివ్యంగుల కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి సాంబశివరావు, గౌతమ్ నాగ్, పి రాజు తదితరులు పాల్గొన్నారు.



మరణించిన భవన నిర్మాణ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

- జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

భవన నిర్మాణ దారుని నిర్లక్ష్యం వల్ల ఎల్బీనగర్ కూడలి సమీపంలో పిల్లర్ల నిర్మిస్తున్న క్రమంలో మట్టికూలీ ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి బీసీ సంక్షేమ సంఘం తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత.. దీనికి కారకులైన కాంట్రాక్టర్‌పై ఆ నిర్మాణ ఓనర్‌పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడడం అందులో వీరు నిరుపేద కూలీలని రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వారివని వారి ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నాణ్యమైన పాఠ్యంశాల రూపకల్పన

- ప్రొ. వి. బాలకిష్టారెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటం తద్వారా విద్యార్థులకు నాణ్యమైన పాఠ్యాంశాలను రూపకల్పన చేయటం అధ్యాపకులకు అనివార్యమని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి అన్నారు. సీఈసీ న్యూఢిల్లీ సహకారంతో ఎడ్యుకేషనల్ డిజిటల్ ఫ్రాంటియర్, మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ రూపకల్పనపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎంఆర్సీ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ కార్యశాలకు ముఖ్య అతిథిగా బాలకిష్టారెడి హాజరై ప్రసంగించారు. అధ్యాపకులు నిరంతరం తన నైపుణ్యాలను మెరుగుపరు చుకోవాలని అన్నారు. మ్యాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ (మూక్స్) ద్వారా చిట్టచివరి విద్యార్థి వరకు నాణ్యమైన విద్యను అందించవచ్చని ఉన్నత విద్యామండలి అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కొలువులకు కొదవలేదని తెలిపారు. నైపుణ్యాలు లేకపోవటం వల్లే ఉద్యోగావకాశాలు దూరమవుతున్నాయని, ఒక్క మెరైన్ రంగంలోనే 20 లక్షల ఉద్యోగావకాశాలున్నాయని గుర్తు చేశారు. సీఈసీ, ఈఎమ్మార్సీ అందించే కోర్సులు విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు. ఓయూ ఈఎమ్మార్సీ ద్వారా డిజిటల్ పాఠాల రూపకల్పనకు అధ్యాపకులు ముందుకు రావాలని సూచించారు. ఓపెన్ రిసోర్సెస్ నుంచి విద్యార్థులకు కావాల్సినంత జ్ఞానాన్ని పొందుతున్నారని గుర్తు చేశారు. అందుకే అధ్యాపకులు నైపుణ్యాలను పెంచుకోకపోతే విద్యార్థులు ప్రత్యామ్నాయమార్గాలను ఎంచుకుంటారని వివరించారు. సీఈసీ, ఈఎమ్మార్సీ ఏర్పాటు చేసిన జాతీయ కార్యశాల అందుకు అవసరమైన నైపుణ్యాలను బోధిస్తోందని ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బి. లావణ్య అభినందించారు. అంతకు ముందు ఈఎమ్మార్సీ డైరెక్టర్ పి. రఘుపతి స్వాగతోపన్యాసం చేశారు. ఈ సెమినార్‌కు తెలంగాణ సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 152 అధ్యాపకులు హాజరయ్యారు.

మొదటి రోజు పర్సనలైజ్డ్ లెర్నింగ్ పాత్ వేస్ ఇన్ మూక్స్ అంశంపై రాయలసీమ విశ్వవిద్యాలయ మాజీ వీసీ ప్రొ. వై నర్సింహులు, ఎన్ హాన్సింగ్ మూక్స్, ఆక్సెసబిలిటీ విత్ డిజిటల్ టూల్స్ అనే అంశంపై వి కెన్ డిజిటల్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు ప్రొ. గణేష్ లోకండే, ఎథిక్స్ అండ్ డాటా ప్రైవసీ ఇన్ ది మూక్స్ ఎకో సిస్టమ్ అనే అంశంపై క్లౌడ్ సీల్ సీఈఓ శ్రీనివాస్ పల్లె అధ్యాపకులకు బోధించారు. కార్యక్రమంలో ఈఎమ్మార్సీ ఉద్యోగులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మారుతి నెక్సా నూతన ఎలక్ట్రికల్ వాహనం ప్రారంభం

- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో మారుతి నెక్సా నూతన ఈవీ వెహికల్ ఎలక్ట్రికల్ 'ఈ విధార' మారుతి సుజుకి కారును డైరెక్టర్ డీవీ రాజు, కమర్షియల్ బిజినెస్ హెడ్, రీజినల్ మేనేజర్ అమిత్ కుమార్ సింగ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ కోసం విద్యుత్ వినియోగ ఈవి వెహికల్స్ వాడకంపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు ప్రోత్సాహకాన్ని అందిస్తుందని అన్నారు. మెట్రో సిటీలో



విజయవంతంగా ప్రజలకు అందుబాటులో తెచ్చిన వివిధ సంస్థలతోపాటు తాము మొట్టమొ దటిసారి బుధవారం ఢిల్లీలో గురువారం హైదరా బాద్ ప్రారంభించమని అన్నారు. మారుతి సుజుకి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. గతంలో మారుతి సుజుకి వాహనాలు కేవలం పెట్రో ల్, డీజిల్, సీఎన్‌జీ వినియోగంతో అందుబాటులో



ఉండేవాని గుర్తు చేశారు. యూరో క్యాబ్స్ అధినేత కులదీప్ సింగ్ 100 కార్‌లను బుక్ చేసుకొని గురువారం 20 కార్‌లను డెలివరీ తీసుకులన్నారు. సంస్థ ప్రతినిధులు ఆది బెహన్, దీపక్ కుమార్‌లు రానున్న 3 నెలల్లో మిగతా 80 ఈవీ వెహికల్స్ సంస్థ అందించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పూర్ణ, సాహిల్ అరోరా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

సాహితీ రంగ ప్రముఖులను ఆకట్టుకుంటున్న సాహిత్య అకాడమీ క్యాలెండర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణా సాహిత్య అకాడమి మొట్టమొదటిసారిగా నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రించింది. సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన ఈ నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు ఆవిష్కరించారని అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి తెలిపారు. ఈ క్యాలెండర్ సాహితీ రంగ ప్రముఖులను ఆకట్టుకునే విధంగా ఉందన్నారు. కేవలం మాసాలు, తేదీలు మాత్రమే కాకుండా ప్రతీ మాసం క్యాలెండర్‌లో ఆయా నెలలో జన్మించిన తెలంగాణా సాహితీ దిగ్గజాలకు సంబంధించిన సంక్షిప్త సమాచారం, వారి ప్రత్యేకతలను గురించిన సమాచారం పొందుపరిచారు. ప్రతీ నెలలో సాహిత్య, సాంస్కృతిక రంగ ప్రముఖుల సమాచారం కలిగిఉన్న ఈ క్యాలెండర్‌కు కవులు, కళాకారుల నుంచి మంచి స్పందన వస్తుందని బాల చారి తెలిపారు..

నిర్వచనంలేని పెనుభూతం అవినీతి

- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ



నవతెలంగాణ-కల్చరల్

నిర్వచనంలేని పెనుభూతం అవినీతి అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. సమాజాన్ని మార్గదర్శం చేసే ఐఏఎస్ , ఐపీఎస్‌లు రాజకీయ అవినీతితో కుమ్మక్కయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి అధికారులు నిజాయితీగా ఉంటే కింది స్థాయి వారూ నిజాయితీగా ఉంటారని వివరించారు. అవే స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిజాయితీపరులకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో పారిశ్రామికవేత్తలు, అసాంఘిక శక్తులు రాజకీయాలను ఆక్రమిం చుకొని మేధావులకు చోటు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు డబ్బులు ఉంటేనే టికెట్ ఇస్తున్నారని, సామాన్యుడికి చట్టసభలో కూర్చునే పరిస్థితి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. సామాన్యుడు సర్పంచ్ అయ్యే పరిస్థితి లేదన్నారు. కోట్లు పెట్టి చట్టసభల్లోకి వెళ్ళు న్న నాయకులు ప్రజా సమస్యలపై మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందని, కేవలం సంపాదన పైనే దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అవగాహన లేనివారు రాజకీయాలలో ఉన్నారని విభేదాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమంలో రాజకీయ పార్టీలు పాలుపంచుకోవని స్వచ్ఛంద సంస్థలే ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగు భాషను గౌరవించుకోవాలని, తెలుగు భాష సాంస్కృతి లేకపోతే జీవన విధానం లేదని తెలిపారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ.. అవే సంస్థ అరుదైన కార్యక్రమాల నిర్వహించిందని తెలిపారు. నిజాయితీపరులను గుర్తించి గౌరవించడం పట్ల మరికొందరికి ప్రేరణ కలుగుతుందన్నారు. సమాజంలోని రాజకీయ పార్టీలు అవినీతికి అలవాటు పడ్డాయని విమర్శిం చారు. నిజాయితీపరులకు సొంత పార్టీలోనే గుర్తింపు లేకుండా పోతుంద న్నారు. సిస్టంలోనే మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే నినాదాన్ని కాకుండా ఒకే వేదికలో ప్రచారం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శాసనసభ సభ్యుడు మండలి బుధ ప్రసాద్ మాట్లాడుతూ.. గాంధేయ వాదంతో తాము రాజకీయాల్లోకి వచ్చామని నేటి పరిస్థితులు వాటికి భిన్నంగా ఉన్నాయని తెలిపారు. నిజాయితీపరులను గుర్తించి వారికి అవార్డులను అందజేయడం అభినందనీయమన్నారు. వేదికపై జర్నలిస్ట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మారేడుపల్లి మండలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం అడ్డగుట్టలోని రియో పాయింట్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక తహశీల్దార్ నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం పద్మారావు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ. పేద ప్రజల పిల్లల పెళ్ళిళ్ళ ఖర్చు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత కేసీఆర్ ప్రభుత్వం అద్భుతమైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామనే హామీని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అలవి కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గాద్దేనేక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీ ఏమైందని లబ్ధిదారులు తమను ప్రశ్నిస్తున్నారని ఆయన వివరించారు. బీసీ జనాభా గుర్తింపునకు తాము అనుకూలమని అయితే ప్రభుత్వ ఈ వ్యవహారాన్ని తప్పుల తడకగా మార్చిందని పద్మారావు గౌడ్ విమర్శించారు. ఓబీసీ కుల నాయకునిగా తాను బీసీల న్యాయపరమైన ప్రయోజనాలను స్వాగతిస్తానాన్ని, ప్రభుత్వం కుల గణన సర్వేను సమర్ధవంతంగా నిర్వహించకుండా అభాసుపాలు చేసిందని ఆరోపించారు.

చెక్స్ పంపిణీ, ప్రారంభోత్సవలకు కాంగ్రెసోళ్లు ఎగబడుతున్నారు..

జంటనగరాల్లో ప్రారంభోత్సవాలు, చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగబడుతున్నారని, హైదరాబాద్ జిల్లా పరిధిలో గత సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యేని కూడా గెలిపించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అడ్డదారిలో వ్యవహరించడం విడ్డురమని అన్నారు. తమ ప్రభుత్వ హయంలో తాము అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రాజకీయం చేయలేదన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ కార్యకర్తలు రాటు తెలారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టలేరని అన్నారు. కెసిఆర్ నేతృత్వంలో తమ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలంగాణా రాష్ట్రానికి అడ్డగుట్ట గుండె కాయ వంటిదని, అడ్డగుట్ట ప్రాంతం తమకు చిరకాలంగా కంచుకోట అని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పొందడంలో ప్రజలు దళారీలను ఆశ్రయించరాదని, సితాఫలమండీ లోని తమ క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు లింగాని ప్రసన్న లక్ష్మి, కంది శైలజ, తాసిల్దార్ భూపతి గౌడ్ యువ నేత రామేశ్వర్ గౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారేడుపల్లి మండలానికి సంబంధించిన దాదాపు రూ. 91 లక్షల విలువజేసే 91 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పద్మారావు గౌడ్ అందించారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అదం సంతోష్ కుమార్, గంట రాజుసాగర్ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. కొంత ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం నినాదాలు చేసుకున్నారు.

పట్టణంలో పట్ట పగలే కత్తులతో దాడి

- చికిత్స పొందుతున్న తల్లి కొడుకు..పరిస్థితి విషమం



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ మెట్టుగూడలో గురువారం దారుణ ఘటన చోటు చేసుకుంది. తల్లి కొడుకుపై ఐదుగురు దుండగులు కత్తులతో దాడి చేసి హత్యాయత్నం చేశారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మెట్టుగూడ నల్లపోచమ్మ ఆలయ సమీపంలో నివసిస్తున్న తల్లి రేణుక , తనయుడు యశ్వంత్‌లు ఇంట్లో ఉండగా, గురువారం ఉదయం 12 గంటల సమయంలో ఐదుగురు దుండగులు ఇంట్లోకి చొరబడి కత్తులతో విచక్షణరహితంగా పోడిచి పరారయ్యారు. ఈ ఘటనలో తల్లి కుమారులను సికింద్రాబాద్ గాంధీఆస్పత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. యశ్వంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. యశ్వంత్ గతంలో మౌలాలీలో రైల్వే కాంట్రాక్టర్ వద్ద ఉద్యోగం చేశాడు. ఉదయం 10 గంటల నుంచి కాపుకాసి పథకం ప్రకారమే దాడికి పాల్పడినట్టు యశ్వంత్ సోదరుడు వినయ్ తెలిపాడు. దుండగులు ఎవరు, ఎక్కడినుంచి వచ్చారు, దాడులకు గల కారణాలపై చిలకలగూడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరో వైపు తల్లి రేణుక, కుమారుడు యశ్వంత్‌లకు కడుపులో బలమైన గాయాలు కావడంతో గాంధీ ఆస్పత్రి వైద్యులు వీరికి సర్జరీ చేశారు. గాంధీ ఎమర్జెన్సీ వార్డులో వీరు చికిత్స పొందుతున్నారు. ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య ఘటన స్థలంతో పాటు గాంధీ ఆస్పత్రిని సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్ట పగలు జరిగిన ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇది ఓ బూటకపు సర్వే

- పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

కాంగ్రెస్ ప్రభుత్వ బీసీలను అన్ని రకాలుగా మోసగించిందని ప్రొఫెసర్ మురళీ మనోహర్ అన్నారు. పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్లు తిరుమలి, రాధాకృష్ణ, నరేంద్రబాబు విశ్వేశ్వరరావులతో కలిసి మాట్లాడారు. సమగ్ర కులగణనలో బీసీలను కావాలనే విస్మరించారన్నారు. 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణనలో 51 శాతం ఉన్న బీసీలు 2024 నాటికి పెరగాలని, కాని సుమారు 40 లక్షల మంది జనాభా తగ్గినట్లు నివేదికలో ఇచ్చారని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగానే చేసిందన్నారు. సమగ్ర కులణనకు ముందు కనీసం నిపుణుల సలహా తీసుకోలేదని, మొదటిగా డెడికేటెడ్ కమిటీ ద్వారా చేస్తామని చెప్పి, ఆ తర్వాత బీసీ కమిషన్ ద్వారా చేస్తామని ప్రకటించారని, చివరకు ప్లానింగ్ కమిషన్ ద్వారా కులగణన చేపట్టారన్నారు. ఇందులోనూ అగ్రకులానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించారని, బీసీలు తగ్గిపోవడానికి ముఖ్యమంత్రి సామాజికవర్గానికి చెందిన పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో పూర్తిగా భ్రష్టుపట్టిందని, అసెంబ్లీ చూస్తేనే వారి పాలనకు అద్దం పడుతుందన్నారు. సమగ్ర సర్వేలో ప్రభుత్వంతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ హామీని ప్రకటించిన ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ కూడా ఫెయిల్ అయ్యారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం ఓసీల సంఖ్య పెంచారని ఆరోపించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ సింహాద్రి, దేవళ్ల సమయ్య, సతీశ్ కొట్టే తదితరులు పాల్గొన్నారు.-బేడా బుడగ జంగం జన సంఘం

IN THE COURT OF THE HON'BLE II Addl. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, At : MEDCHAL
O.S.No.980 of 2024

BETWEEN:
Smt.D.Raja Solochana & Others ...Plaintiffs
AND
The Tahsildar and all concerned ...Defendants
To
The all concerned ...Defendants

The above named Plaintiffs have filed the above suit for declaration to declare them as Legal Heirs of Late Daranipragada Surya Kiran Babu before this Hon'ble court. Please take notice that the above suit is posted on Date: 11-02-2025 at 10-30 a.m. before this Hon'ble court for your appearance along with written statement, failing which the matter will be heard and decided according to law.

// BY ORDER OF THE COURT //
Sd/-
S.KAMALAKAR
Advocate
Plot No.37, 1st Floor, Green Park, Suchitra, Hyderabad-500067

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి కోర్టు
ఓ.యస్.నెం. 262/2023

బిట్వీన్:
పొన్నూరి రమాకుమారి ...వాది
మరియు
కూచిపూడి చిట్టెమ్మ మరియు 2 వగైరాలు ...ప్రతివాదులు

టు:
3వ ప్రతివాది:-
కూచిపూడి రాజేష్ బాబు తండ్రి (లేటు) బ్రహ్మయ్య ఫ్లాట్.నెం.203, 2వఫ్లోర్, లక్ష్మమ్మ నిలయం కెపిసి మెయిన్ రోడ్డు, కృష్ణపురి, సౌత్ మారేడుపల్లి, సికింద్రాబాదు.
పనిచేయు ప్రదేశం:-
కేరాఫ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, తెలంగాణ. ఆఫీస్ ఆఫ్ అసిస్టెంట్ ఇంజనీర్/ఆపరేషన్, చిలుకూరు సెక్షన్, ఇబ్రహీంబాగ్ డివిజన్, సైబర్సిటీ సర్కిల్, నియర్ యస్టిఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్ హిమాయత్నగర్మం, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500 075.

పై నెంబరుగల దావాలో ఇందలి వాది పై కోర్టులో మీ పై మరియు మీ వగైరాలపై భాగపంపిణీ కొరకు దావా దాఖలు చేయగా మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై దావాలో మీ హాజరు నిమిత్తం ది.24.02.2025న వాయిదా అయి వున్నది. వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది ద్వారా కాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడ మైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా:24.02.2025
సత్తెనపల్లి
తేది:05.02.2025

జి.మార్కురావు,
వాది తరపు న్యాయవాది
సత్తెనపల్లి
సెల్:9397689096

IN THE COURT OF THE IIIrd JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.379 OF 2025

BETWEEN:
Rachna and another ...Plaintiffs
AND
MRO Nampally and another ...Defendants

SUMMONS

TO,
All Concerned (Defendant No.2)
Please take notice that the above named plaintiffs filed suit for declaration of plaintiffs as Legal heirs/ legal status of the Puneet Bhatnagar S/o Radha Saranlal Bhatnagar, who died on 14-07-2022, against the defendants. The above said suit stands posted to 04-03-2025 for your appearance and answer if any in the above said court at 10.30 A.M. Please come and appear before the Hon'ble court by persor or through an advocate, failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
M. Surya Prakash
K. Raja Rao
Advocates,
#1-8-315, Chikkadpally, Hyderabad.
Cell: 9908380063
Counsel for Plaintiff's

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: BHONGIR
OS NO. 14 OF 2010

Between:
Aluvalla Jayamma ...Plaintiff
AND
Sara Gouramma ...Defendant

NOTICE

TO,
Guluri Dasharatha Ramanjaneyulu Slo. Koteshwara Rao R/O. H-NO. 3-83 HanumanNagar Chaithanya puri colony Dilsukhnagar, Hyderabad.

Please Take the Notice that the above Named petioner/ Plaintiff filed the above Named Suit against Respondet/Defendet, and said case posted to 25-02-2025, for appearance of Defendet, Inspite of this notice if you the above Named Defendent Not fails to appear before Mentioned Hon'ble court on 25-2-2025 either in personal (or) Through an Advocate otherwise you will be set exparte and the Hon'ble court will passed appropriate Orde's on Merits.

"BY ORDES OF THE COURT."
CH. Narendra Prasad
P. Sreedhar
I. Kistaiah
N. Mahendra
Advocats, Bhongir

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- I AT : HYDERABAD
O.A.NO.98/2024

Between:-
Indian Bank
Hydershakote Branch .... Applicant
AND
M/s Sri Chaitanya Spoorthi Offset Printers & others .....Defendants
To,
1. M/s. Sri Chaitanya Spoorthi Offset Printers A Proprietary concern Represented by its prop. Smt. Dokku Vijaya Lakshmi, H.No. 11-5-417/2/A, Red Hills, Lakdikapool, Hyderabad - 500 004.
2. Smt. Dokku Vijaya Lakshmi, W/o. Dokku Raghu Ramaiah, Aged about 48 years, occ : Business, R/o. H.No. 1-35-32, Sanjay Gandhi Nagar Colony, Gamdhamguda, Hydershahkote, Golconda, Hyderabad - 500 091.
.....Defendants No. 1& 2

Whereas the Applicant has instituted an application under Section 19 of the Recovery of Debt and Bankruptcy Act 1993, against you for recovery of **Rs.34,08,584.56 ps** together with current and future interest and other reliefs. You are hereby required to appear on **10-03-2025** at 10-30 A.M. before the Debts Recovery Tribunal -I, at 3rd floor, Triveni Complex, Abids, Hyderabad -500001 in the forenoon in person or by a pleader/ advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default, the application will be heard and determined in your absence.

//BY ORDER OF DEBTS RECOVERY TRIBUNAL- I HYDERABAD
MY LAW FIRM & ASSOCIATES
M/s. Dyumani & Co.,
Advocates,
Flat No.A-407, Mathrusree Apts., 3-5-873, Hyderguda, Hyderabad - 29
Counsel for the Applicant

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NAKREKAL
O.S.NO: 157 OF 2020

Between:-
Mannem Yellaiah (Since died) and others ...Plaintiffs
AND
K. Rajashekar Reddy and others ...Defendants

To,
Defendants
01) K.Rajashekar Reddy S/o Ramachandra Reddy, Age:53 Years, Occ: Business, R/o Plot No. 101, Rams Residency, SBHC colony, Saidabad, Hyderabad.
02)K. Sujatha, S/o Venkateshwarlu, Age: 48 Years, Occ: House Hold, R/o H.No. 5-11-290/2,. Shanthi nagar, Nalgonda Town and Dist.

Take notice that the above named Plaintiff filed the above suit for relief of perpetual injunction against you and the said case is posted to 24-02-2025, for your appearance in the above case therefore your hereby directed to appear in persons or through advocate duly instructed before the Hon'ble Court at Nakrekal on 24-2-2025 at 10-30 A.M. without fail, if you failed to appear before the Hon'ble Court otherwise the matter will be decided against You as per Law.

"By Order of the Court"
MD. HAFEEZ
TS/2250/1999
ADVOCATE - NAKREKAL
Ph.No.9849586574

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE,MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S No. 966 OF 2024

BETWEEN:
Kuppala Venkatalaxmi and others .... Plaintiffs
AND
Tahsildar of Quthbullapur Mandal and another ...Defendants
To,
ALL CONCERNED ...Defendant No.2

NOTICE

Please take notice that the above said Hon'ble Court has directed to issue notice to you to appear before the said Hon'ble Court vide in O.S.No. 966 of 2024 on the file of Prl.Junior Civil Judge court at Medchal, the plaintiffs are filed the suit for the relief to declaration to declare the plaintiffs are legal heirs of Late Kuppala Mallikajuna Rao and above said case is posted to **17-02-2025** for your appearance, make it convenient to appear on the said dated at 10:30 am either in person or through your counsel failing which the matter will be decided in your absence and you will become exparte from the court proceedings. Hence, be present before the said Hon'ble Court on 17-02-2025 in person or through your Counsel by 10:30 A.M without fail.

// BY ORDER OF THE COURT //
M/s.
BURMA CHAKRAPANI
(E.No. TS/112/1992)
BANTU ANIL
SARA RAMESH
ADVOCATES
G-1, Sai Datta Apartment, Central Park, Kompally Municipality, Gandimaissama-Dundigal Mandal, Medchal-Malkajgiri District.
Ph: 9848068958.

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE AT BIDAR
OS NO. 88/2017

Md. Shafi Qureshi Plaintiff
Versus
Azeem Shah Khan and others Defendants

Sub: Suit for specific performance of contract.
Summons to Defendant No.2:
Khursheed Jahan Ara W/o Yousuf Khan (d/o Habeeb Khan) R/o H.No. 8-13-139/P/164, King's Colony, Shastripuram road, Hyderabad-TS.

Whereas, the above named plaintiff, has filed the suit against the defendants, for seeking the relief of specific performance of contract etc., in respect of the suit schedule property. This Honble court issued suit summons through ordinary course and through RPAD. In-spite of which the said defendant no.2 not received summons and not appeared in this Honble court. Therefore the above matter fixed on 10-03-202-5 at about 11.00 am for hearing. Hence you are required to appear before this Honble court by person or through pleader duly authorized by you to answer the claim of the plaintiff. Otherwise the matter will be heard and determined in your absence ex-parte.

Given under my hand and the seal I of the court this the 6th day of February 2025 at Bidar.

By Order of the Court

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.No. 10/2024

Between:
నట్ల సర్వారాయుడు & మరియొకరు ...అప్పెల్లెంట్స్
మరియు
అత్తిలి ఉమా మహేశ్వరి @ ఉమ & అదర్స్ ... రెస్పాండెంట్స్

To, రెస్పాండెంట్-8 :
ఆర్8) విశ్వనాథపల్లి ఈశ్వరి భర్త: రఘు రామయ్య, R/o. C/o. P.S.R. స్వామి, డోర్ నెం. 8-7-189, నమతానగర్, పాత బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011

పై నెంబరు అప్పీలులో 8వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం ది. 24.02.2025నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉ॥ 10.30 ని॥ లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 24-02-2025

ఇట్లు
వై.యు.ఎస్.వి.వి. సుబ్బారావు
అప్పెల్లెంట్స్
తరుపున న్యాయవాది
మచిలీపట్నం.
మచిలీపట్నం.
తేది: 06.02.2025

IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE AT SURYAPET
O.S.NO. 240 OF 2022

Between:
బెల్లంకొండ తిరుపతమ్మ W/o వెంకటాద్రి వయస్సు: 60 సం॥ వృత్తి: గృహిణి సూర్యాపేట ...Plaintiff
AND
తుంగతుర్తి రామేశ్వరి & others ...Defendant

To:
ప్రతివాది నెం॥1 తుంగతుర్తి రామేశ్వరి భర్త: బిక్షమయ్య వయస్సు: 53 సం॥ వృత్తి: గృహిణి H.No: 3-7-115/3 ఇందిరానగర్, ఉప్పల్, హైదరాబాద్.

పై వాది మీపై అప్పు బాపతు బాకి రూపాయలు రాబట్టుట కొరకై కోర్టులో దావా వేసినారు. మీకు పలుమార్లు సమన్లు పంపినను అందక తిరిగి వచ్చుచున్నవి. పై కేసు మీ హాజరు కొరకై ది:**21-02-2025** నాటికి వాయిదా వేసియు న్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం గం. 10-30 ని..లకు కోర్టు వారి యెదుట మీరు గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియ జేసుకొనగలరు. లేనిచో పై కేసు మీకు వ్యతిరేక ముగా తీర్పు చేయబడును.

(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
M.ESHWAR KUMAR
B.Com. (Hon's), LL.B
Advocate & Notary
H.NO,3-1-72 MRO Office Road, SURYAPET-508213
వాది తరపు న్యాయవాది

IN THE COURT OF 10 th ADDL.CHIEF JUDGE-CUM-MACT (FTC), CITY CIVIL COURTS. At: Chatta Bazar, Hyderabad.
MVOP No. 1008 of2024

BETWEEN:
Praveen Kumar Raparthi, ...Petitioner/s.
AND:
Euro Cab Services Private Limited, & Anothers. ...Respondent/s.
To,
Euro Cab Services Private Limited, Rep. By: Rajesh Kumar, Age: Major, Occ: Business, R/o: Plot No.142, Matrusri Nagar, Miyapur, Serilingampally, Telangana-501511

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on 14-02-2025 by 10.30 a.m., the matter will be decided in your absence.

(By Order of the Court)
PUTTA THIRUPATHI REDDY
ADVOCATE
Flat No:1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060.
Phone: 9440687160.

IN THE COURT OF THE HON'BLE IInd SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
O. S. No. 463 of 2024

Between:
Smt. S. Sulochana and 2 others ...Plaintiffs
AND
1. Sri. R Shankar Narayana,
2. All Concerned ...Defendants
To,
All concerned

Whereas, the Plaintiffs instituted the suit to declare the Plaintiffs i.e., 1. Smt. S. Sulochana, 2. Smt. S.Sravani, 3. Sri. Manohar. S as the legal heirs of Late Mogilappa in respect of the Plaint Schedule Property i.e. All that property bearing No.42-600/145 [present H No. 42-602/3], on Plot No.145 in Survey No.357/1 and 357/3, admeasuring 266.66 sq. yards or 222.92 Sq. Mts. situated at Mehidijung Colony, Eat Gayathri Nagar, Street No.5, Moulaali, Malkajgiri Municipality, Medchal Malkajgiri District, Telangana – 500040 and bounded by; North: 25' wide road; South: Plot No.159; East: Plot No.145 & 156 and West: Plot No.166. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 19th day of February 2025 at 10-30 O' Clocks, to answer the claim and further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.

Take notice that in default of your appearance and to file your written statement thereafter within 30 days the suit will be heard and determined in your absence.

//By order of the Court //
M/s. Chavan & Associates Law Firm
Adv. Chavan Dhananjay
COUNSEL FOR PLAINTIFFS
Flat No. 101, 1st Floor, M J Khiaban Apartment, H. No.3-4-851/Part, Above Sri. Veerabhadra Kirana Stores, Barkatpura Chaman, Barkatpura, Hyderabad-500 027. (M) 98330 23625

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE AT : SANGAREDDY
E.P.NO. 35 OF 2023
IN
O.S.No. 210 OF 2010

BETWEEN:
M/S.MARGADARSI CHIT FUND PVT. LTD., ...Decree Holder
AND
MR. NIZAMUDDIN MOHD. & others .....Judgement Debtors
J.D.R.No. 2. Mr.P.Srinivas Rao S/o P. Rajeshwar Rao a/a 48 Yrs R/o Plot No.180-G, Survey No.333 ,Tellapur (V) Ramachandrapuram (M) Sangareddy District, Present Residing at H.No. 2-2-21/A Sai Krupa North Regent Apts.,Bagh Amberpet, Hyderabad. ....Judgement Debtors

Take notice that the Decree Holder filed the E.P for recovery of Rs. 31,37,223=00 (Rs. Thirtyone Lakhs Thirty Seven Thousand Two hundred and Twenty three only) before the Hon'ble II Addl Dist Judge at Sangareddy and case is posted on 06.03.2025 for your appearence. You should appear or can engage an Advocate on your behalf to represent the matter ,Orelse, case will be decided on the basic of the meterial available on records as pe law.

//BY ORDER OF THE COURT //
B.SANJEEVA REDDY
COUNSEL FOR THE DISPUTENT
CELL: 9849503216, 8008984333

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA AT: CHEVELLA
I.A.NO. 1393 OF 2019
IN
O.S. NO. 207 OF 20221

BETWEEN:
NARSAMMA AND OTHERS ...PLAINTIFFS
VS
YADAIAH& OTHERS ... DEFENDANTS

TO
D4. Smt. M. Sabita W/o. late Sainath D/o. Yadaiah, Aged 33 years, occ: Housewife, R/o. H.No. 3-5, Gangaram, Chandanagar, Hyderabad, Telangan dist.,

Please take notice that, the Plaintiff named herein above filed a Suit against you for partition and separate possession and the notices/summons were sent on your addresses but you all avoided to take notices/summons. The above suit stands posted to 17-02-2025 for your written statement and counter if any.

Therefore, please make it be convenient to present on 17-02-2025 before the Hon'bleSenior Civil Judge, at Chevella at 10:30 AM either personally or through Advocate with your written statement and counter if any. Failing which please note that, the matter will be heard and decided in your absence as per material papers available on record. Hence, this notice.

//BY ORDER OF THE COURT//
M.GOVARDHAN
ADVOCATE
R.C,.PURAM
SANGAREDDY DISTRICT

పబ్లిక్ నోటీసు

మాహిష్మతి ప్రొడక్షన్స్‌లో దర్శక నిర్మాతగా రామకృష్ణ తోట నిర్మించిన, షూటింగ్ చేయబడిన "ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు (తాత్కాలికంగా పెట్టిన పేరు) యొక్క పూర్తి హక్కులు, Intellectual ప్రాపర్టీస్ తో సహా యావత్తు హక్కులను వ్యాపార నిమిత్తం అప్పుగా తీసుకున్న రొక్కం (రుణం) తీర్చు నిమిత్తంగా నా క్లైంట్ కొండూరు మురళి అలియాస్ శరత్ వర్మ గారి బ్యానర్ అయిన స్టూడియో 26 పిక్చర్స్ కు స్వతహాగా, స్వహతో ఉండి, ఎవరి ప్రోద్బలం లేకుండా పూర్తి సమ్మతంతో ఈ చిత్రం యొక్క పూర్తి హక్కులను ట్రాన్స్ఫర్ చేసి (రాసి) ఇవ్వడం జరిగింది. ఇందులో రాసి సింగ్, సిద్ధార్థ మీనాన్, దిలీప్ కుమార్ ఇతరులు నటించిన యొక్క చిత్రం. ఇక నుంచి ఈ చిత్రానికి సంబంధించిన ఏ లావాదేవీలైన నా క్లైంట్ బ్యానర్ అయిన స్టూడియో 26 picturesకు సంపూర్ణ హక్కులు కలవు.

ఈ చిత్రానికి పనిచేసిన ఆర్టిస్టులు, (technicians లు మాహిష్మతి ప్రొడక్షన్స్ లో చేసిన అన్ని అగ్రిమెంట్లు స్టూడియో 26 pictures బ్యానర్‌లో జరిగినట్లుగా నిర్ధారించబడును. దీనికి సంబంధించిన ఎటువంటి అభ్యంతరాలైన 15 రోజులలో మా దృష్టికి తీసుకుని రావలెను. లేని యెడల భవిష్యత్తులో మేము ఏవిధముగా బాధ్యులముకాము అని విజ్ఞప్తి చేయడమైనది.

ఎవరైనా వ్యక్తులు గాని, భాగస్వామ్య సంస్థలు కాని, కంపెనీలు కాని ఈ చిత్రం యొక్క ప్రొడక్షన్ హక్కులు, పంపిణీ హక్కులు, ప్రదర్శన హక్కులు మరియు ఇతర లావాదేవీలా కొరకు స్టూడియో26 pictures అధికార ప్రతినిధి అయిన శ్రీ కొండూరు మురళి (శరత్ వర్మ)ను ఈ క్రింది ఈ - మెయిల్ id లో సంప్రదించ గలరు.
konduru.sarath@gmail.com

Mohamad Imtiaz, B.Sc., LLB
Advocate, Plot No. 180, Defence Colony, Sainikpuri, Secunderabad, Telangana-500094.
Cell no: +91 98491 42598

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE,R.R.DISTRICT AT: RAJENDRANAGAR
O.S.No.91 OF 2024

Between:
Smt.Neharika Varma ...Petitioner/Plaintiff
AND
The Tehsildar/MRO & others ....Respondents/Defendants
To,
All Concerned (Defendant No.3)

Please take notice that the Petitioner/Plaintiff has filed the above suit against you and others. That you being defendant no.3 in the above suit and the Hon'ble Court was pleased to order summons to you through this publication and posted the above case to 03.03.2025 for your appearance at 10.30 am. If you fail to attend before Hon'ble Court in the above case in person or through your counsel on the said date and time, the matter will be decided in your absence.

M/S.N.LALITHAREDDY,
V.Neeraja,
G.Kavitha Reddy,
I.Ravinder Reddy,
U.Swathi
N.Niranjan Reddy
. Advocates,
#2-2-72, Upper Pally, RajenderNagar (M),R.R.Dist.
Cell no 9247817735

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT CUM-IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE SANGA REDDY AT: SANGAREDDY
E.P. No. 80 OF 2024

BETWEEN:
1-MR .MOHD MAHBOOB S/o.Mohd Chand Pasha, Aged about 35 years, Occ: Business, R/o H.No.13-1-1233/178/A,Natraj Nagar, Jhira, Asif Nagar, Hyderabad
2-MR.SHAIK MOHD HAROON RASHEED S/o.Shaik Abdul Nabi, Aged about 43 years, Occ: Business, R/o H.No.13-1-1236/263,Ganga Bowli, Hyderabad
3-MR.SYED MAHBOOB S/o.Syed Pasha, Aged about 39 years, Occ: Business, R/o H.No.13-1-1233/106 Natraj Nagar,Tappachabutra Karwan ,Asif Nagar , Hyderabad
4-MR .ANWAR SHAREEF KHAN S/o.Mohd Dule Khan, Aged about 41 years, Occ: Business, R/o H.No.13-1-1233/160,Natraj Nagar, Asif Nagar, Hyderabad.
...DECREEHOLDERS
AND
MR.ATMAKUR AKASH S/o.Mr Vallabdas Atmakur, Aged about 35 years, Occ: Business, R/o H.No.8-2-316/7/A,Plot No: 14, Khairtabad Banjara Hill, Hyderabad
...JUDGMENT DEBTOR

Please take notice that the above named Decree Holders has filed the above Execution Petition against you Vide EP No:80/2024 and the same is pending before the above said court and matter is posted on 27-2-2025 at: 10.30.A.M for your appearance and counter if any either in person or with counsel otherwise the matter will be decided as per Law. Hence this Notice

//BY ORDER OF THE HONBLE COURT//
MOHD ABDUL ALI
ADVOCATE
Office at # 16-8-913/3/D, Malakpet, Hyderabad -500 024, T.S. CELL No:8247571106

వార్డు కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రజాపాలన పథకాల కోసం జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గురువారం జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్-14 జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని గురువారం అబిడ్స్‌లోని కార్యాలయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎంఎస్ శైలజా తెలిపారు. సర్కిల్-14 పరిధిలో ఇప్పటివరకు 500 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేస్తున్నామన్నారు.

'జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి'

- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో బీసీ జనాభా దామాషా ప్రకారం ఎంత జనాభా ఉంటే అంతే శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఈ నెల 22న విస్తృత సమావేశం నిర్వహించి, ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీల జనాభాను తక్కువగా, ఓసీల జనాభాను ఎక్కువగా చూపించిందని, కావాలనే సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఇందుకు పూనుకున్నారని ఆరోపించారు. కులగణనపై వెంటనే రీకౌంటింగ్ చేయాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధతకై రోడ్డు మ్యాప్ చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కోలా జనార్ధన్, వేముల రామకృష్ణ, పి.సుధాకర్, జి.మల్లేష్, అరుణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

'పది'పై ప్రత్యేక దృష్టి!

- మెరుగైన ఫలితాలు, ఉత్తీర్ణత కోసం టీచర్ల కసరత్తు..
- వెనకబడిన విద్యార్థులపై ఫోకస్
- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- పది ఫలితాల్లో వందశాతమే లక్ష్యంగా ప్రణాళికలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పదోతరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు వచ్చేనెలలో జరగనున్న పదోతరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి ఆధ్వర్యంలో మండల విద్యాధికారులు, హెడ్‌మాస్టర్లు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలకు సంబంధించి సుమారు 70వేలకుపైగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం పరీక్ష కేంద్రాలను గుర్తించే పనిలో జిల్లా విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా, జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు ముందుకు సాగుతున్నారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టిని కేటాయించారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వార్షిక పరీక్షలకు దోహదపడేలా స్పెషల్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు విద్యార్థులకు ఎంతో దోహదపడుతాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈ నమూనా పరీక్షలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు సైతం దీమా వ్యక్తం చేస్తున్నారు. డీఈవో ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు పదోతరగతి విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహిస్తూ.. ఏ సబ్జెక్టుల్లో విద్యార్థి వెనకబడి ఉన్నాడో ఆ సబ్జెక్టులో రాణించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా సబ్జెక్టులపై సులువుగా అర్థమయ్యేలా అవగాహన కల్పిస్తున్నారు.



స్పెషల్ క్లాసులు..

విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రస్తుతం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో సబ్జెక్టుల వారిగా ప్రత్యేక తరగతులను ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు విద్యార్థులు ప్రిపరేషన్ అయిన ప్రశ్నలు అడగడంతోపాటు పరీక్షలను నిర్వహిస్తున్నారు. వార్షిక పరీక్షల్లో ఎలాంటి భయం లేకుండా అవగాహన కల్పిస్తున్నారు. తాము చెప్పిన సబ్జెక్టును విద్యార్థులు సైతం పూర్తిగా అర్థమయ్యాయని.. వచ్చే వార్షిక పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తామని ఉపాధ్యాయులు తమ దీమాను వ్యక్తం చేస్తున్నారు.

పది విద్యార్థులకు స్నాక్స్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. గడిచిన కొద్దిరోజులుగా విద్యార్థులకు ప్రత్యేక క్లాస్‌లతో పాటు నమూనా పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు. దీంతో ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా పాఠశాలల పనివేళలు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతున్నాయి. ప్రత్యేక క్లాసుల నేపథ్యంలో విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడకుండా...వారిలో మానసిక ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యాన్ని పంచేందుకు ప్రతి రోజూ సాయంత్రం పోషకాలతో నిండిన స్నాక్స్ (అల్పాహారం) అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు పాఠశాల ఖాతాల్లోకి డబ్బులు కూడా జమ చేసింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోజుకు ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున ఖర్చు చేసి స్నాక్స్ అందిస్తున్నారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ముందుకు..

ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్



పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ముందుకుసాగుతున్నాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. వార్షిక ఫలితాల్లో జిల్లాను ముందువరుసలో ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తున్నాం. ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

విద్యార్థులకు నులిపురుగుల

నివారణ మాత్రలపై అవగాహన కల్పించాలి



- 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం
- జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా హైదరాబాద్ జిల్లాలో నులిపురుగుల నివారణ మాత్రలు 1-19 ఏండ్ల లోపు పిల్లలకు నిర్దేశించిన మోతాదు మేరకు వేయాలని అదనపు కలెక్టర్ జి.ముకుంద రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల శారీరక ఎదుగులకు సంబంధించి డి-వార్మింగ్ టాబ్లెట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈనెల 10న నిర్వహించు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా జిల్లాలో ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో, మదర్సాల్లో, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాల్లో 3863 పాఠశాలల్లో 1-19 సంవత్సరాలలోపు 10.17లక్షలకుపైగా పిల్లలు ఉన్నారనీ, వారందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను వేయించాలని తెలిపారు. నేటి నుంచి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ప్రార్థన సమయంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలపై అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ 1-19 ఏండ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ను తప్పనిసరిగా వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, డీఈవో ఆర్.రోహిణి, సీఎంవోహెచ్ డాక్టర్ పద్మజ, జిల్లా అధికారులు జి ఆశన్న, ఆర్.కోటజీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్సీ కంబైండ్ జియో సైంటిస్ట్

పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి ఈ వెంకటాచారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

యూపీఎస్సీ కంబైన్డ్ జియో సైంటిస్ట్ ప్రిలిమినరీ పరీక్షను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యూపీఎస్సీ కంబైన్డ్ జియో సైంటిస్ట్ ప్రిలిమినరీ పరీక్ష-2025 నిర్వహణపై సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లు, స్థానిక అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న యూపీఎస్సీ కంబైండ్ జియో సైంటిస్ట్ ప్రిలిమినరీ పరీక్షను శాంతియుతంగా పక్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరీక్ష 9వ తేదీన ఉదయం 9:30 నుంచి 11:30 వరకు మధ్యాహ్నం 2. 00 గంటల నుంచి 4.00 గంటల వరకు నిర్వహించనున్నారు. 803 మంది అభ్యర్థుల కోసం జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జామ్ పకడ్బందీ నిర్వహణకు లోకల్ ఇన్స్పెటింగ్ ఆఫీసర్లను, రూట్ ఆఫీసర్లను, పరీక్ష కేంద్రం నిర్వాహకులను నియమించామన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని ఆయన తెలిపారు. కేంద్రం గేట్లు ఉదయం 9.00 గంటలకు, మధ్యాహ్నం 1.00 గంటలకు మూసి వేయడం జరుగుతుందనీ, కావున అభ్యర్థులు కేంద్రాలకు ఒక గంట ముందే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రంలోనికి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, క్యాలిక్యులేటర్లు, పెన్‌డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకొని రావడానికి వీల్లేదన్నారు. అభ్యర్థులు తమ వస్తువులకే తామే బాధ్యులని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రూట్ అధికారులు, లోకల్ ఇన్స్పెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 14న రాష్ట్ర బంద్, నిరసనలు

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 14న రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి సీఎం ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల దిష్టి బొమ్మలను దహనం చేయాలని, వారిని అడ్డుకుని నిరసనలు తెలపాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంలో జస్టిస్ షామీర్ అక్తర్ నివేదికను ఆమోదించే ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజ్యాంగ నిబంధనలు పాటించకుండా జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆర్టికల్ 338 ప్రకారం సంప్రదించకుండా రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి ఏకపక్షంగా ఎస్సీ వర్గీకరణకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల మేరకు రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగలు కుట్రలు పన్ని సామాజిక డ్రామా, రాజకీయ కుట్రలకు పాల్పడి మాదిగ కులస్థులకు అత్యధికంగా రిజర్వేషన్లను 9 శాతం కేటాయించి, మాల కులస్తులను తక్కువ జనాభాగా చూపి మాలలను అణిచివేయడానికి సిద్ధం అయ్యారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం కాల రాసిందని, రాజ్యాంగ నిబంధనలను అవమానం చేసినందుకు ఈ నివేదికను అమలును నిలుపుదల చేయాలని కోరుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ప్రొఫెసర్ డా.వి.ఎల్.రాజు రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 14న నిర్వహించే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జేఎన్.రావు, ప్రధాన కార్యదర్శి నక్కా దేవేందర్ రావు, అల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి నరేష్, డీబీపీ నగర నాయకులు చిపర్తి సుబ్బారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుంగా జయరాజు తదితరులున్నారు.

టీజీవో డైరీ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన సాంకేతిక విద్య శిక్షణ మండలి సెక్రటరీ ఈఆర్ ఎ.పుల్లయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

టీజీవో హైదరాబాద్ జిల్లా డైరీ తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణ మండలి సెక్రటరీ ఈఆర్.ఎ.పుల్లయ్య చేతుల మీదుగా టీజీవో హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎంబీ కృష్ణ యాదవ్, సెక్రటరీ ఖాదర్, ఈసీ సభ్యుడు బి శ్రవణ్ కుమార్ పలువురు ప్రముఖల సమక్షంలో ఎస్.బీ.టీ.ఇ.టీ. కార్యాలయంలో డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీవో హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎంబీ. కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఇది సాంకేతిక విద్యా రంగంలోని విద్యార్థులు, నిపుణులు అధ్యాపకులకు సమగ్ర మార్గదర్శిగా ఉపయోగపడేలా రూపొందించబడినదని, ఈ సంవత్సరం ఎడిషన్ అకడమిక్, ప్రొఫెషనల్ ల్యాండ్ స్కేప్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుందని, అమూల్యమైన వనరులు, అభ్యాసం, అభివృద్ధికి నిర్మాణాత్మక విధానాన్ని అందిస్తుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

దాడులు అరాచకాలపై ప్రత్యేక సమావేశాలు జరగాలి

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులు అరాచకాలపై ప్రత్యేక సమావేశాలు జరగాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి అన్నారు. ఈ మేరకు గాంధీనగర్ ఉద్యమకారుల రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 9న మేడిపల్లి, పీర్జాదిగూడ, ఉప్పల్ ప్రాంతంలో జరుగు ఉద్యమకారుల మహిళా వేదిక తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని ప్రముఖ రచయిత్రి గోగు శ్యామల జూపాక సుభద్ర, నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి, కోశాధికారి చంద్రన్నప్రసాద్, కళాకారుల వేదిక ప్రధాన కార్యదర్శి డోలకు యాదగిరి చేతుల మీదగా కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ తరగతులలో ఉద్యమకారుల భవిష్యత్తులో తీసుకోబోయే కార్యక్రమాలు గత ప్రభుత్వం ఉద్యమకారులకు చేసిన మోసాలు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడుల గురించి సనాతన ధర్మాలపై మతవాదులు చేస్తున్న ప్రచారాలపై మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై శిక్షణ శిబిరాలు ఉంటాయని రాజకీయ నాయకులు ప్రొఫెసర్‌లు, రచయితలు నిశ్చయతులైన వాక్తల ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి మహిళా వేదిక రాష్ట్ర నాయకులు జే.ఇందిరా, పి.ధనలక్ష్మి, బాకారం లావణ్యలతో పాటు అనేకమంది మహిళా ప్రముఖులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేస్తున్నాం

- ట్రెస్మా రాష్ట్ర అధ్యక్షుడు మదుసూదన్, రాష్ట్ర కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేస్తున్నామని ట్రెస్మా రాష్ట్ర అధ్యక్షుడు మదుసూదన్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ తెలిపారు. ముషీరాబాద్ మండలం (తెలంగాణ గుర్తింపు పాఠశాల సంఘం) ట్రెస్మా నూతన కమిటీకి గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రెస్మా రాష్ట్ర అధ్యక్షుడు మదుసూదన్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, ట్రెస్మా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేశ్వర రావు, ముషీరాబాద్ మండలం ఉప విద్యాధికారి శ్రవణ్ కుమార్, రిటైర్డ్ డీప్యూటీ ఈవో చిరంజీవి, డీప్యూటీ ఐఓఎస్ లు స్వరూప రాణి, జయలక్ష్మీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ మండలం ట్రెస్మా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన సయ్యద్ అహ్మదుల్లా భక్తియారి, అంకం శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు వెంకటేష్, కోశాధికారి టి.మురళధర్ రావులకు ముఖ్య అతిథులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ట్రెస్మా మాజీ అధ్యక్షుడు రఘు మంచాల, మాజీ ప్రధాన కార్యదర్శి ఎరిశెట్టి ప్రకాష్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రెస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ మాట్లాడుతూ... సీబీఎస్ పేర్లతో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని కొందరు అంటున్నారని, కానీ మాకు వర్తించదన్నారు. మేము ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించడంలో కృషి చేస్తామన్నారు.

లో ప్రెషర్ నీటి సమస్య పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్ పరిధిలో 'లో ప్రెషర్ నీటి' సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం వారు అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లోని ఓల్డ్ ఏజ్ హెూం లైన్ లో పర్యటించి స్థానికంగా నల్లా నీరు తక్కువ ప్రెషర్ తో వస్తుందని సరిపడా నల్లా నీరు రావడంలేదని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా సమస్యని కార్పొరేటర్ పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే సమస్యని పరిష్కరించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మధు, పార్వతి, చిట్టక్క, మంగమ్మ, కమలమ్మ బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

'వెట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి'

- స్వేచ్ఛా గమనం కూటమి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వెట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని స్వేచ్ఛా గమనం కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'స్వేచ్ఛా గమనం కూటమి' ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య దిశ డైరెక్టర్ ఇసిడోర్ ఫిలిప్స్, టీఎస్ఎల్ఎస్ఏ సభ్య కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి, నల్సార్ న్యాయ విశ్వవిద్యాల యం ప్రొఫెసర్ డి.బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ తెలంగాణలో మానవ అక్రమ రవాణా అంతం చేయడానికి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో అందరూ కలిసి పని చేయడానికి ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బాల కార్మికులకు పునరావాసం కల్పించడంలో ప్రభుత్వానికి సహకరిస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయురాలు ఉమా సుధీర్, ఫౌండేషన్ ఫర్ నషే నేబుల్ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.కె.కృష్ణన్, న్యాయవాది మేరక మణి, పీస్ డైరెక్టర్ కె.నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలను రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక సీఎం రేవంత్

- అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో కులగణన నిర్వహించి దేశ చరిత్రలో బీసీలను గుర్తిం చడమే కాకుండా వారిని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక సీఎం ఎ.రేవంత్ రెడ్డి అని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి లక్ష్య సాధకుడని ఆయన చెప్పారు. గురువారం వడ్డెర సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ గత సీఎం కేసీఆర్ సామాజిక అన్యాయానికి పాల్పడగా నేటి సీఎం రేవంత్ రెడ్డి ఆయా వర్గాల సాధికారత కోసం నిబద్ధతతో అడుగు లేస్తున్నారని అభినందించారు. సామాజిక సాధికారత సాధనలో సీఎం రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శమన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా బీసీ కులగణన చేపట్టి దశాబ్దాల కాలంగా వెనకబడిన తరగతుల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం ఎ.రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడమే కాకుండా ఒకవేళ న్యాయ స్థానాల్లో చట్టపరమైన చిక్కులు ఎదురైతే ప్రస్తుతానికి పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తామని అసెంబ్లీ వేదికగా ప్రకటించడం, బీసీ సామాజిక వర్గాల వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యో, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడమే సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఘనంగా రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసులు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠిలోని డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో ఉన్న రాష్ట్ర కార్యాలయంలో గురువారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఆయనకు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్. రామాంజనేయులు, కార్యదర్శి ఎన్ సునీల్ రాజ్, ఉపాధ్యక్షులు ఏ చంద్రప్రకాష్, జి నరసింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జె విజయ్ కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ హక్కుల దండోరా కృతజ్ఞతలు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ వర్గీకరణ అంశంలో రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించినందుకు మాదిగ హక్కుల దండోరా కృతజ్ఞతలు తెలిపింది. ఇందుకు పూర్తిగా సహకరించిన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మాదిగ శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు తదితరుల కు మాదిగ హక్కుల దండోరా ధన్యవాదాలు తెలిపింది. మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ, గౌరవ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఎక్కువగా 9శాతం రిజర్వేషన్లు కల్పిస్తే సంతోషం చెందకుండా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 10 శాతం రిజర్వేషన్లు కావాలని మాదిగలను తప్పు దారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు బీజం పడినందున మంద కృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళి 'లక్ష డప్పులు-వేల గొంతుకలు' కార్యక్రమం చేపట్టాలని వారు సూచించారు. ఈ సమావేశంలో దండోరా సలహాదారులు బుగ్గ మైసయ్య, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అందెల భవాని, రోజారాణి, నాయకులు ప్రవీణ్ మాదిగ, పెండ్యాల రామన్న, డప్పు వీరస్వామి, బండారు అశోక్ వర్ధన్, మహేష్, చందు తదితరులున్నారు.

కుష్టు రహిత సమాజాన్ని సాధిద్దాం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కుష్టు రహిత సమాజాన్ని సాధిద్దామని గాడి కాన బస్తీ దవఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష అన్నారు. గురువారం గాడి కాన బస్తీ దవాఖాన పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుష్టి వ్యాధి మచ్చలు సహజ చర్మం రంగు కంటే తక్కువగా లేదా రాగి రంగు కలిగి ఉంటాయన్నారు. మచ్చలపై స్పర్శ ఉండదని దేహంలో ఏ ప్రదేశంలో నైనా రావచ్చన్నారు. ఒకటి నుండి ఐదు మచ్చలు ఉన్నవారికి ఆరు నెలల సమయం, ఆరు కన్నా ఎక్కువ మచ్చలు ఉన్నవారికి 12 నెలల సమయంలో చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుందన్నారు. శరీరంలో కుష్టి వ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుందన్నారు. కుష్టు వ్యాధి నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఐదు సంవత్సరాలు పడుతుందన్నారు. కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని దీనికి వయస్సు లింగ బేధం లేదన్నారు. కుష్టు వ్యాధి వంశం పరంపర్యం కాదని, శాపం పాపం అంతకన్నా కాదన్నారు. కొంతమందికి అపోహ పడతారని అది నిజం కాదని చెప్పారు. కుష్టి వ్యాధి సోకిన వారికి 12 నెలల్లో పూర్తిగా నయమై మామూలుగా అవుతారన్నారు. ఈ వ్యాధి వల్ల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ పీఎమ్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎం చిత్ర, ఆశ వర్కర్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.





లవీనా... భర్త, ఇద్దరు పిల్లలతో హాయిగా సాగిపోతున్న ఆమె జీవితంలో క్యాన్సర్ ప్రవేశించింది. కుటుంబాన్ని ఓ కుదుపు కుదిపేసింది. ఆమెనే కాదు భర్తను కూడా క్యాన్సర్ చుట్టుముట్టింది. ఇక వారి బాధలు వర్ణనాతీతం. అన్ని ఇబ్బందుల్లోనూ పిల్లలను కాపాడుకోవాలనే ఆమె సంకల్పం ముందు క్యాన్సర్ ఓడిపోయింది. ఆ వ్యాధిని ధైర్యంగా జయించి ఇప్పుడు ఏకంగా లక్షల టర్నోవర్‌లో వ్యాపారం చేస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన ఆమె పరిచయం...

అచంచల సంకల్పం ఆమె సొంతం



ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ నగరానికి చెందిన లవీనా ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈమె భర్త కూడా ఓ ప్రైవేట్ ఉద్యోగి. వీరికి ఇద్దరు పిల్లలు. హాయిగా సాగిపోతున్న వారి జీవితంలోకి క్యాన్సర్ మహమ్మారి ప్రవేశించి ఒక్క కుదుపు కుదిపేసింది. 2010లో ఆ జంటకు క్యాన్సర్ సోకినట్టు నిర్ధారణ అయ్యింది. లవీనాకు రొమ్ము



క్యాన్సర్ కాగా, ఆమె భర్తకు నోటి క్యాన్సర్ వచ్చింది. మధ్యతరగతికి చెందిన వారికి చికిత్స తీసుకోవడం అత్యంత భారంగా మారింది. ఒక వైపు చికిత్సకు అయ్యే ఖర్చు, మరో వైపు కుటుంబ పోషణ, పిల్లల చదువులు ఇవన్నీ ఎలా నెట్టుకురావాలో అర్థంకాక ఆవేదన చెందారు.

దొరికిన చోటల్లా అప్పులు చేసి

క్యాన్సర్ బారి నుండి ఏదో రకంగా బయట పడి తమ పిల్లల్ని చూసుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. స్నేహితులు, బంధువులు, తెలిసిన వాళ్ళ దగ్గర ఎంత దొరికితే అంత అప్పు చేసి చికిత్స చేయించుకున్నారు. అవి తీర్చగలమనే నమ్మకం కూడా అప్పట్లో వారికి లేదు. కానీ వ్యాధిని జయించాలనే సంకల్పం మాత్రం ఉంది. ఎంతో బాధతో కూడుకున్న కీమోథెరపీ, రేడియోథెరపీలు చేయించుకొని చివరకు కోలుకున్నారు. కానీ ఆర్థిక సమస్యలు మాత్రం చుట్టుముట్టాయి. కనీసం తిండి కూడా లేని పరిస్థితి. కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కాలేదు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక చివరకు చనిపోవాలని కూడా నిర్ణయించుకున్నారు.

సరదాగా నేర్చుకున్న కళతో...

లవీనా ఎలాగో క్యాన్సర్ నుండి కోలుకొని మామూలు స్థితికి వచ్చింది. కానీ ఆమె భర్తకు మాత్రం నోటి క్యాన్సర్ కారణంగా వైద్యులు మాట రావడానికి ఇంకా టైం పడుతుందని చెప్పారు. కష్టాల



నుండి బయట పడేందుకు ఉన్న ఇంటిని సైతం అమ్మేసుకున్నారు. లవీనానే ధైర్యం చేసి కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ఉపాధిని వెదుక్కొనే పనిలో పడింది. అలాంటి పరిస్థితుల్లోనే ఆమెకు చిన్నప్పుడు సరదాగా నేర్చుకున్న ఫుడ్ కోర్సు గుర్తుకొచ్చింది. అలా సరదాగా నేర్చుకున్న ఆహార సంరక్షణ కోర్సు ఇలా తమ బతుకులు బాగు చేసుకునేందుకు ఉపయోగపడుతుందని ఆమె అస్సలు ఊహించలేదు. ఆ కోర్సులో భాగంగా మురబ్బా, ఊరగాయలు, జామ్‌లు తయారు చేయడం నేర్చుకున్న కళే ఇప్పుడు తనకు జీవనాధారం అని భావించింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆహార సంరక్షణకు సంబంధించిన వందరోజుల ఉపాధి అభివృద్ధి కార్యక్రమం నిర్వహించింది. లవీనా వెంటనే అందులో చేరి శిక్షణ తీసుకుని సర్టిఫికేట్ అందుకుంది.

లవీనాస్ ట్రిప్టి ఫుడ్స్

లవీనా ఎంతో ఆసక్తితో శిక్షణ అయితే పూర్తి చేసింది. కానీ వ్యాపారం ప్రారంభించేందుకు ఆమె వద్ద కేవలం 15 వందల రూపాయలు మాత్రమే ఉన్నాయి. అయినా ఆమె ఏ మాత్రం అధైర్య పడలేదు. వాటినే పెట్టుబడిగా పెట్టి 'లవీనాస్ ట్రిప్టి ఫుడ్స్' అనే పచ్చళ్ల ఫుడ్‌స్టార్టప్‌ని ప్రారంభించింది. స్వయంగా ఇంట్లో తయారు చేసి స్క్వాష్, జామ్‌లు, ఊరగాయలు విక్రయించడం మొదలుపెట్టింది. అయితే అమ్మకాలు అంత సులభంగా జరగలేదు. తయారు చేయడం ఈజీనే కానీ వాటిని ప్రజల వద్దకు చేరేలా చేయడం ఆమెకు చాలా కష్టంగా మారింది. అసలు వ్యాపార కిటుకేంటో తెలియక చాలాకాలం అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. తన ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడం, వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం ఆమెకు ఓ పెద్ద టాస్క్‌లా మారింది.

బతుకు పోరాటంలో...

స్థానికంగా జరిగే కిట్టి పార్టీల ద్వారా తన



వ్యాపారం గురించి ప్రచారం చేయడం మొదలుపెట్టింది. శ్యాంపుల్ బాటిల్స్ ఇవ్వడం వంటివి చేయడంతో మెల్లగా అమ్మకాలు మొదలయ్యాయి. అలా ఒకరి నుంచి ఒకరికి ఆమె స్వయంగా తయారు చేసే పచ్చళ్లు, జామ్‌ల గురించి తెలియడంతో వ్యాపారం ఊపందుకుంది. లాభాలు రావడం మొదలైంది. ఆ లాభాలతో అప్పులు తీర్చడమే కాకుండా కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసింది. అయితే లవీనా చేస్తున్న ఈ బతుకు పోరాటంలో ఆమె కొడుకు తన చదువును పక్కన పెట్టి తల్లి వ్యాపారంలో చేదోడుగా నిలవాల్సి వచ్చింది. తన కొడుకు అందించిన సహకారం వల్లనే తన వ్యాపారం ఈ రోజు ఈ స్థాయికి చేరిందని ఆమె గర్వంగా చెబుతున్నారు. ప్రస్తుతం ఆమె వ్యాపారం 34 లక్షల రూపాయల టర్నోవర్‌తో దూసుకుపోతోంది.

ఆశతో పోరాడితే...

లవీనా కొడుకు కిన్షుక్ మాట్లాడుతూ సీఏ చేయాలనేది నా కల. కానీ ఆర్థిక పరిస్థితుల వల్ల చేయలేకపోయాను. నా కుటుంబాన్ని ఆదుకోవడానికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో మా అమ్మ ప్రారంభించిన వ్యాపారంలో సాయం చేసేందుకు నేను ముందుకు వచ్చాను. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు ఇంటింటికి తిరిగేటప్పుడు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం. వ్యాపారం నిర్వహించడం అంత సులభం కాదని అర్థం చేసుకున్నాను. మాట్లాడలేని నా తండ్రి కూడా నాలో స్ఫూర్తి నింపారు' అంటూ గుర్తు చేసుకున్నాడు. అచంచలమైన సంకల్పం, ఆశతో పోరాడితే గెలుపు తలుపు తప్పక తెరుచుకుంటుందనడానికి ఈ 50 ఏండ్ల క్యాన్సర్ వారియర్ లవీనా జీవితమే ఓ ఉదాహరణ.

పచ్చి పాలతో ఫేస్ ప్యాక్

:ఏ వాతావరణంలోనైనా, చర్మానికి సంరక్షణ చాలా అవసరం. కాలుష్యం వల్ల చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటి చర్మానికి పచ్చిపాలతో చేసుకునే ఫేస్ ప్యాక్ సంరక్షణ నిస్తుంది.

పచ్చి పాలు చర్మానికి చాలా మంచివి. దీనితో ముఖాన్ని శుభ్రం చేసుకోవచ్చు. ఎండిపోయినట్లుగా ఉండి, నిర్జీవంగా కనిపిస్తున్న చర్మం గలవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే పచ్చి పాలు చర్మాన్ని తేమగా



ఉంచుతాయి. ఇందుకోసం అవసరమైన పదర్థాలేమిటో చూద్దాం.

రెండు స్పూన్ల పచ్చి పాలు, అర స్పూను పసుపు పొడి, ఒక స్పూను చక్కెర, కొద్దిగా కాఫీ పొడి, గోధుమ పిండి.

ప్యాక్ తయారీ విధానం

ఈ ఫేస్ ప్యాక్ తయారు చేయడానికి, ముందుగా ఒక గిన్నెలో పచ్చి పాలు తీసుకోండి. అందులో పసుపుకొమ్ముల నుంచి తీసిన ఒరిజినల్ పసుపు అర చెంచా, ఒక చెంచా చక్కెర వేసి కలుపుకోండి.

చక్కెర కరిగాక అందులో కాఫీ, గోధుమ పిండి వేసి బాగా కలపండి.

కాస్త ఎక్కువసేపు తిప్పడం వల్ల బాగా కలిసి మిశ్రమం గట్టి పేస్ట్‌లా మారుతుంది. దీన్ని ముఖంపై అప్లయి చేసుకోవాలి.

అలా వేసుకున్న ఫేస్ ప్యాక్‌ను కనీసం 15 నుండి 20 నిమిషాల పాటు ఉంచుకోవాలి.

ఆ తర్వాత చన్నీళ్లతో కడుక్కోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే... ముఖం కాంతివంతంగా అవుతుంది.

మోడీ మౌనమేల?

(మొదటిపేజి తరువాయి)

స్పందించడం లేదని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. దేశ పౌరులను బానిసల తరహాలో చేతులకు బేడీలు వేసి, అమానవీయ పరిస్థితుల్లో బహిష్కరించడం సరికాదన్నారు. ఈ పరిస్థితుల నుంచి పిల్లలను, మహిళలను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.

మనవాళ్లను బహిష్కరిస్తున్నారని ముందుగానే తెలిసినప్పుడు, కేంద్ర సర్కార్ ఎందుకు స్పందించలేకపోయిందని కాంగ్రెస్ ఎంపీ గుర్జీత్ సింగ్ ఔజ్లా మండిపడ్డారు. అంతకుముందు... అమెరికా నుంచి అమానవీయంగా భారతీయుల్ని బహిష్కరించడంపై చర్చకు పట్టుబడుతూ ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభలో వాయిదా తీర్మానం ఇచ్చారు.

దేశ ప్రజల్ని మరింత అమానవీయంగా చూడకుండా, స్వదేశంలో, విదేశాలలో ప్రతి భారతీయుడి గౌరవాన్ని నిలబెట్టడానికి ఈ సమస్యపై అత్యవసరంగా పరిష్కరించాలని తీర్మానంలో పొందుపరిచారు.

స్తంభించిన లోక్‌సభ...రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్

భారతీయుల తరలింపులో అమెరికా పాల్పడిన అమానవీయతకు వ్యతిరేకంగా లోక్‌సభలో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. గురువారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. ప్రధాని మోడీ స్పందించాలని, భారతీయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు హెూరెత్తించారు. దీంతో సభ వెంటనే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో పరిస్థితిలో ఎటువంటి మార్పు రాకపోవడంతో సభను మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేశారు. మళ్లీ తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో సభ నేటి (శుక్రవారం)కి వాయిదా పడింది. మరోవైపు రాజ్యసభ కూడా ఇదే తీరులో కొనసాగింది. రాజ్యసభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్షాల ఆందోళనతో మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన నేపథ్యంలో విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

అక్రమ వలసదారులను పంపడం కొత్తేమీ కాదు జై శంకర్

అక్రమ వలసదారులను స్వదేశానికి పంపడం కొత్తేమి కాదని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జై శంకర్ అన్నారు. ఇది ఆ దేశ ప్రామాణిక విధానమని అన్నారు. విమానంలో వారిని తిరిగి తీసుకువస్తున్న తరుణంలో వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మాత్రం సరికాదని మంత్రి అభిప్రాయపడ్డారు. విదేశాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్టు తేలితే తమ పౌరులను తిరిగి తీసుకు రావడం అన్ని దేశాల ప్రాథమిక బాధ్యత అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. అయితే ఇలా దేశం నుంచి వెనక్కి పంపుతున్న వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా ఉండాలని, అమెరికా అధికారులతో తాము సంప్రదింపులు జరుపుతున్నట్టు ఆయన తెలిపారు. ఇక బహిష్కరణకు గురైన వారు అందించిన సమాచారం ఆధారంగా ఏజెంట్లు, ఏజెన్సీలపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ అంశంపై అమెరికా ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. ఇదే సమయంలో చట్టబద్ధమైన ప్రయాణికులకు వీసాలను సులభతరం చేయడంతోపాటు అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ఉండాలన్నారు. అయితే మహిళలు, చిన్న పిల్లలతో ఈ విధంగా వ్యవహరించడం లేదని తమకు సమాచారం అందిందని తెలిపారు.

ట్రంప్ మళ్లీ యూటర్న్

(మొదటిపేజి తరువాయి)

కరోలిన్ లీవిట్ బుధవారం వేర్వేరు ప్రాంతాల్లో విలేకరులతో మాట్లాడుతూ పునర్నిర్మాణ పనుల కోసం గాజాలో నివసిస్తున్న సుమారు 18 లక్షల మంది పాలస్తీనియన్లను తాత్కాలికంగా తరలించాలన్నదే ట్రంప్ ఉద్దేశమని వివరణ ఇచ్చారు.

యుద్ధ భూమిగా మారిన గాజా నుండి పాలస్తీనియన్లను శాశ్వతంగా తరలిస్తామని, అక్కడ అమెరికా దళాలను మోహరించి పెద్ద ఎత్తున పునర్నిర్మాణ పనులు చేపడతామని ట్రంప్ కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. ఈ ప్రతిపాదనపై పాలస్తీనియన్లు మండిపడ్డారు. ఒకవేళ తమను అరబ్ దేశాలకు తరలిస్తే తిరిగి ఎన్నటికీ గాజాలో అడుగు పెట్టలేమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా విదేశాంగ మంత్రిగా తొలి విదేశీ పర్యటనలో ఉన్న రుబియో తాజా పరిణామాలపై స్పందిస్తూ ట్రంప్ ప్రతిపాదన చాలా ఉదారంగా ఉన్నదని చెప్పారు. ఇజ్రాయిల్, హమాస్ మధ్య పదిహేను నెలల పాటు కొనసాగిన యుద్ధంలో గాజా శిథిలాల కుప్పగా మారిందని, వాటిని తొలగించి తిరిగి పునర్నిర్మాణ పనులు చేపట్టాలన్నదే ట్రంప్ ఉద్దేశమని తెలిపారు. పనులు పూర్తయ్యే వరకూ పాలస్తీనియన్లు ఎక్కడో అక్కడ నివసించాల్సి వస్తుందని ఆయన గ్వాటెమాలా సిటీలో విలేకరులకు చెప్పారు. మరోవైపు వాషింగ్టన్‌లో లీవిట్ విలేకరులతో మాట్లాడుతూ గాజా శిథిలాల దిబ్బగా మారిందని అన్నారు. అక్కడి ప్రజలను తాత్కాలికంగా ఖాళీ చేయించాల్సిన అవసరం ఉన్నదని ట్రంప్ స్పష్టంగా చెప్పారని తెలిపారు. ప్రస్తుతం గాజా మానవులకు నివాసయోగ్యం కాదని అన్నారు.అమెరికా రక్షణ మంత్రి హెగ్‌సేథ్ పెంటగాన్‌లో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూతో సమావేశమయ్యారు. గాజాలో పునర్నిర్మాణ పనులను పరిశీలించేందుకు తమ సైన్యం సన్నద్ధంగా ఉన్నదని చెప్పారు. ఇదిలావుండగా గాజా నుండి పాలస్తీనియన్లను ఖాళీ చేయిస్తే మధ్యప్రాచ్యంలో సుస్థిరతకు ప్రమాదం ఏర్పడుతుందని ఈజిప్ట్, జోర్డాన్‌తో పాటు ఆ ప్రాంతానికి చెందిన ఇతర అమెరికా మిత్రపక్షాలు హెచ్చరించాయి. ఘర్షణలు మరింత విస్తరిస్తాయని తెలిపాయి. సమస్య పరిష్కారం కోసం అమెరికా, దాని మిత్ర దేశాలు దశాబ్దాల తరబడి చేస్తున్న ప్రయత్నాలకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి. స్వతంత్ర పాలస్తీనాకు తాము కట్టుబడి ఉన్నామని సౌదీ అరేబియా మరోసారి పునరుద్ఘాటించింది. కాగా రిపబ్లికన్ సెనెటర్, ట్రంప్ సన్నిహితుడు లిండ్సే గ్రహం సైతం దేశాధ్యక్షుని ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఇది మరిన్ని సమస్యలకు దారి తీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మనోళ్లపై అమానుషం..

న్యూఢిల్లీ : అమెరికాలో చట్టవిరుద్ధంగా ప్రవేశించిన 104 మంది భారతీయులను అక్కడి అధికారులు తిరిగి వెనక్కి పంపిన తీరు గర్హనీయమని, అది ఆమోదయోగ్యం కాదని సీపీఐ (ఎం) విమర్శించింది. భారతీయుల చేతులకు సంకెళ్లు వేసి వారిని కదలనీయకుండా కట్టడి చేశారని, అమెరికా సైనిక విమానంలో దీర్ఘకాల ప్రయాణం చేయించారని మండిపడింది. తన పౌరుల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తిస్తుంటే మోడీ ప్రభుత్వం పిరికిపందలా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మరింత మంది భారతీయులను విడతల వారీగా స్వదేశానికి పంపే అవకాశం ఉన్నందున వారి పట్ల మానవీయంగా, గౌరవప్రదంగా వ్యవహరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సూచించింది.

డ్రైవర్ నిర్లక్ష్యం..చిన్నారి మృతి

(మొదటిపేజి తరువాయి)

పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హయత్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పెద్ద అంబర్‌పేట హనుమాన్ హిల్స్‌లో నివాసం ఉంటున్న బొబ్బిలోగామ రిత్విక(4) పెద్ద శ్రీ చైతన్య స్కూల్‌లో ఎల్‌కేజీ చదువుతున్నది. రోజూలాగే బాలిక గురువారం సాయంత్రం 3 గంటలకు స్కూల్ ముగియగానే ప్రయివేటు ఓమ్నీ వ్యాన్‌లో ఇంటి వద్దకు చేరుకుంది. వ్యాన్ దిగి వెళ్లే క్రమంలో డ్రైవర్ గణేష్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడంతో ముందు టైరు బాలిక తలపై నుంచి వెళ్లింది. దాంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

నేషన్ ఫస్ట్ మా విధానం

రాజ్యసభలో ప్రధాని మోడీ

ప్రతిపక్షాలపై విమర్శలకే సమయం

న్యూఢిల్లీ : నేషన్ ఫస్ట్ తమ విధానమని ప్రధాని మోడీ అన్నారు. సమాజంలో కాంగ్రెస్ కులమత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. గురువారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడానికి ఎక్కువ సమయం కేటాయించారు. తమ విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తరువాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని విమర్శించారు. తాము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని పేర్కొన్నారు. 2014లో తమ ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసిందని, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికవృద్ధికి తాము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకంతో ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు. చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై



ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందని అన్నారు. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవించారని, ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. వాళ్ల ఎప్పటికప్పుడు రంగులు మార్చుకుంటారని ఎద్దేవా చేశారు. దేశానికి తొలి ప్రభుత్వ సమయంలో నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నారని, ఆ క్రమంలో ముంబయిలో కార్మికుల సమ్మె జరిగిందని అన్నారు. అందులో ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారని, దీంతో నెహ్రూ ఆయనను జైల్లో పెట్టారని విమర్శించారు. ఆ క్రమంలో ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్ని ఊరేగింపులో పాల్గొన్నారని, ఆయనను కూడా జైల్లో పెట్టారని పేర్కొన్నారు. లతా మంగేష్కర్ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్‌పై ఒక కవిత పఠించాలని అనుకున్నారని, దీని కారణంగా ఆయనను ఆకాశవాణి నుంచి బహిష్కరించారని తెలిపారు. వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు. రాజ్యాంగాన్ని తుడిచి పెట్టారని, రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారని పేర్కొన్నారు. ఇదంతా వారి అధికారం, ఆనందం కోసమే జరిగిందని అన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని ఎమర్జెన్సీకి మద్దతు ఇవ్వమని కోరారని, దేవ్ ఆనంద్ నిరాకరించారని వివరించారు. దాంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించారని అన్నారు. ఆ తరువాత కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారని, దీంతో కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించిందని తెలిపారు.

సీఎం రేవంత్‌కు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రశంసలు

తెలంగాణ భాగస్వామ్యం ఎందరికో స్ఫూర్తి నిచ్చిందని వ్యాఖ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని సమర్థవంతమైన నాయకత్వంతో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని వరల్డ్ ఎకనామిక్‌ఫోరం అభినందించింది. ఈ మేరకు ఫోరం అధ్యక్షులు బోర్గే బ్రెండే, మేనేజింగ డైరెక్టర్ మిరెక్ డెసెక్ సీఎంకు లేఖ రాశారు. "వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు మీ మద్దతు, సహకారానికి ధన్యవాదాలు, గతేడాది ప్రారంభించిన హెల్త్ టెక్, లైఫ్ సైన్సెస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. "కొలాబ్రేషన్ ఫర్ దీ ఇంటిలిజెంట్ ఏజ్" అనే థీమ్‌తో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశం 2025లో మీ చురుకైన భాగస్వామ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. రాబోయే పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే మీ విజన్‌తో సదస్సులో పాల్గొన్న వారు స్ఫూర్తి పొందారు. ఆధునిక సాంకేతికత, ప్రతిభ, స్వచ్ఛమైన ఇంధనం, స్థిరమైన వృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి రైజింగ్ తెలంగాణ 2050 యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడానికి కంట్రీ స్ట్రాటజీ డైలాగ్‌లో మీ ఉపన్యాసం పలువురిని ఆకర్షించింది. 2047 నాటికి హైదరాబాద్‌ను భారతదేశంలోని మొట్టమొదటి నెట్-జీరో కార్బన్ నగరంగా చేయాలనే మీ ఆలోచనలను పలువురు స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నాం. ఫోరమ్ కమ్యూనిటీ తరపున, దావోస్‌లో మీ భాగస్వామ్యం, విలువైన సహకారానికి ధన్యవాదాలు" అని సీఎంను లేఖలో వారు అభినందించారు.

జనగణనలో జాప్యం

(మొదటిపేజి తరువాయి)

అరుణాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా(యూటీ) లు 2022 వరకు నివేదికలను ప్రచురించాయని కొన్ని కథనాల సమాచారం. 2023 నివేదికను కలిగి ఉన్న ఏకైక రాష్ట్రంగా మిజోరం ఉన్నది.

కులగణనకు పెరిగిన డిమాండ్.. లెక్క చేయని మోడీ సర్కారు

2020-21లో నిర్వహించాల్సిన జనగణన తొలుత కరోనా మహమ్మారి కారణంగా ఆలస్యమైంది. అయితే, అదే తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్షాల నుంచి 'సామాజిక న్యాయం' డిమాండ్ వినిపించింది. అంటే, దేశంలో కులాలవారీగా జనగణను నిర్వహించాలని పట్టుబట్టాయి. ఎన్నికల్లో, పార్లమెంటులోనూ తమ గళాన్ని వినిపించాయి. కాంగ్రెస్, దాని మిత్రపక్ష పాలిత రాష్ట్రాలు కొన్ని కుల గణన జరిపాయి. దీంతో కులగణన డిమాండ్ ప్రాధాన్యతను సంతరించుకున్నది. హిందూత్వ ఎజెండాతో రాజకీయాలు చేసే బీజేపీకి.. ఇది ఒక తలనొప్పిగా మారింది. దీంతో జనగణన ప్రక్రియను కేంద్రం నిలిపివేసినట్టు కనిపిస్తున్నదని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. "కులాల సంఖ్యను లెక్కించటానికి మార్గాలు, చర్యలపై గత కొన్ని నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే, బీజేపీ నేతృత్వంలోని కేంద్రంలో గల ఎన్డీఏ సర్కారు.. జనగణన విషయంలో ముందుకెళ్లటం లేదు. ఎస్సీ, ఎస్టీ కాకుండా.. స్వతంత్ర భారతంలో కులాలవారీగా జనాభాను లెక్కించలేదు" అని ఒక కీలక అధికారి చెప్పారు. 2011లో, కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జనగణన నుంచి వేరుగా సామాజిక, ఆర్థిక, కుల గణన (ఎస్ఈసీసీ) కింద మొట్టమొదటి కుల గణనను నిర్వహించింది. కానీ ఆ ఫలితాలు బహిర్గతం కాకపోవటం గమనార్హం.

ఈ ఏడాదీ లేనట్టే..!

మోడీ సర్కారు ఈ ఏడాది కూడా జనాభా లెక్కలను జరిపేలా లేదని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. జనాభా గణనను జరపాలంటే.. గతేడాది నవంబర్‌లోనే ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసి ఉండాలని చెప్తున్నారు.

అలాగే, కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరగకపోవటాన్ని కూడా వారు ఎత్తిచూపుతున్నారు. "దేశంలో జనాభా కూర్పు, జనాభా మార్పులను అర్థం చేసుకోవటానికి కొత్త జనాభా గణన చాలా అవసరం" అని మద్రాసు విశ్వవిద్యాలయంలో ని సెంటర్ ఫర్ పాపులేషన్ స్టడీస్ హెడ్ ఇంచార్జ్ డి. సత్యవన్ అన్నారు. దేశంలో డేటా లేకుండా విధానాల అమ లు జరుగుతున్నదని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ చైర్మెన్ ఎస్.ఇరుదయ రాజన్ తెలిపారు.

ఆసక్తి చూపని కేంద్రం

జనగణన విషయంలో మోడీ సర్కారు ఆసక్తి చూపటంలేదనీ, 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన జనభా లెక్కల ప్రక్రియ జరగలేదని గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక ప్రభుత్వం సమయానికి జనగణనను నిర్వహించటంలో విఫలం కావటం ఇదే మొదటిసారి అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం(ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన) నుంచి 10-12 కోట్ల మంది వ్యక్తులు మినహాయించబడిన విషయాన్ని ఆయన చెప్పారు. సామాజిక-ఆర్థిక కుల గణనను తప్పించుకుంటున్నదనటానికి ఇదే నిదర్శనమని జైరాం రమేశ్ అన్నారు.



ఇక నుంచి 15 పాయింట్లే!

బ్యాడ్మింటన్ స్కోరింగ్‌లో కొత్త ప్రయోగం

కౌలాలంపూర్ (మలేషియా) : కమర్షియల్, కార్పొరేట్ రంగు పులుముకున్న క్రీడలు జనాకర్షణ కోసం సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బిడబ్ల్యూఎఫ్) సైతం అదే తరహాలో ఆలోచన చేస్తోంది. గేములను మరింత రక్తి కట్టించేందుకు, మ్యాచ్‌లో ఉత్కంఠ పెంచేందుకు, అభిమానులకు చేరువ అయ్యేందుకు స్కోరింగ్ సిస్టమ్‌ను మార్చే ఆలోచనలో ఉంది. ప్రస్తుతం బ్యాడ్మింటన్‌లో ప్రతి మ్యాచ్‌లో మూడు గేములు, ప్రతి గేమ్‌లో 21 పాయింట్లు స్కోరింగ్ పద్దతి నడుస్తోంది. మూడు గేముల ఫార్ములాను కొనసాగిస్తూ పాయింట్లను 15కు కుదించనున్నారు. బిడబ్ల్యూఎఫ్ గ్రేడ్ 3 టోర్నమెంట్లలో ఆరు నెలల పాటు ఈ స్కోరింగ్ పద్దతిని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు.

అనంతరం ఫలితాల నివేదికను 2026 వార్షిక సర్వ సభ్య సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం కోరనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కొత్త స్కోరింగ్ పద్దతిని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు.

ఆడుతూ పాడుతూ..!

- గిల్, అయ్యర్, అక్షర్ అర్ధ సెంచరీలు
- మూడు వికెట్లతో మెరిసిన రానా, జడేజా

తొలి వన్డేలో భారత్ ఘన విజయం



నాగ్‌పూర్ వన్డేలో ఇంగ్లాండ్‌పై భారత్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్ (87), శ్రేయస్ అయ్యర్ (59), అక్షర్ పటేల్ (52) అర్ధ సెంచరీలతో 249 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. మరో 68 బంతులు ఉండగానే 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ముందంజ వేసింది. భారత్, ఇంగ్లాండ్ రెండో వన్డే కటక్‌లో ఆదివారం జరుగనుంది.

నవతెలంగాణ-నాగ్‌పూర్

శుభ్‌మన్ గిల్ (87, 96 బంతుల్లో 14 ఫోర్లు), శ్రేయస్ అయ్యర్ (59, 36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు), అక్షర్ పటేల్ (52, 47 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. 249 పరుగుల ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (2), ఓపెనర్ యశస్వి జైస్వాల్ (15) నిరాశపరిచినా.. ఈ ముగ్గురు బ్యాటర్లు అదరగొట్టారు. 38.4 ఓవర్లలోనే ఛేదనను ముగించి భారత్‌కు 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్ర బ్యాటర్ జాకబ్ బెతెల్ (51, 64 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ జోశ్ బట్లర్ (52, 67 బంతుల్లో 4 ఫోర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లు హర్షిత్ రానా (3/53), రవీంద్ర జడేజా (3/26) మూడేసి వికెట్లతో మెప్పించారు. తొలి వన్డేలో విజయంతో భారత్ 1-0తో సిరీస్‌లో ముందంజ వేసింది.

ఆ ముగ్గురు మెరువగా.. :

249 పరుగుల ఛేదనలో ఓపెనర్లు నిరాశపరిచారు. అరంగేట్రంలో యశస్వి జైస్వాల్ (15) మూడు ఫోర్లతో దూకుడు ప్రదర్శించినా వికెట్ నిలుపుకోలేదు. రోహిత్ శర్మ (2) మళ్లీ విఫలమయ్యాడు. 19 పరుగులకే భారత్ ఓపెనర్లను కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ (59), శుభ్‌మన్ గిల్ (87) కీలక భాగస్వామ్యం నిర్మించారు. 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 30 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన శ్రేయస్ అయ్యర్ మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి తొలగించాడు. మరో ఎండ్‌లో గిల్ సమయోచిత ఇన్నింగ్స్ ఆడాడు. ఏడు ఫోర్లతో 70 బంతుల్లో అర్ధ సెంచరీ అందుకున్నాడు. అయ్యర్, గిల్ మూడో వికెట్‌కు 94 పరుగులు జోడించగా.. అక్షర్ పటేల్ (52)తో కలిసి గిల్ సెంచరీ భాగస్వామ్యం నమోదు చేశాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో దంచికొట్టిన అక్షర్ పటేల్ 46 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. ఈ జోడీ నాల్గో వికెట్‌కు 108 పరుగులు జోడించింది. కెఎల్ రాహుల్ (2) నిరాశపరిచినా.. హార్దిక్ పాండ్య (9 నాటౌట్), రవీంద్ర జడేజా (12 నాటౌట్) లాంఛనం ముగించారు.

అంతకుముందు ఇంగ్లాండ్‌కు ఓపెనర్లు సాల్ట్ (43), డకెట్ (32) మంచి ఆరంభం అందించారు. 75/0తో ఉన్న ఇంగ్లాండ్‌ను మనోళ్లు సూపర్ ఫీల్డింగ్‌తో 77/3తో ఒత్తిడిలో పడేశారు. జోశ్ బట్లర్ (52), బెతెల్ (51) అర్ధ సెంచరీలతో ఇంగ్లాండ్ కోలుకున్నా.. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టారు. ఆ జట్టును 47.4 ఓవర్లలో 248 పరుగులకే ఆలౌట్ చేశారు.



స్కోరు వివరాలు :

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ : 248/10 (జోశ్ బట్లర్ 52, జాకబ్ బెతెల్ 51, రవీంద్ర జడేజా 3/26, హర్షిత్ రానా 3/53)

భారత్ ఇన్నింగ్స్ : 251/6 (శుభ్‌మన్ గిల్ 87, శ్రేయస్ అయ్యర్ 59, అక్షర్ పటేల్ 52, ఆదిల్ రషీద్ 2/49)

కమిన్స్, హాజిల్‌వుడ్ అవుట్


ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీ



కాన్‌బెర్రా (ఆస్ట్రేలియా) : ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ చాంపియన్స్, అగ్ర జట్టు ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి కంగారూ జట్టులో ఇద్దరు కీలక పేసర్లు దూరం అయ్యారు. కెప్టెన్ పాట్ కమిన్స్, పేసర్ జోశ్ హాజిల్‌వుడ్ చాంపియన్స్ ట్రోఫీకి దూరమైనట్టు సీఏ (క్రికెట్ ఆస్ట్రేలియా) అధికారికంగా వెల్లడించింది. పాట్ కమిన్స్ చీలమండ గాయంతో, జోశ్ హాజిల్‌వుడ్ హిప్ గాయంతో, మిచెల్ మార్ష్ వెన్నునొప్పితో బాధపడుతున్నారు. ఈ మేరకు సీఏ సెలక్షన్ కమిటీ చైర్మెన్ జార్జ్ బెయిలీ తెలిపాడు. చాంపియన్స్ ట్రోఫీ తుది జట్టు ఖరారు చేసేందుకు ఫిబ్రవరి 12 ఆఖరు గడువు. జనవరి 13న ప్రకటించిన జట్టులో ఆస్ట్రేలియా సెలక్షన్ కమిటీ కనీసం నాలుగు మార్పులు చేయాల్సి ఉంది. గాయాలతో కమిన్స్, హాజిల్‌వుడ్ సహా మిచెల్ మార్ష్ దూరం కాగా.. ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం శ్రీలంకతో వన్డే సిరీస్‌లో పోటీపడనున్న ఆస్ట్రేలియా.. ఫిబ్రవరి 12న ఆఖరు మ్యాచ్ ఆడనుంది. శ్రీలంకతో సిరీస్‌కు ముగ్గురు సీమర్లను జట్టులోకి ఎంపిక చేశారు. సీన్ అబాట్, స్పెన్సర్ జాన్సన్, బెన్ సహా తన్వీర్ సంగా, ఆల్‌రౌండర్ కూపర్, బ్యాటర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌లు శ్రీలంకతో వన్డే సిరీస్‌లో బరిలోకి దిగుతున్నారు.

వన్డేలకు స్టోయినిస్ వీడ్కోలు

ఆసీస్ ఆల్‌రౌండర్ అనూహ్య నిర్ణయం



మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఆస్ట్రేలియాకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు గాయాలతో కీలక ఆటగాళ్లు దూరం కాగా.. ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ అనూహ్యంగా రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. ఆస్ట్రేలియా చాంపియన్స్ ట్రోఫీ జట్టులో స్టోయినిస్ సభ్యుడు. ఇటీవల ఎస్‌ఏ20లో డర్బన్ జెయింట్స్ తరఫున ఆడిన స్టోయినిస్ గాయం బారిన పడ్డాడు. శ్రీలంకతో వన్డే సిరీస్‌కు ఆసీస్ జట్టు ద్వీపదేశానికి బయల్దేరాల్సి ఉండగా.. స్టోయినిస్ వీడ్కోలు ప్రకటన చేయటం గమనార్హం. 35 ఏండ్ల స్టోయినిస్ 71 వన్డేల్లో 26.69 సగటుతో 1495 పరుగులు చేశాడు. 2017 ఆక్లాండ్ వన్డేలో న్యూజిలాండ్‌పై అజేయ 146 శతక ఇన్నింగ్స్ స్టోయినిస్ కెరీర్ అత్యుత్తమం. స్టోయినిస్ 43.12 సగటుతో 48 వికెట్లు సైతం తీసుకున్నాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ విజయంలో మార్కస్ స్టోయినిస్ కీలక భూమిక పోషించాడు. వన్డేలకు దూరమైనా.. టీ20 ఫార్మాట్‌లో కొనసాగుతానని స్టోయినిస్ తెలిపాడు. 'ఆస్ట్రేలియాకు ప్రాతినిథ్యం వహించటం నమ్మశక్యం కాని ప్రయాణం. జాతీయ జట్టు తరఫున ఆడిన ప్రతి క్షణం గొప్పగా భావించాను. ఈ నిర్ణయం అంత సులువు కాదు. కానీ వన్డేల నుంచి తప్పుకునేందుకు ఇదే సరైన సమయం అనిపించింది. ఇక నుంచి నా ఫోకస్ పూర్తిగా టీ20 ఫార్మాట్‌పైనే కొనసాగుతుంది' అని మార్కస్ స్టోయినిస్ వెల్లడించాడు.

క్రీడల్లోనూ ట్రంప్ మార్క్

మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లు నిషేధం



వాషింగ్టన్ డిసి (యుఎస్‌ఏ) : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రీడల్లోనూ దూకుడు చూపిస్తున్నాడు. మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్ల ప్రాతినిథ్యంపై గతంలోనే గళం విప్పిన ట్రంప్.. తాజాగా మహిళా క్రీడాకారులకు ఇచ్చిన హామీని నేరవేర్చాడు. అమెరికాలో మహిళల క్రీడాంశాల్లో ఇక నుంచి ట్రాన్స్‌జెండర్లను అనుమతించరు. ఈ మేరకు డొనాల్డ్ ట్రంప్ బుధవారం వైట్‌హౌస్‌లో కార్యనిర్వాహక ఆదేశాన్ని (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్) జారీ చేశారు. మహిళల క్రీడల్లో పోటీపడే అర్హత బయలాజికల్ లింగ ప్రామాణికంగానే నిర్ణయించాలని.. ఇతర ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవద్దని ట్రంప్ తన ఆదేశంలో స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో అమెరికాలో ఇక అన్ని క్రీడా సంఘాలు ట్రాన్స్‌జెండర్లను మహిళల క్రీడాంశాల్లో అనుమతించలేవు.

ఐఓసీపై ఒత్తిడి :

ట్రంప్ ఆదేశంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)పై ఒత్తిడి పెరగనుంది. 2028 లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లోనూ ట్రాన్స్‌జెండర్లను మహిళల క్రీడాంశాల్లో అనుమతించకూడదని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఈ దిశగా ఐఓసీపై ఒత్తిడి తీసుకురావాలని సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్‌జెండర్ల అంశంలో ఐఓసీకి ఎటువంటి మార్గదర్శకాలు లేవు. అంతర్జాతీయ క్రీడా సమాఖ్యలు తమకు తోచినట్టు నిర్ణయాలు తీసుకునే అధికారం ఐఓసీ ఇచ్చింది. స్విమ్మింగ్‌లో కఠిన నిబంధనలు ఉంటే.. ట్రయథ్లాన్‌లో సరళంగా ఉన్నాయి. ట్రంప్ ఒత్తిడితో ఐఓసీ త్వరలోనే ఈ అంశంలో స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

రేపటి నుంచి ఓపెన్ చెస్ టోర్నీ



హైదరాబాద్ : బొడిగ బాలయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ ఓపెన్ చెస్ టోర్నమెంట్ రేపటి నుంచి ఆరంభం కానుంది. చెర్లపల్లిలోని ఈసీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో బాలురు, బాలికల అండర్-7, 9, 11, 13, 15 విభాగాల్లో పోటీలు జరుగుతాయి. ఏడు రౌండ్ల పాటు జరుగనున్న ఈ పోటీలను ఫిడె రూల్స్ ప్రకారం స్విస్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నామని తెలంగాణ చెస్ సంఘం అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. టోర్నమెంట్‌లో పోటీపడేందుకు ఆసక్తిగల ప్లేయర్లు 7337578899, 7337399299 నంబర్లను సంప్రదించవచ్చు.



ఫిల్మ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సినీ అవార్డులు

- ప్రతి ఏటా ఫిబ్రవరి 6న తెలుగు సినిమా పుట్టినరోజు వేడుక..
- పరుచూరి గోపాలకృష్ణకు జెండా రూపకల్పన బాధ్యత

ఫిబ్రవరి 6వ తేదీని.. తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయించింది. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా జరుపనున్నారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరపు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించనున్నారు. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని కూడా ఛాంబర్ నిర్ణయించింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది.

తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించి వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి 'భక్త ప్రహ్లాద' గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేసుకుంటూ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు భరత్ భూషణ్ ఆధ్వర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ,'తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరపున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయబోతున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి ఏడాది కాబట్టి ఈసారి నార్మల్‌గా చేస్తున్నాం. నెక్స్ట్ ఇయర్ నుంచి గ్రాండ్‌గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. ఈ రోజును గురించి పాతికేళ్ల పాటు రీసెర్చ్ చేసి మొదటి తెలుగు టాకీ సినిమా డేట్‌ను ఖచ్చితంగా గుర్తించి ప్రపంచానికి తెలియజేసిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్‌కి థ్యాంక్స్ చెబుతున్నాను' అని అన్నారు.

నటులు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ, 'ఎప్పటి నుంచో చేసుకోవాల్సిన పండగ. ఇప్పటికైనా నిర్వహిస్తున్నందుకు సంతోషం. మనం గర్వంగా చెప్పుకోదగ్గ వ్యక్తుల్లో ఎల్వీ ప్రసాద్ ఆద్యుడు అని చెప్పాలి. ఆయనతో పాటు ఎందరున్నా.. ఎల్వీ ప్రసాద్ హిందీ, బెంగాలీ చిత్రాల్లోనూ నటించారు, దర్శకుడుగానూ రాణించి సినిమా స్థాయిని పెంచారు. సినీ నటులు ఎప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో ఉంటారు. ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉంది. మద్రాసులో ఉన్నప్పుడు మేం సినిమా కులమని గర్వంగా చెప్పుకునేవాళ్లం. అలాంటి సినిమాకు సంబంధించి ప్రతి సంవత్సరం పండగ చేసుకోవాలి. సినిమా పరిశ్రమలో అన్ని విభాగాల వాళ్ల సమన్వయం చేసుకుని నిర్వహిస్తే ఇంకా బావుంటుంది' అని తెలిపారు.

నవచిత్రం

నయా టైటిల్‌తో రిలీజ్



హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కృష్ణ అండ్ హిజ్ లీల'. కరోనా కారణంగా ఓటీటీలో నేరుగా విడుదలైన ఈ సినిమా విశేష ఆదరణ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు.

ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయడానికి రానా దగ్గుబాటి సిద్ధంగా ఉన్నారు. డిజిటల్‌లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఈనెల 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా టైటిల్‌ను 'ఇట్స్ కాంప్లికేటెడ్'గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్‌కి పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యింది.

ఈ విషయాన్ని తెలియజేస్తూ రానా దగ్గుబాటి, సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పెరెపు ఓ హిలేరియస్ వీడియోని రిలీజ్ చేశారు. ఓటీటీలోనే కాకుండా థియేటర్లలో కూడా ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంగీతం : శ్రీచరణ్ పాకాల కెమెరా : షానియల్ డియో, సాయి ప్రకాష్ ఉమ్మడిసింగు.

ఆద్యంతం నవ్వించే 'లైలా'



విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'లైలా'. ఈ సినిమాను దర్శకుడు రామ్ నారాయణ్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈనెల 14న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ,'ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా. థియేటర్లలో మీరు నవ్వి నవ్వి మీ ఛాతీ చపాతీ కావాలని డిసైడ్ అయ్యాం. కచ్చితంగా 'లైలా' మిమ్మల్ని బాగా నవ్విస్తుంది. ట్రైలర్ బయటకు వచ్చింది కాబట్టి.. నాకంటే ట్రైలర్ ఎక్కువ మాట్లాడాలని అనుకుంటున్నా. 'లైలా' నుంచి నెక్స్ట్ 'అటక్ పటక్' సాంగ్ రిలీజ్ అవుతుంది. ఆ సాంగ్ నేనే రాశా. అది కూడా మీకు నచ్చుతుంది. ఈనెల 14న అందరం థియేటర్లలో కలుద్దాం' అని చెప్పారు.

ఇదే వేడుకలో మీడియా అడిగిన పలు ప్రశ్నలకు టీమ్ సమాధానమిచ్చింది.

లైలా టార్గెట్ ఏంటి?

డైరెక్టర్ రామ్ నారాయణ్ : ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడమే.

ట్రైలర్‌లో కొన్ని వల్గర్ డైలాగ్స్ ఉన్నాయి. మీ కామెంట్?

విశ్వక్ సేన్ : ప్రతి సినిమా ఒకేలా తీయలేం కదా.. ఇదొక వెరైటీ సినిమా. అందుకే ఇలా ట్రై చేశాం. పైగా నేను ఈ సినిమాలో లేడీ గెటప్ వేసింది ఎంటర్‌టైన్ చేయడానికి. మా ఇంటెన్షన్ కేవలం మిమ్మల్ని నవ్వించడమే. అందులో భాగంగానే కొన్ని డైలాగ్స్ ఉన్నాయి. యూత్‌కు పవర్‌ప్యాక్‌గా సినిమా ఉంటుంది.

ఈ సినిమాలో మీ రోల్ ఏలా ఉంటుంది?

కామాక్షి భాస్కర్ల : నా క్యారెక్టర్ చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. కామాక్షి అంటే చాలా ఇంటెన్స్ రోల్స్ చేస్తుందనే మార్క్ ఉంది. ఆ మార్క్‌కు తగ్గట్లే ఇందులో నా పాత్ర ఉంటుంది. ఆ క్రెడిట్ అంతా డైరెక్టర్ రామ్ నారాయణ్‌దే.

విశ్వక్ సేన్‌తో మీ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది?

డాన్స్ మాస్టర్ భాను : ఈ సినిమాలో అన్ని పాటలు నేను చేశాను. ఫస్ట్ సాంగ్ సోనూ మోడల్ పెద్ద హిట్ అయింది. అలాగే లాస్ట్ సాంగ్ కోయి కోయిని కూడా హిట్ చేశారు. ప్రతి సాంగ్ సందర్భానుసారం ఉంటుంది.

మన ఇంటి కథ..



సిద్ధార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతోంది. 'మావీరన్' నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు- తమిళంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

గురువారం ఈ చిత్ర ఫస్ట్ లుక్ టైటిల్ టీజర్‌ని రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి '3 బిహెచ్‌కె' అనే ఆసక్తికర టైటిల్ పెట్టారు. సిద్ధార్థ్, శరత్‌కుమార్, దేవయాని బ్యూటీఫుల్ ఫ్యామిలీగా కనిపించిన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై పాజిటీవ్ వైబ్స్ క్రియేట్ చేసింది. 'ఇది మన ఇంటి కథ ..ఈ ఇంట్లోనే చిన్న చిన్నగా చాలా కథలు ఉన్నాయి. ఇది మసాల డబ్బా కాదు.. అమ్మ గారి చిన్న బ్యాంక్. ఇది నాన్న గారి సెంటిమెంటు బీరువా' అంటూ సిద్ధార్థ్ వాయిస్‌తో మొదలైన టైటిల్ టీజర్ ఫీల్ గుడ్ మూమెంట్స్‌తో చాలా క్యూరియాసిటీని పెంచింది. సిద్ధార్థ్ కూల్ అండ్ చార్మ్ లుక్‌తో ఆకట్టుకున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు ప్రజెన్స్ కూడా అలరించింది. ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందుతోందని టీజర్ చూస్తే తెలుస్తోంది. సమ్మర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

మీతా రఘునాథ్, చైత్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: శ్రీ గణేష్, నిర్మాత : అరుణ్ విశ్వ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్.సిబి మారప్పన్, ఫోటోగ్రఫీ డైరెక్టర్: దినేష్ కృష్ణన్ బి, జితిన్ స్టానిస్లాస్, సంగీతం: అమృత్ రామ్‌నాథ్, ఎడిటర్: గణేష్ శివ, డైలాగ్స్: రాకేందు మౌళి, ఆర్ట్ డైరెక్టర్: వినోద్ రాజ్‌కుమార్ ఎన్.

పవర్‌స్టార్ ముఖ్య అతిథిగా..



'తలసేమియా భాదితుల కోసం ఈ నెల 15న మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసాం. ప్రతి టికెట్ పై వచ్చే రూపాయి తలసేమియా భాదితులకు అందిస్తాం. ప్రేక్షకులు ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ముఖ్య అతిథులుగా రాబోతున్నారు' అని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ అద్వర్యంలో ఈనెల 15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది.

ఈ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో నారా భువనేశ్వరి మాట్లాడుతూ,'జెనిటిక్ డిజార్డర్ తలసేమియాతో చాలా మంది పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. ఇది తీవ్రంగా వచ్చినప్పుడు రక్త మార్పిడి వెంటనే జరగాలి. దీనికి చాలా రక్తం అవసరం. బ్లడ్ డొనేట్ చేస్తే చాలా మంది జీవితాలు నిలబడతాయి. ఆ బాధితుల కోసం తమన్ కూడా ఒక్క నిమిషం ఆలోచించకుండా వెంటనే మ్యూజికల్ నైట్‌కి వస్తా అన్నారు. అంతేకాదు ఈ షోని ఫ్రీగా చేస్తా అని గొప్ప హృదయంతో చెప్పారు. బుక్ మై షోలో టికెట్స్ అందుబాటులో ఉంటాయి' అని తెలిపారు.

'తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన ఇటువంటి షోని నిర్వహించడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను. చాలా మంచి ఆలోచనతో మొదలైన కార్యక్రమం ఇది. ప్రేక్షకులు టికెట్‌పై పెట్టే ప్రతి రూపాయి తలసేమియా బాధితుల సహాయార్థం వెళ్తుంది' అని సంగీత దర్శకుడు తమన్ చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

రూ.కోటి దాటిన రామయ్య ఆదాయం



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆదాయం రూ.కోటి దాటింది. చివరిసారిగా డిసెంబర్ 30వ తేదీన రామయ్య హుండి లెక్కింపు చేపట్టగా, 37 రోజుల తర్వాత గురువారం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఆలయ ఆవరణలోని చిత్రకోట మండపంలో ఎల్.రమాదేవి నేతృత్వంలో లెక్కింపు చేపట్టారు. ముక్కోటి అధ్యయనోత్సవాలు, సంక్రాంతి సెలవుల సందర్భంగా భారీగా సందర్శకులు రామయ్య దర్శనానికి వచ్చారు. కానుకల రూపంలో హుండీలో రూ.1,13,23,178.00, 109 గ్రాముల బంగారం, 895 గ్రాముల వెండిని రామయ్యకు చెల్లించుకున్నారు. వీటితోపాటు రామయ్యకు విదేశీ కరెన్సీ సైతం భారీగా రాగా, యూఎస్ డాలర్లు 298, సింగపూర్ 155 డాలర్లు, యూఏఈ కరెన్సీ 20, ఆస్ట్రేలియా 85 డాలర్లు, 45 యూరోస్, కెనడా 20 డాలర్లు, విదేశీ నగదును సందర్శకులు సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ.. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు అత్యంత వైభవం, విజయవంతంగా నిర్వహించుకున్నామని, సంక్రాంతి సెలవులు కూడా కలిసి రావడంతో దేశ నలమూలల నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారని తెలిపారు. భక్త రామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న వాగ్గేయ ఉత్సవాలు కూడా వైభవంగా కొనసాగాయని, ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేశామని చెప్పారు.

రూ.12 కోట్ల నిషేధిత మత్తు పదార్థాల దహనం





నవతెలంగాణ-కంఠేశ్వర్

రూ.12 కోట్ల విలువైన నిషేధిత మత్తు పదార్థాలను దహనం చేసినట్టు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ దిలీప్ గురువారం తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 154 ఎన్‌డిపిఎస్ కేసుల్లో రూ.12 కోట్ల మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. నిజామాబాద్ ఈఎస్ మల్లారెడ్డి ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆమోదించిన నిషేధిత మత్తు పదార్థాలైన 1700 కిలోల ఎండుగంజాయి, 64.27 కిలోల అల్ప్రాజోలం, 72.2 కిలోల డైజీపాం, ఓ గంజాయి మొక్కను జిల్లాలోని జక్రాన్‌పల్లిలో గల శ్రీ మెడికేర్‌లో దహనం చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఎక్సైజ్ హెచ్‌ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఆర్ ఎస్‌ఐ ఆత్మహత్య

● కుటుంబ మనస్పర్థలే కారణం..?



ఫైల్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏఆర్ ఎస్ఐ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ ఏ.కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. పస్రా గ్రామంలో నివాసముంటున్న సవరణపాక లక్ష్మీనర్సయ్య(38) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధి ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు. కొంత కాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలున్నాయి. ఈ క్రమంలో లక్ష్మీనర్సయ్య పస్రాలోని తన నివాసంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు సామాజిక ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి ధర్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

నేటి నుంచి.. కాళేశ్వరంలో కుంభాభిషేక మహోత్సవాలు

● 9న మహాకుంభాభిషేకం ● ప్రత్యేక బస్సులు, ఏర్పాట్లు పూర్తి : ఈఓ శెనిగల మహేష్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం నుంచి శతచండి మహారుద్ర సహస్ర ఘటాభిషేక కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అందుకు ప్రత్యేక బస్సులు, ఇతర ఏర్పాట్లు పూర్తయినట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఇవో) శెనిగల మహేష్ తెలిపారు. 42 ఏండ్ల తరువాత జరుగుతున్న ఈ మహోత్సవాలను విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖాధికారులతో సమావేశం నిర్వహించి సందర్శకుల సౌకర్యార్థం నిరంతరంగా సేవలందించాలని ఆదేశించారు. ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తుని తపోవన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా శతచండీ మహారుద్ర సహిత సహస్రఘటాభిషేకము, కుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భూపాలపల్లి నుంచి కాళేశ్వరం వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసిందన్నారు. ఈనెల 7వ తేదీన ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మంగళవాయిద్యాలతో పూజలు, హోమాలు జరగనున్నాయి. మధ్యాహ్నం 3.30గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు మహా రుద్రాభిషేకం, హారతి తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయి. 8వ తేదీన ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు చండీహోమం, హారతి తదితర కార్యక్రమాలు ఉంటాయి. 9వ తేదీన ఉదయం 7.30 గంటల నుంచి 10.00 గంటల వరకు ప్రత్యేక పూజలు, ఉదయం 10.42 గంటల నుంచి మహాకుంభాభిషేకం, అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ ఈవో వివరించారు.

ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 10 కిలోల బంగారం పట్టివేత..

న్యూఢిల్లీ: ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా రవాణా చేస్తున్న 10 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటలీలోని మిలాన్ నుంచి ఢిల్లీ వచ్చిన విమానంలో ఇద్దరి ప్రవర్తన అనుమానాస్పదంగా కన్పించడంతో వారి బ్యాగేజీలను స్కాన్ చేశారు. తనిఖీల్లో చేయగా.. ప్రత్యేకంగా డిజైన్ చేసిన బెల్ట్‌లలో ఇద్దరి వద్దా రూ.5 కిలోల చొప్పున వందలకొద్దీ బంగారు నాణేలు బయటపడ్డాయి. దీని విలువ రూ.7.8 కోట్ల పైనే ఉంటుందని అధికారులు అంచనా.

గుండెల్లోకి దూసుకుపోయేలా పాటలు అల్లాలి

కళ అద్భుతమైన జీవన శైలి : సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

ముగిసిన సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు





నవతెలంగాణ -మహబూబ్‌నగర్

నేటి తరం కవులు, రచయితలు, కళాకారులు.. పేదలు, కష్టజీవులు, కార్మికులు, శ్రామిక వర్గాల గుండెల్లోకి దూసుకుపోయేలా పాటలు అల్లాలని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు గురువారం విజయవంతంగా ముగిసినట్టు సాంస్కృతిక ఉత్సవాల వేదిక ప్రధాన కార్యదర్శి వి.కురుమూర్తి ప్రకటించారు. సభకు అధ్యక్షులు బెక్కెం జనార్దన్ అధ్యక్షత వహించగా, సుద్దాల అశోక్‌తేజ మాట్లాడారు. నాన్న సుద్దాల హనుమంతు పేరుతో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో పిల్లలు పాడుతున్న పాటలు, నాటికల ప్రదర్శన చూస్తుంటే పిల్లలు కాదు పిడుగుల్లా కనిపిస్తున్నారని అన్నారు. ఈ పాలమూరు నేలలో ఎన్నో కష్టాలు, కన్నీళ్ల నుంచి కళాకారులు, కవులు పుట్టారని గుర్తుచేశారు. ఆనాడు నిజాం నిరంకుశ సర్కార్‌కు వ్యతిరేకంగా పాటల రూపంలో ఎలుగెత్తిన చైతన్యం.. నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కనిపించిందన్నారు.

రాజకీయ పాలకులకు ఇష్టం లేకపోయినా కళారంగం నుంచి ప్రశ్నించే గొంతుకలకు ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వడం చూస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఆనాడు ఆదినారాయణ రెడ్డి, నేడు గోరటి వెంకన్న ఈ జిల్లాకు చెందిన వ్యక్తులు కావడం గర్వంగా ఉందన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి కవిత్వం మొదలుకొని పల్లె గేయాల వరకు పాడుతున్న అనేకమంది కళాకారులు, కవులు ఇక్కన్నుంచే వచ్చారని చెప్పారు. కళ ఒక అద్భుతమైన జీవనశైలి అని, వ్యక్తులు వెళ్లిపోయినా వారి జ్ఞాపకాలు తరతరాలుగా నిలిచిపోతాయని తెలిపారు. నాన్న సుద్దాల హనుమంతు నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పాటలు రాసి గళం విప్పిన సుద్దాల అనే గ్రామం నుంచి సామాన్య వ్యక్తిగా "పాల బుగ్గల పిల్లగాడా.. పశువులు గాసే మొనగాడా" లాంటి పాటలు వింటూ పెరిగానని గుర్తు చేసుకున్నారు. ఇప్పటివరకు రెండు వేల సినిమాల్లో మూడు వేలకు పైగా పాటలు రాశానని, ప్రతి పాటలో సమాజాన్ని మేల్కొల్పే సారాంశం ఉంటుందని తెలిపారు. పాలమూరు గడ్డపై జరుగుతున్న ఈ ఉత్సవాలను చూస్తుంటే 43 సంవత్సరాల తర్వాత సుద్దాల హనుమంతు లక్ష్యం ఇంకా బతికే ఉందని అనిపిస్తోందన్నారు. నా పాట.. నా మాటతో స్ఫూర్తి పొంది పది సంవత్సరాల తర్వాత విద్యార్థులు కవులు, కళాకారులుగా, రచయితలుగా ఎదిగి లక్షల మందితో సెల్ఫీలు దిగే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతిరోజూ మీ ప్రాంతంలో.. మీ కండ్ల ముందు జరుగుతున్న సంఘటనలకు కవులు స్పందించి అందులో నుంచి ప్రజల గుండెల్లోకి దూసుకుపోయేలా పాటలు రాయాలని సూచించారు. నేటి యువత అత్యున్నత లక్ష్యాలు ఎంచుకొని ప్రజాస్వామ్యబద్ధంగా సమాజాన్ని మేల్కొల్పేందుకు ముందుకు రావాలన్నారు. టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడారు.

తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఇక్కడ ప్రారంభించిన ఈ ఉత్సవాలను ప్రతి ఏడాదీ నిర్వహిస్తామని వేదిక ప్రధాన కార్యదర్శి వి.కురుమూర్తి తెలిపారు. రెండ్రోజులు జరిగిన జానపద నృత్యాలు, వెస్టర్న్ డ్యాన్స్, కోలాటం, బతుకమ్మ, జానపద గేయాలు, ఏకపాత్రాభినయం లఘు నాటికలు, చిత్రలేఖనం, కవి సమ్మేళనం తదితర అంశాల్లో సీనియర్ జూనియర్ విభాగాలలో విజేతలను మెడల్స్‌తో సత్కరించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రామ్మోహన్, గౌరవ సలహాదారు ఎస్.జగపతిరావు, డాక్టర్ ప్రతిభ, వేదిక ఉపాధ్యక్షులు ఎం.కురుమయ్య, ఆర్.ప్రమోద్ కుమార్, వి.పద్మ, కార్యదర్శులు ప్రశాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలపై ఒడిషా సిఎం అనుచిత వ్యాఖ్యలు



భువనేశ్వర్ : గిరిజన మహిళలను ఉద్దేశించి ఒడిషా ముఖ్యమంత్రి, బిజెపి నాయకులు మోహన్ మాఝి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన యువతులు అందంగా ఉండరని, వారు నల్లగా ఉంటారని ముఖ్యమంత్రి వ్యాఖ్యనించారు. అందుకే తాను గిరిజన యువతిని పెండ్లి చేసుకోలేదని పేర్కొన్నారు. మయూర్‌భంజ్ జిల్లాలో జరిగిన ఉత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ 'నేను తెల్లగా ఉన్న అమ్మాయినే పెళ్లాడలని ఎప్పుడూ కోరుకున్నా. కానీ గిరిజన అమ్మాయిలు అందంగా ఉండరు. అందుకే నేను మయూర్‌భంజ్ అమ్మాయిని పెండ్లి చేసుకున్నా. ఆ జిల్లాతో నా అనుబంధం అలా ఏర్పడింది' అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు గిరిజన మహిళల మనోభావాలను దెబ్బతీశాయని, ఆయన క్షమాపణ చెప్పాలని ప్రతిపక్ష బిజు జనతాదళ్ (బిజెడి) డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఆయన వివక్షత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని బిజెడి సీనియర్ నేత సరోజిని హెంబ్రామ్ విమర్శించారు. గిరిజనుల భద్రత, సంక్షేమానికి కృషి చేయడానికి బదులుగా గిరిజన మహిళల అందం గురించి అమానకరంగా మాట్లాడ్డం నిజంగా దురదృష్టకరమని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిరిజనుల అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడిందని విమర్శించారు. కాంగ్రెస్ కూడా ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది.

9 నెలల్లో అన్నీ వైఫల్యాలే

అప్పుల్లో రికార్డు బద్దలు

మీడియాతో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి




అమరావతి : సూపర్‌సిక్స్ అంటూ 143 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేశారని, వాటిని ప్రజలకు వివరిస్తామని మాజీ సిఎం, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల టైంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ అని ప్రచారం చేశారని, హామీల గ్యారంటీ బాండ్లు కూడా పంచారని తెలిపారు. అమలు చేయకపోతే చొక్కా పట్టుకోవాలని చెప్పారని, తొమ్మిది నెలల తరువాత బాబూ చెప్పినవన్నీ మోసాలేనని తేలిపోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం సుమారు రూ.1.45 లక్షల కోట్ల అప్పులు చేశారని, వీటిల్లో బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80,887 కోట్లు ఉన్నాయన్నారు. అమరావతి పేరుతో రూ.52 వేల కోట్ల అప్పులు చేస్తున్నారని, వాటిల్లో ఇంకా కొన్ని రావాల్సి ఉందని అన్నారు. ఇవి కాకుండా మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా రూ.8 వేల కోట్లు, ఎపిఎండిసి ద్వారా ఐదువేల కోట్లు అప్పు చేశారని తెలిపారు. హడ్కో అప్పు కూడా తీసుకుంటున్నారని ఇన్ని అప్పులు చేసినా సంక్షేమ పథకాలన్నీ ఎత్తేశారని పేర్కొన్నారు. తీసుకొచ్చిన అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ హామీ అమలు జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే ఐఆర్ ప్రకటిస్తామని, పిఆర్‌సి వేస్తామని చెప్పి ఉన్న పిఆర్‌సి ఛైర్మన్‌తో రాజీనామా చేయించారని తెలిపారు. ఐఆర్ ప్రకటించలేదని అన్నారు. కొత్తగా ఉద్యోగాలూ లేవని, వలంటీర్లను మోసం చేశారని, 21.50 లక్షల మంది వలంటీర్లను, బేవరేజస్‌లో 18 వేలమందిని తొలగించారని పేర్కొన్నారు. మద్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి కమీషన్లు తీసుకుంటున్నారని, గ్రామాల్లో ఎమ్మెల్యేలు బెల్టుషాపులకు వేలం పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని చెబుతూ హామీలను ఎత్తేసే ప్రయత్నం చేస్తూ వంచిస్తున్నాడని విమర్శించారు. వైసిపి హయాంలో తలసరి ఆదాయంలో 18వ స్థానం నుండి 15వ స్థానానికి, పారిశ్రామిక రంగ ఉత్పత్తుల విలువలో 11వ స్థానం నుండి 9వ స్థానానికి వెళ్లామని చెప్పారు. చంద్రబాబు దిగిపోయే నాటికే ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, ప్రభుత్వం కట్టాల్సిన వడ్డీరేటు ఎక్కువగా ఉందని తెలిపారు. చంద్రబాబు మీద నమ్మకం సన్నగిల్లడంతో దావోస్‌లో ఎవరూ ఎంఓయులు చేసుకోలేదని, పక్కనే ఉన్న తెలంగాణా, మహారాష్ట్రతో చేసుకున్నారని పేర్కొన్నారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేశారని, నిధులు కూడా తగ్గించారని తెలిపారు. ఇంకా రూ.12,157 కోట్లు మాత్రమే ఇస్తామని చెప్పారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం కార్పొరేటర్లు, కౌన్సిలర్లు లేనిచోట కూడా అధికారపార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నారని, ఇంతకంటే దారుణం మరొకటి లేదని అన్నారు.

బెదిరించి, భయపెట్టి ఎల్లకాలం పాలన చేయలేయలేరని తెలిపారు. వైసిపి 2.0లో తమ పాలన అంటే ఏమిటో చూపిస్తామని తెలిపారు. పార్టీ మారే వారు కూడా ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. అసెంబ్లీకి రాకపోతే సభ్యత్వం రద్దు చేస్తామని అంటున్నారని ఓ విలేకరి ప్రశ్నించగా ఏమిచేస్తారో చేసుకోనీయండని అన్నారు.

జనంలోకివచ్చే 3 నెలలు

అన్నదాత సుఖీభవపై రాని స్పష్టత

మంత్రివర్గ భేటీలో చర్చలు



అమరావతి : ఇకపై జనంలోకి విస్తృతంగా వెళ్లేందుకు దృష్టిసారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను ఆదేశించాచు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం జరిగిం. సచివాలయంలో జరిగిన ఈ సమావేశం చివర్లో అధికారులు వెళ్లిపోయిన తరువాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ ఈ మేరకు చెప్పినట్లు తెలిసింది. ప్రజల్లోకి వెళ్లడానికి సంబంధించిన పథకాలను రూపొందించుకోవాలని ఆయన చెప్పారు. రానున్న మూడు నెలల కాలంలో ఈ విషయానికే ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం సూచించినట్లు సమాచారం. . నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశంగా కూడా ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. వెనుకబడిన తరగతుల వారికి 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. దీనికి సంబంధించి బిసి, ఎస్.సి,ఎస్‌టి మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2019లోచేసిన చట్టాన్ని వెనుకకు తీసుకోవాలని, అందులో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది కొత్తగా చట్టాన్ని తీసుకురావాలన్న అభిప్రాయం కూడా ఈ సందర్భంగా వ్యక్తమైనట్లు తెలిసింది. మానిఫెస్టోలో ప్రకటించిన పలు పథకాల అమలుకు కట్టుబడి ఉన్నట్లు ఈ సందర్భంగా సిఎం చెప్పినట్లు సమాచారం. తల్లికి వందనం కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని, ఇదే విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే మత్స్యకార భరోసాపైనా స్పందిస్తూ ఏప్రిల్ నుంచి అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే అన్నదాత సుఖీభవపై మాత్రం స్పష్టత ఇవ్వలేదని తెలిసింది. ఈ పథకంపై విధి విధానాలు రూపొందించాలని మాత్రం అధికారులకు చెప్పినట్లు మంత్రులకు వివరింంనట్లు సమాచారం. డొక్కా సీతమ్మ పేరున మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ పథకంలో చేయాల్సిన మార్పులపై ఆ శాఖ మంత్రి లోకేష్ ఇతర మంత్రులకు వివరిం చినట్లు తెలిసింది. సన్నబియ్యంతో ఈ పథకాన్ని అమలు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.

మంత్రులకు ఫైళ్ల క్లియరెన్స్ ర్యాంకులు

ఫైళ్ల క్లియరెన్స్‌కు సంబంధించిన ర్యాంకులను ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వాటి వివరాలు :

ర్యాంకు ...	మంత్రి పేరు
1	ఎన్ఎండి ఫరూఖ్
2	కందుల దుర్గేష్
3	కొండపల్లి శ్రీనివాస్
4	నాదెండ్ల మనోహర్
5	డోలా బాల వీరాంజనేయస్వామి
6	నారా చంద్రబాబు (సిఎం)
7	సత్యకుమార్ యాదవ్
8	నారా లోకేష్
9	బిసి జనార్దన్‌రెడ్డి
10	పవన్‌కల్యాణ్ (డిప్యూటీ సిఎం)
11	సవిత
12	కొల్లు రవీంద్ర
13	గొట్టిపాటి రవికుమార్
14	పి నారాయణ
15	డిజి భరత్
16	ఆనం రామనారాయణరెడ్డి
17	కింజరాపు అచ్చెన్నాయుడు
18	రాంప్రసాద్‌రెడ్డి
19	గుమ్మిడి సంధ్యారాణి
20	వంగలపూడి అనిత
21	అనగాని సత్యప్రసాద్
22	నిమ్మల రామానాయుడు
23	కొలుసు పార్థసారథి
24	పయ్యావుల కేశవ్
25	వాసంసెట్టి సుభాష్



చాట్‌జిపిటి మొరాయింపు

పలు దేశాల్లో నిలిచిన సేవలు

న్యూయార్క్ : ప్రముఖ కృత్రిమ మేధ సంస్థ అయిన చాట్‌జిపిటి సేవలు అనేక దేశాల్లో గురువారం స్థంభించాయి. ఓపెన్ ఎఐ మోడల్ సేవలు అందిస్తున్న ఈ సంస్థ గంటల పాటు మొరాయించినట్లు వివిధ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. చాలామంది వినియోగదార్లు సైతం చాట్‌జిపిటి సేవలను యాక్సెస్ చేయలేకపోతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటిసారి గురువారం ఉదయం 10 గంటల సమయంలో 1,400 మంది యూజర్లు డౌన్‌డిక్టేటర్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై చాట్‌బాట్‌లలో ఇబ్బందులపై ఫిర్యాదులు చేశారు. వీటిల్లో చాలా వరకు చాట్ జిపిటికి సంబంధించినవే. సేవలు నిలిచిపోవడంపై చాట్‌జిపిటి స్పందించింది. తమ ఓపెన్ ఎఐ మోడల్ సేవల్లో సమస్యలు తలెత్తిన విషయం వాస్తమేనని పేర్కొంది. అదే సమయంలో ఎపిఐ, సోరలో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. ఈ విషయాన్ని గురువారం ఉదయం 9.58కి గుర్తించినట్లు.. దీని రికవరీ కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

వాటర్‌గేజ్ ఏర్పాటును అంగీకరించం

కెఆర్‌ఎంబికి తేల్చిచెప్పిన ఎపి

కార్యాలయాన్ని విజయవాడకు తరలించాలని విజ్ఞప్తి



అమరావతి : కృష్ణా నదిలో ఎపివైపు వాటర్ గేజ్‌ల ఏర్పాటును తాము అంగీకరించడం లేదని, తాము ఎన్ని నీళ్లు వాడుకోవాలో మాకు తెలుసని జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్.. కెఆర్‌ఎంబి అధికారులకు తేల్చిచెప్పారు. గురువారం సాయిప్రసాద్, ఇన్‌ఎసిలు వెంకటేశ్వరరావు, రత్నకుమార్ తదితరులను కెఆర్‌ఎంబి కార్యదర్శి కలిశారు. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న అంశాలపై చర్చించారు. వీటిల్లో ముఖ్యంగా కృష్ణానదిలో ఎపి నీటి వినియోగానికి సంబంధించి వాటర్‌గేజ్‌లు ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చకు వచ్చింది. దీన్ని ఎపి అధికారులు తిరస్కరించారు. ఎపికి వచ్చిన నీటిని ఎలా వాడుకోవాలనే అంశం కెఆర్‌ఎంబికి అవసరం లేదని, ఉమ్మడి జలాల అంశంపైనే మాట్లాడాలని సూచించారు. మా నీటి వాడకంపై లెక్కలు ఎందుకని ప్రశ్నించారు. దీన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే మిగులు జలాలు వాడుకునే హక్కున్న రాష్ట్రంగా తమ నీటి వినియోగంపై లెక్కలు ఎందుకని ప్రశ్నించారు. ఇది రాష్ట్ర హక్కులను హరించడమేనని ఘాటుగానే చెప్పినట్లు తెలిసింది. దీంతోపాటు అంతర్గత చర్చల్లో బనకచర్ల రెగ్యులేటర్ అంశంపైనా కెఆర్‌ఎంబి అధికారులు ప్రస్తావించినట్లు సమాచారం. నీటి తరలింపు వివరాలను కెఆర్‌ఎంబి అధికారులు అడిగినట్లు తెలిసింది. నాగార్జునసాగర్ వద్ద ఎపి వైపు ఉన్న సిఆర్‌పిఎఫ్ భద్రతను ఉపసంహరించు కున్న నేపథ్యంలో అక్కడ భద్రత అంశంపైనా చర్చించారు. ఉంటే రెండువైపులా ఉండాలని, ఎపి ఉపసంహరించుకున్న నేపథ్యంలో తమవైపు ఎపిఎస్‌పిఎఫ్ సిబ్బందిని నియమిస్తామని చెప్పినట్లు తెలిసింది. అటువైపు కూడా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది అవసరం ఉందా లేదా అనేది పరిశీలించాలని కెఆర్‌ఎంబికి సూచించారు. ప్రస్తుతం కెఆర్‌ఎంబి కార్యాలయం హైదరాబాద్‌లో ఉందని, గత ప్రభుత్వం దీన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని జిఓ ఇచ్చిందని, దీన్ని రద్దు చేసి విజయవాడలో ఏర్పాటు చేయాలని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరిస్తామని సాయిప్రసాద్ హామీనిచ్చారు.

మధ్యప్రదేశ్‌లో కూలిన యుద్ధ విమానం..

పైలట్లు సురక్షితం

శివపురి: మధ్యప్రదేశ్ లో ఘోర ప్రమాదం సంభవించింది. వైమానిక దళానికి చెందిన ఓ యుద్ధ విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు.

భారత వైమానిక దళానికి చెందిన ట్విన్ సీటర్ మిరాజ్ 2000 ఫైటర్ జెట్ గురువారం మధ్యాహ్నం శివపురిసమీపంలో కూలిపోయింది. శిక్షణలో భాగంగా గాల్లోకి ఎగిరిన విమానం ప్రమాదవశాత్తూ బహ్రేటా సాని గ్రామ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో కుప్పకూలింది. ఫైటర్ జెట్ కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. అయితే, అద ృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. అందులో ఉన్న ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టారు. గాయపడ్డ పైలట్లను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.